

సెప్టెంబర్ '69 * వెల 1/-రూ




హరిహరా ఫిలింస్
నాటకాలరాయుడు
దర్శకుడు సంజీవి
నిర్మాత దిడ్డి శ్రీహరిరావు
సంగీతం. జి కె వెంకటేష్
పూర్తి
విడుదల
KE


LIFEBUOY
for health
ఎక్కడ
లైఫ్‌బాయ్ వున్నదో
అక్కడ ఆరోగ్యము వున్నది
లైఫ్‌బాయ్ మురికిలో గల క్రిములను కడిగి వేస్తుంది
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

1969 దీపావళి
ప్రత్యేక సంచిక

దీపావళికి ముందుగానే అన్ని హంగులతో, అనేకానేక ఆకర్షణలతో, అభిమాన రచయిత (త్రు)ల రచనలతో మామూలు సంచికకు రెట్టింపు సైజులో వెలువడుతుంది.

ఆనవాయితీగా 'జ్యోతి'ని
ఆదరించి అభిమానిస్తున్న
పాఠకులకు, ప్రకటనదారులకు
మా కృతజ్ఞతలు.
ఇదేవిధంగా ఈ
ప్రత్యేక సంచికను కూడా
ఆదరిస్తారని ఆశిస్తున్నాం

ప్రకటనదారులకు కావలసిన ప్రత్యేక వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
'జ్యోతి'
ఫోన్ నెం. 4671
మాచవరం పోస్టు, విజయవాడ - 4



స్వగతం

ఈ సంచికతో శ్రీ సుభాగారి సీరియల్ "పటి మనుష్యులు" పూర్తయింది.

★

శ్రీమతి సులోచనా రాణిగారి సీరియల్ "ఆశల శిఖరాలు" వచ్చేనెల సంచికనుంచి ప్రారంభమవుతూంది. "ఈనాడు ఈ దేశంలో చదువు సంస్కారం అన్నీ వుండీ ఎందుకూ కొరగాకుండా పోతున్న యువకులందరి చరిత్ర" (పేజీ 7)

★

ఆ[illegible] అనురాగం [illegible] ఆక్రమించి ఉన్న నిత్యసత్యం. కాని దాన్ని చాలా మంది విస్మరించి భ్రమలోపడి అదే ప్రేమ అనుకుంటారేమోనని ఒక రచయిత రచయిత్రి కూడా హెచ్చరిస్తున్నారు. (పేజీ [illegible])

★

"దేహాన్ని దాసీయం చేసి మనస్సును మాత్రమే ప్రియుని కర్పించిన మిస్ మంజుల లేక "జుంజుం" అనే పతివ్రత పవిత్ర ప్రేమ గాథ." (పేజీ 113)

★

క్రిందటి సంచికలో ప్రకటించబడిన "నగుమోము" అన్నకథపై. రాంబాబు అండ్ శాయిల జంట రచనగా గమనించవలసింది.

★

దీపావళి ప్రత్యేక సంచికకోసం సన్నాహాలు చేస్తున్నాం. మీ అందరి సహకారం మామూలుగానే మాకుంటాయన్న ధైర్యంతో.

కేశవర్ధిని షాంపూ శిరోజాలను శీఘ్రంగా మెత్తపరచి సుగంధ పూరితంగాచేయును

కేశవర్ధిని షాంపూ పరిశుభ్రమైన, పట్టువలె మృదువైన, పరిమళవంతమైన జుట్టుకు, మూడు రకాల పరిమళాలలో లభిస్తున్నది రోజా, చందన, లవెండరు.

కేశవర్ధిని అందమైన, నిగనిగలాడే నిడుపైన కేశములను పెంపొందించును.





కేశవర్ధిని ప్రాడక్ట్స్
మద్రాసు.14.

సచిత్ర మాసపత్రిక
మాచవరం
విజయవాడ -4

విడి ప్రతి వెల
1 రూపాయి
ఏడాది చందా
పన్నెండు రూపాయలు

సంపుటి 7
సెప్టెంబరు 1969
సంచిక 9

మేనేజింగ్ ఎడిటర్
వి. వి. రాఘవయ్య

ముఖచిత్రం
చిత్రకల్పనవారి
'బుద్ధిమంతుడు' లో

Edited and Published by V. V. Raghavaiah and Printed by him at Jyothi Printers, Machavaram, Vijayawada-4

ఆశలు




"నా పేరు రవి ఎం. ఏ. పాసయిన వాళ్ళందరినీ మీరు విద్యావంతులు అనేట్టయితే నేనూ విద్యావంతుడినే అని చెప్పుకోవాలి. కాలేజీలో చదివేరోజుల్లో అంతా నన్ను సమర్థుడినని, సహృదయుడినని, సంస్కారంగల వాడినని అంటూ వుండేవారు. విశ్వవిద్యాలయపు ప్రాంగణంలో విద్యార్థిగా నిలబడిన నాకు భవిష్యత్ యింద్ర ధనుస్సులా రంగు రంగు కలలతో ఒక సుందర స్వప్నంలా కన్పించేది నాకున్న చదువుతో, సంస్కారంతో నేనుకొన్ని ఆశలు, ఆశయాలు ఏర్పరచుకున్నాను. ఉన్నతంగా వున్న వాటి శిఖరాలను అధిగమించటం నాకేమంత కష్టంకాదని భ్రమించాను. కానీ తీరా బైటకువస్తే ఏం జరిగింది ? ఎక్కడ చూసినా నిరాశ ! నిస్పృహ ! నిరుద్యోగం ! నాలాంటివాళ్ళు కొల్లలు గా కన్పించారు. అహోరాత్రులు నేనంత కష్టపడి సంపాయించిన విద్య నాకు అన్నం పెట్టలేదు. నా సహృదయత

యద్దనపూడి

శిఖరాలు

తోటివారిలో నాకు గౌరవం ప్రసాదించ లేదు. నాలో సంస్కారం అని చెప్పబడే నా మంచితనం లోకం దృష్టిలో అసహ్యంగా పరిగణింపబడింది. నీతి, అవినీతుల పట్లగల నాకున్న స్థిరమైన విశ్వాసం నన్నో పొగరుబోతుగా చిత్రించింది. ఊసరవెల్లిలా క్షణానికో రకంగా స్వభావంలో రంగులు మార్చుకోలేని నేను ప్రమాదకరమైన వ్యక్తిగాముద్రవేయించుకుని, సభ్య సమాజంనుంచి వెలివేయబడి దూరంగా, అనామకంగా బ్రతకసాగాను. సంఘంలో దుష్టశక్తుల స్వార్థ ప్రయోజనాలకి చదరంగపు పావుగా మారటానికి యిష్టపడని నాకు హఠాత్తుగా భవిష్యత్ అంతా అగమ్య గోచరంగా బూడిదప్రాయంగా కన్పించసాగింది. నిజం చెప్పాలంటే ఇందులో ఒకటి రెండు సంఘటనలు మినహాయిస్తే యిది నా ఒక్కడి కథా గాదు. ఈనాడు ఈ దేశంలోచదువు సంస్కారం అన్నీవుండి ఎందుకూ కొరగాకుండా పోతున్న నాలాటి యువకులందరి చరిత్ర అనిచెప్పవచ్చు.”



సులోచనారాణి

కొత్త రాష్ట్రపతి శ్రీ గిరికి జ్యోతి శుభాకాంక్షలు



14 650 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నీలం సంజీవరెడ్డిని ఓడించి V V' అంటూ రెండు వ్రేళ్ళతో రెండు చేతులతో వీ వీ గిరి విజయాన్ని సూచిస్తూ కాంగ్రెసు మాడు పగలకొట్టి పార్టీ రాజకీయాలకు అతీతమైన తన వ్యక్తిత్వాన్ని అభ్యర్థిత్వాన్ని దేశ ప్రజల యాతంకోసం సమతా సుఖశాంతుల నవసమాజ నిర్మాణంకోసం పునరంకితం చేయ ప్రతిన బూనిన నూతన రాష్ట్రపతి శ్రీ వరాహగిరి వెంకట గిరిగారికి ఇవే జ్యోతి హార్దిక శుభాకాంక్షలు!



మహాప్రస్థానం!



మీ దగ్గర యోగ్యమైన ప్లానులుంటే, మీకు మేము ద్రవ్యసహాయమిస్తాము.

దిట్టమైన ప్రాజెక్టు, దానికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానం, సమర్థంగా నడపగల శక్తి మీదగ్గరుంటే, మమ్మలను వెంటనే కలుసుకోండి. మీ స్వంత లఘు పరిశ్రమ నొకదానిని ప్రారంభించడానికి మేము తోడ్పడతాము

స్టేట్ బ్యాంక్ సేవ నిమిత్తం



గిరా – రెడ్డా?
రెడ్డా – గిరా?

రాష్ట్రపతి ఎన్నిక తూ. చా. తప్పని సక్రమంలో ప్రజాస్వామిక ధర్మ సూత్రాల కనుగుణ్యంగా జరిగింది. రాష్ట్రపతి ఎన్నిక అభ్యర్థుల నిర్ణయం దగ్గరనుంచి శ్రీ వి. వి. గిరి విజయం వరకూ మున్నెన్నడూ కనీ వినీ ఎరుగనంతటి అ పూ ర్వ సంచలనాన్నీ ఆసక్తినీ రేకెత్తించింది, ఎక్కడ చూచినా ఏ నోటవిన్నా గిరా? రెడ్డా? – రెడ్డా? గిరా? పందాలు పైపందాలు వరకూ వెళ్ళాయి.

శ్రీ గిరివిజయం దేశంలోని ప్రగతిశీలమైన ప్ర జా స్వా మి క శక్తులకు అపూర్వమైన విజయం! ఈ గెలుపు వెనుక కాంగ్రెస్‌భవిష్యత్ దాని పరువు ప్రతిష్ఠలు మానమర్యాదలు గంగలో కలిసిపోయాయి. అధికారంలోవున్న పార్టీ నిలబెట్టిన అభ్యర్థి ఓడిపోవటం కాంగ్రెసులోని ముఠా రాజకీయాల ఫలితమే. కాంగ్రెసులో వృద్ధతరానికి యువతరానికిమధ్య పుట్టిన సంఘర్షణలో పార్టీ క్రమశిక్షణ పార్టీ పరువు ప్రతిష్ఠలు వ్యక్తుల ప్రాబల్యాలకూ అధికారంకోసం పదవులకోసం ప్రాకులాటకూ బలైపోయాయన్నది నిర్వివాదాంశం.

ఇందిర విజయం ఖరీదు ఎంత?

ప్రధాని ఇందిరా గాంధీ కాంగ్రెసు అభ్యర్థిని వ్యతిరేకించి ఓటు స్వేచ్ఛను ప్రతిపాదించడంద్వారా తన రాజకీయ భవిష్యత్‌తో చెలగాటమాడింది. శ్రీమతి ఇందిరాగాంధి సాధించిన



విజయం ఖరీదు ఎంత అని ప్రశ్నించు కుంటే - అది సిద్ధాంత పరమైనదని ఆమె వాదించినప్పటికీ - ఈ విషయం మరుపు సత్యం - మొన్న జరిగినది శ్రీ గిరి శ్రీ సంజీవరెడ్డిల మధ్య జరిగిన పోటీకాదు. అది ఇందిరకూ అనగా ప్రధానమంత్రికి కాంగ్రెసు అధ్యక్షుడు కాంగ్రెసుపార్టీలోని ముసలి తరానికీ మధ్య జరిగిన తీవ్ర పోరాటం.

తిరగబడిన రేచు - పగబట్టిన త్రాచు

తన పార్టీలో తనకే సమర్థన లేనపుడు ఆ విషయం లోకానికి వెల్లడైనపుడు తాను ఎదురు తిరిగి దెబ్బ తీయడంతప్ప ఆమెకు గత్యంతరం లేదు. శ్రీ సంజీవరెడ్డిని అభ్యర్థిగా నిర్ణయించడమే ఇందిరాగాంధిని అవ

మానించడానికి జరిగిన ప్రయత్నం. అందువలన ప్రధాని ప్రతిపక్షాలను కూడగట్టుకుని ముసిలి పులులమీద దెబ్బతీశారు.

ఈ దెబ్బతో సంజీవరెడ్డి రాజకీయ జీవితం అనలేముగాని పదవీ జీవితం ముగిసినట్లే! "కంచే చేను మేసింది. దేవుడు న్యాయం చేయకపోడు" అన్నాడాయన. ఆయన విషయంలో ఈ రెండూ నిజాలే అయినయ్.

రావణాసురిడి కాష్ఠం

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశమై తమ కపట నాటకంపై లోకం దృష్టి పడకుండా ఒక సమైక్య తీర్మానాన్ని ఆమోదించి ఈ కుళ్లుపై ఖద్దరు జండా ముసుగుకప్పి తమ తమ తలలపై తమ టోపీలను పెట్టుకున్నారు.

కాంగ్రెసులో వచ్చిన విభేదాలకు కారణమైన సంఘటనలు చీమూ నెత్తూరూవున్న మనుష్యులు మర్చిపోవలసినవి కావు. ఇప్పుడు మర్చిపోదాం అంటున్నారంటే అది పెదవుల చివర నుంచి వచ్చిన పలుకులన్నమాట.

ఇందిరాగాంధి కురువృద్ధులమీద కొట్టినదెబ్బ పోలీసువాడి దెబ్బలా పైకి కనపడకుండా లోపల తహ తహలాడించేస్తుంది. అది రావణాసురుడి కాష్ఠం - ప్రస్తుతం వర్కింగ్ కమిటీ అంచులో పెట్రోలు పోసి నిరాకరించినా అది మండుతూనే వుంటుంది. అది నిస్సందేహంగా ప్రజల పార్టీ కాదు. ప్రజల యోగక్షేమాలతో దానికి ప్రమేయంలేదు. పదవీ భోగపురుషుల విలాసమందిరం - కుట్రలకూ కూహకాలకూ నిలయమైన మొగలాయి దర్బారు నేటి కాంగ్రెస్. అంచాత కాంగ్రెస్‌కీ జై అంటే కుట్రలకూ కూహకాలకూ మోసాలకూ వేషాలకూ పదవీ పట్టభద్రులకూ, ప్రజావిరోధులకూ, ధనిక స్వాములకూ, బ్రహ్మరాక్షసులకు (ఆంధ్రప్రదేశ్)జై అన్నమాట.

కాంగ్రెస్ జెండా రంగుల కథ

కాంగ్రెసు జెండాలోని రాట్నం, యంత్రయుగంపట్ల మనకుగల వ్యతిరేకతకు చిహ్నం, కాంగ్రెసు జెండాలోని పై కాషాయ రంగు దేశ ప్రజలను తన 22 సంవత్సరాల పాలనలో కాంగ్రెసు పై నాగులను వేసి వదిలింది అన్నదానికి చిహ్నం!

మధ్యనున్న తెలుపు మన ప్రజల అమాయకత్వానికి కాంగ్రెసుని నమ్ముకున్నవారి తెలివి తక్కువకు చిహ్నం. క్రిందనున్న ఆకుపచ్చ వర్ణం అందర్నీ మోసంచేసి నిత్యమాత్రం పచ్చగా వుండి. నీ పదవీ నీభాగ్యం భోగ్యం జాగ్రత్త అనే మన నాయకుల తాగ కాయుడు తనకే సౌభాగ్యం అనే రూల్‌కి వచ్చుని నిదర్శనం.

మరి రావణాసురిడికాష్ఠం అది మంటకేంచేస్తుంది. వర్కింగ్ కమిటీ దానిని ఆర్పలేదు..... లేదు! •••

రాక్షసీ! నీ పేరు రాజకీయమా? వర్ధిల్లు!

"అప్పుడప్పుడూ వస్తూండమని చెప్పవే, సుమతీ!" అన్నది, పెద్దావిడ - సుమతి వాళ్ళమ్మ.

"ఉన్నారుగా, అమ్మగూడా అడుగుతోంది. కనక మీరు తరుచూ వస్తూండాలి. చెప్పను" అన్నది సుమతి.

"అల్లాగే. వీలున్నప్పుడల్లా వస్తుంటాను" అన్నాడు వరప్రసాదం.

"చూసేరా, మళ్ళా 'వీలున్నప్పుడంటున్నారు. అదేం కుదరదు. మీరు ప్రతి సాయంత్రమూ రావాలి" అన్నది సుమతి.

వరప్రసాదం ఏమీ మాటాడలేకపోయేడు. వెళ్ళిపోయేందుకు లేచి నించున్నాడు.

"వుండండి; ఒక్క-క్షణం, మనం మాటల్లోపడి మీకివ్వాల్సిన ఎకనామిక్స్ నోట్సు మరచేపోయాము. మీ నోట్సుతో పనైపోయిందిలెండి. ఒక్క క్షణం కూచోండి. తెచ్చి యిస్తాను." అని సుమతి గదిలోకి వెళ్ళింది.

క్షణమని చెప్పిన సుమతి పది నిమిషాలకుగాని రాలేదు. వచ్చి పుస్తకాన్నిచ్చి -

"చాలా థేంక్స్. అనకూడదు గానీ....చాలా బాగా ప్రిపేర్ చేసేరండి నోట్సుని. ఏమైనా కావల్సివస్తే యిస్తుండండి. నాదేమో వట్టిమట్టిబుర్ర. పైగా, నోట్సులు రాసుకునేందుకు బద్ధకం గూడాను." అన్నది సుమతి సిగ్గుపడుతూ-నిజం చెబుతూను.

వరప్రసాదం మెల్లిగా నవ్వి

• ఆదివిష్ణు •

జరిగిన కథ — క్రమామిషం

"తిమ్మాపురం పురపాలక సంఘానికి ప్రభుపైన రామదాసుగారు ఆ సీ. అంతస్తు గలవాడు. అంతకు తగ్గని పొలిటీషను. ఆయన కొక్కడే చిరంజీవి. ఆ చిరంజీవి తండ్రి అడుగుజాడలోనే నడవాలేమోఅనుకొని కాలేజీఎలెక్షనులో నిలబడ్డాడు. రామదాసుగారు మురిసిపోతూ మనసారా ఆశీర్వదించి మద్దతిచ్చారు. కార్లులో జోరుగా ప్రచారం. ఆ కాలేజీలోనే చదువుతున్నాడు వరప్రసాదం అనే అబ్బాయి నోట్సు నెపంతో అతనితో పరిచయం ప్రారంభించింది సుమతి అనే అమ్మాయి. సుమతిని ఆడపిల్లల ఓట్లు కాన్వాసు చేసి పెట్టమని అడగాలనుకున్నాడు చిరంజీవి మిత్రుల ప్రోద్బలంమీద - ఇకచదవండి.)

కున్నాడు. తర్వాత చేతులు జోడించి అన్నాడు.

"వొస్తాను. అమ్మగారికి చెప్పండి. వుంటాను."

వరప్రసాదం వెళ్ళిన వేపే చూస్తూ నించుంది సుమతి సుమతి వాళ్ళమ్మ అన్నది. మెల్లిగా-

"బుద్ధిమంతుడు"

సుమతి గిరుక్కున తల్లివేపు తిరిగింది.

ఆవిడ వరప్రసాదం గురించి యింకా మాటాడుతూనే వున్నది.

"ఎంత అందగాడో అంత బుద్ధిమంతుడు. వినయం, వందనం వున్నవాడు. ఏ తల్లి కన్నదోగాని ఆ తల్లి అదృష్టమే అదృష్టం...."

మధ్యలో కలుగజేసుకుంది సుమతి-


"అతనికి తల్లీ తండ్రీ లేరమ్మా!"

సుమతి వాళ్ళమ్మ ఆ మాటకి నొచ్చుకున్నట్టుంది. "అలాగా పాపం" అనిమాత్రం అనగలిగింది.

"వాళ్ళక్కగారే పెంచి పెద్దచేసేరుట. వాళ్ళక్కగారు యిక్కడికి దగ్గరలోనే - ఏదో పల్లెటూరు - స్కూల్లో టీచరు. అతనికి అమ్మా నాన్నా అన్నీ వాళ్ళక్కగారే. వాళ్ళక్కగారంటే ఇతనికి వల్లమాలిన ప్రేమ .... నెలకి రెండుమూడు తడవులు వాళ్ళక్కయ్యని చూచి వస్తుంటాడు," అన్నది. సుమతి.

"ఏమైతేనేంగాని, ఈ కాలపు కుర్రాడుకాడు" అన్నది పెద్దావిడ.

• • •



సీతాపతి వాళ్ళకారు కెదురొచ్చేడు వగప్రసాదం.

చిరంజీవి కారాపమన్నాడుగానీ, సీతాపతికాదు కూడదని కారాపలేదు.

కారు పోతూండగా సీతాపతి అన్నాడు ....

"వీడిగ్గూడా కారెందుకుకాపడం? వీడు మన రవిగాడి రూమ్మేట్లు. మనం ప్రత్యేకించి చెప్పక్కర్లేదే. అంతా రవిగాడే చూచుకుంటాడు."

"కాని వాడు మనల్ని కారులో చూసేడురా సీతాపతీ, వాడిని మనమూ

చూసేరు. చూచిగూడ వెళ్ళిపోతే ఏమనుకుంటాడు? ఇది మన పని, మనకై మనం ఓటు అడగడంలోనూ, మన తరపున రవిగాడు ఓటు అడగడంలోనూ తేడా లేదూ? అన్నాడు" చిరంజీవి.

చిరంజీవి అమాయకత్వానికి సీతాపతి జాలిపడి, నవ్వుతున్నాడు. నవ్వి అన్నాడు.

"పిచ్చిన పాలిటిక్స్! మీ నాన్న నీకేం నేర్పినట్టురామరి? మావ దగ్గిర జేసు. పాఠాలు చెబుతాను. ఒకటి చెబుతాను విను, ఎన్నికల్లో ప్రతి గాడిద కొడుకూ కాళ్ళు పట్టుకోవడం రూలే. నవ్వుకుంటాను. కానీ, ఈ ప్రసాదం గాడు "గాడిదకొడుకు' కాడు. వాడికి సాక్షాత్తు నువ్వు చెప్పినా, రవిగాడు చెప్పినా ఒక్కటే. ఆ తేడాలూ, ఫార్మాలిటీలు వీడి దగ్గిర పని చెయ్యవు. వాడికాళ్ళు పట్టుకుంటే ఓటిస్తాడనే గారంటీ ఏ మాత్రమూలేదు. వాడు ఎవడికైనా ఓటివ్వాలనే నిర్ణయం చేసుకున్నాడూ అంటె - అక్కడితో ఫుల్‌స్టాప్. హరిరుద్రులొచ్చినా వాడి నిర్ణయం మారదు. కాళ్ళా చేతులూ పనిచెయ్యవు. చెవితినే వాడు (గాడిద కొడుకు) కాదని.... అందుచేత, అయినా ఒరేయ్‌జీపీ.... నే నిందాక చెప్పినట్టు నువ్వు మావ దగ్గిర శుశ్రూష చేయాలిరా అబ్బాయ్. పోలిటిక్స్‌తో మావ పండిపోయేడు."

సీరియల్

వింటూన్న సత్యానికి ఉత్సాహం పొంగిపొర్లింది -

"చూస్తుండొరేయ్ జీపీ! మహా అయితే నువ్వు మన కాలేజీకి ప్రెసిడెంటవుతావేమోగాని, మన పతిగాడు దేశానికి మొగుడై పోగలడు. ఎంతెంత పోలిటిక్స్‌రా బాబూ .... నీ నోట్లో పంచదార గొట్ట .... గొప్పగా చెప్పేవురా," అన్నాడు సత్యం.

సీతాపతి తన ముసి ముసి నవ్వులింకా ఆపలేదు. కానీ, కారు సుమతి వాళ్ళింటిముందు ఆగిపోవడంతో - అప్పుడిక బాగుండదని - ముద్రమార్చి మామూలు మనిషైపోయేడు సీతాపతి.

సుమతీ, సుమతీ వాళ్ళమ్మ ఎక్కడున్నారోగానీ, డోరు కర్టెను నడ్డిన ఏర్పాటు స్పష్టంగా కనుపించింది.

ముందుగా సత్యం కాయదిగి "పిన్నీ" అంటూ ఆ యింట్లోకి వెళ్ళేడు. మళ్ళా రెండు నిమిషాల్లో కారు దగ్గిరికి తిరిగొచ్చి అన్నాడు-

"రండిరా. మా సిన్ని యింట్లోనే వుంది. రండి."

"కుడికాలు భూమ్మీదపెట్టరా జీపీ!" అన్నాడు సీతాపతి తను ఎడంకాలుతో దిగుతూ.

కారులోంచి చిరంజీవి బరువుగా దిగేడు.

అంతా ఇంట్లోకి వెళ్ళి కూచున్నారు. అయిదు నిమిషాల్లో సుమతి గూడా తయారై వొచ్చి వాళ్ళతో పాటు కూచుంది.

సత్యం మాటలు ప్రారంభించేడు.

"నీతో చెప్పేనే - సుబ్బారావుకి ఓటివ్వమని - ఆ విషయం ఏంజేసేవ్. మీ ఫ్రెండ్సందర్తో చెప్పేసేవా?"

"మన్నించండిరా సత్యం. నన్ను మాటాడనివ్వు." అని సర్దుకున్నాడు సీతాపతి.

చిరంజీవి కళ్ళు రెండూ సుమతివేపు అప్పగించేడు. సుమతి వుండీ వుడిగీ మనుషుల్ని చూస్తోంది.

సీతాపతి చాలా కరెక్ట్‌గా మాటాడేడు.

"చూడండి సుమతిగారూ, మన సత్యం తొందరపడి మీతో సుబ్బారావుకి ప్రచారం చేయవలసిందిగా చెప్పేడు. మన తరపునుంచి, మనవాడు అంటే మనకులస్థుడు, మన రామదాసుగారబ్బాయి. మన చిరంజీవి పోటీ చేస్తున్నాడు. ఈ విషయం తెలీక సత్యమేమో సుబ్బారావుని సపోర్టు చేసేడు. అఫ్‌కోర్స్.... ఇప్పుడా అభిప్రాయం మార్చుకున్నాడనుకోండి. మీతో స్వయంగా మాటాడి - పరిస్థితులన్నీ వివరిద్దామని వచ్చేం. మీరు మా యందు దయవుంచి మీ ఓటుతోపాటు మీ స్నేహితురాళ్ళందరి ఓట్లూ మన చిరంజీవికేవేసే ఏర్పాటు చూడాలి. అఫ్‌కోర్స్ - ఇటీజ్ యువర్ డ్యూటీ. ఏమై కరెక్ట్?"

సుమతి కళ్ళెత్తి సూటిగా సీతాపతిని చూసింది. సీతాపతి సిగ్గు నభినయించేడు, చిరంజీవి హుందాగా నవ్వగలిగేడు. సుమతి ఏమిచెప్పేదోగాని - మరో గదిలో వున్న సుమతి వాళ్ళమ్మ స్వాగతంలాటి ప్రకటనొకటి చేసింది.

"ఏమిటీ! మన రామదాసుగారబ్బాయి నించున్నాడా? చెప్పేరు గాదె!"

"అవునండి. నిలబడ్డ తర్వాత చెప్పొచ్చని మేము ఆలస్యంచేస్తే మీ సత్యమేమో - ఇంతలో వాడెవడో వాడికి ఓటివ్వమని చెప్పేట్ట. అందుకొచ్చేం" అన్నాడు సీతాపతి.

"ఇప్పుడు మాత్రం మునిగిపోయిందేముందిలే బాబూ! అల్లాగే. అమ్మాయి ఓటుతోపాటు అమ్మాయి స్నేహితురాళ్ళ ఓట్లన్నీ మన రామదాసుగారబ్బాయికే వేయిస్తుంది." అన్నారావిడ సీనులోకి రాకుండానే - తలుపుచాటుగా.

"థేంక్సండి" అన్నాడు చిరంజీవి.

"అవుననుకోండి. ఆ మాటేదో సుమతిద్వారావిని వెళ్ళిపోతాం. ఏమంటావు సుమతీ?" అన్నాడు సీతాపతి.

సుమతి కాసేపు దిక్కులు చూచి అన్నది.

"ఇంకా నయం. నేను మా వాళ్ళకి

చెప్పేనుగాదు. మంచి టైముకే వచ్చేరు. అల్లాగే.... అమ్మకూడా అన్నదిగదా."

"చాలా చాలా థేంక్సండి. ఇంక వెళ్ళొస్తాం." అన్నాడు చిరంజీవి లేచి నించుని.

అతన్ని మింగేటట్టు చూస్తూ, కళ్ళద్వారా కూచోమని హెచ్చరించేడు సీతాపతి.

"అయ్యో .... రాక రాక వచ్చి అప్పుడే వెళ్ళిపోతారా? కాసేపు కూచోండి. అమ్మాయ్ సుమతీ సువ్విలా రావాల్లి!" అన్నదా తల్లి.

"ఇప్పుడే వస్తాను" అని చెప్పి సుమతి తల్లి దగ్గరికి పరుగెత్తింది.

ఆ ఇంటి మనుషు లెవ్వరూ వగ్గ లేకపోడం గ్రహించి సీతాపతి చిరంజీవిమీద మండిపడ్డాడు.

"వెధవ తొందరా నువ్వూను. ఇంటికొచ్చి రావడంతోటే వెళ్ళిపోదామని సోది."

"పనై పోయిందిగదరా!" అన్నాడు చిరంజీవి నీళ్ళు నములుతూ.

"చూసేవురా సత్యం! మనవాడి పనై పోయిందట, అందుకని చేతులు దులుపుకు పోతాట్ట." విసుక్కున్నాడు సీతాపతి.

"అవున్రా జీవీ! నివ్వింకా చాలా నేర్చుకోవాలిరా అబ్బాయ్." సలహా యిచ్చేడు సత్యం.

చిరంజీవి మరింక మాటాడ లేకపోయేడు.

సుమతి మూడు కాఫీల్తో తిరిగి ప్రత్యక్షమయ్యింది.

"ఇప్పుడివన్నీ ఎందుకు చెప్పండి...." అని అనబోయేడు చిరంజీవి - కానీ, సీతాపతి మళ్ళీ ఏమనేస్తాడోనని నోరెత్తలేదు.

కాఫీలు ముగించిన తర్వాత-మొట్టమొదట సీతాపతిలేచి నించున్నాడు. అతన్తోపాటు చిరంజీవీ, సత్యమూర్తీలేచి నించున్నారు. వెళ్ళొస్తామని చెప్పి కారెక్కారు ముగ్గురూ.

ఆ కారు హోటల్ రత్నావేపు కదిలింది.

సుమతి వాళ్ళమ్మ సుమతితో చిరంజీవి గురించి రెండు ముక్కలు చెప్పింది-

"ఎప్పుడో.... వాళ్ళమ్మ బతికున్న రోజుల్లో చూసేను. కుర్రాడు బాగా ఎదిగేడు సుమీ. జామపండులా తయారయ్యేడు.

"డబ్బమ్మా డబ్బు. అది ఎంతపనైనా చేస్తుంది. రామదాసు గారింటో జామపళ్ళే వుంటాయి అవును గానమ్మా. ఇదే మరోనాడైతే, ఈ చిరంజీవి మనగడప తొక్కేవాడేనా? మన కాఫీ తాగేవాడేనా? ఇది వాళ్ళవసరం మరి!"

సుమతి మాటల్ని తల్లి పట్టించుకోలేదు. తన ధోరణి మార్చుకోలేదు.

"ఈ చిరంజీవి తల్లి మనకావల్సిన బంధువు. మీనాన్నగారికి మహా దగ్గిర బంధువు. మహాతల్లి సుఖాలన్నీ

అనుభవించి హాయిగా కన్నుమూసింది. మీ నాన్నగారుండే రోజుల్లో ఆవిడ అప్పుడప్పుడూ మనింటికి వస్తూండేది తెలుసా? బంధుత్వం కాస్తా ఆ యుద్ధంలోనే పోయింది. ఏమిటో కాలమంతా ఒకే లాగుండదు చూడు."

"అవునమ్మా! నువ్వు చెప్పిందే నిజం" అన్నది సుమతి పరాకుగా.

• • •

గదికొచ్చిన వరప్రసాదం తలుపు తెరిచి లోపలి కెళ్ళేడు.

రవి మంచమ్మీద ఒక చీటీ పడి వుంది.

"ఎలక్షన్ల హడావిడిలో వున్నాను. హోటల్ రత్నాలో సీతాపతిగారు డిన్నరు ఏర్పాటు చేసేరు. నువ్వు నాకోసం వెయిట్ చేయకు. నువ్వొక్కడివే మెస్సుకెళ్ళి భోంచేసెయ్. నాకోసం ఎదురుచూడకు" — రవి

వరప్రసాదం పడక్కుర్చీలో నడుం వాల్చి సుమతి యిచ్చిన నోట్సు తెరిచేడు. దాన్లోంచి, నీలంకాగితం కింద పడింది. కాగితం తీసుకుని చూసేడు. సుమతి రాసింది. ఆమె సంతకంగానీ, దాన్ని ఎవర్ని ఉద్దేశించి రాసిందోగానీ లేకుండా తెలివిగా ఒక 'ప్రేమలేఖ'ని వ్రాయగలిగింది సుమతి.

"చాలా చెప్పాలనుకున్నాను. భయపడి ఏమీ చెప్పలేక పోతున్నాను. చెప్పాలనుకుంటున్నది చదువు గురించి మాత్రంకాదు. అది మీరే నాకు చెబుతున్నారు. నేను మన మనసులుగురించి చెబుదామనుకుంటున్నాను. అభ్యంతరం లేకపోతే మీరూ చెప్పేందుకు ప్రయత్నించండి. మగవారు మీరు, అర్థం చేసుకుంటే ధన్యురాలిని,

— నేను

వరప్రసాదం నిగ్గున లేచి నించున్నాడు.

4

సరసయ్య హడావిడిగా రామదాసు గారి బంగాళాని చేరుకున్నాడు. గబగబా మేడెక్కి రామదాసుగారి గదిలోకి వెళ్ళేడు.

సరసయ్య హడావిడిని చూచి రామదాసు, అతన్ని కూచోవలసిందిగా కళ్ళతో చెప్పేరు.

"కుట్ర జరిగిపోతోందండిబాబు! నా కళ్ళారా చూసేను. నా చెవులారా విన్నాను." అన్నాడు సరసయ్య.

కళ్ళతో కాకుండా ఈ తడవ నోటితో చెప్పేరాయన.....

"ముందు కూచోవయ్యా! కూచుని, ఇదిగో ఇది కొంచెం పుచ్చుకుని చెప్పవలసిందంతా చెప్పు. ఓపిగ్గావింటాను. నువ్వు మాత్రం ఖంగారుపడి చావకు."

రామదాసుగారు పుచ్చుకోమని కోరిన ద్రవాన్ని చూచింతర్వాత సరసయ్య కూచోక తప్పిందికాదు. కూచుని కొంచెం పుచ్చుకున్నాడు. పుచ్చుకుని

తలమీదచేయి వేసుకున్నాడు అక్కడ నున్నగా తగలడంలో చేయి గబుక్కున తీసుకున్నాడు.

అప్పుడు రామదాసుగారు పకపకా నవ్వేసి చెప్పేరు.

"తప్పు నరసయ్యా ! గుండు కొట్టించుకున్నందుకు సిగ్గుపడమాకు. స్వాములవారు వెళ్ళి సరిగ్గా నెల తిరగలేదు. జుట్టుకోసం బెంగపడితే ఎల్లా ? నాది ఉంగరాలజుట్టు కదుటయ్యా ? బెంగపడి ఛస్తున్నానా ? ఆఫ్టరాల్ నీది సాదాజుట్టు. అంతమాత్రానికే వర్రీ అయిపోతే ఎల్లా ? కననేమిటంటే సిగ్గుపడకు. ఇంతకీ విషయంచెప్పేవు కాదు. మొదలెట్టు ! విషయం చెబుతూనే - మధ్య మధ్య పుచ్చుకుంటూండు - ధైర్యంగా వుంటుంది కానివ్వు."

"ఏం చెప్పమంటారు బాబూ ? ముందు నాకళ్ళు పొడిచేయండి. నా చెవులు కోసేయండి. అప్పుడింక దిగులుండదు."

"నాకు మంటెత్తించకు. నీ కళ్ళు చెవులగురించి చెప్పడానికే వచ్చేవుటయ్యా? ఏం జరిగిందో చెప్పేడుప్?"

నరసయ్య మరికొంచెం పట్టేడు.

"అయ్యా .... తిమ్మాపురం మరి బాగుపడి ఏడవదండి. తమతో చేతులు కలిపి తమకే వైకొడుతున్నారే యెదవలు .... తమని సింహాసనంనుంచి తోసేయాలనుకుంటున్నారండి."

"ఎవడది లోకనాధంగాడేగా?"

"నరసయ్యా కళ్ళింతవి చేసిచూడటానికి మందు ప్రభావం కానేకాదు. ధర్మప్రభువు రామదాసుగారి మాట ప్రభావం !

ఆ మాట విని గబగబా గుండెల్ని బాదుకుని,

"అమ్మమ్మ.... నేను మొదటనిగాని తమరుకాదు. ఎంత చక్కగా గ్రహించారండి విషయం. సరిగ్గా లోకనాధం బాబేనండి. ఆ బాబుతో ఏడెనిమిది మంది మనుషులుండి. ఒకడి చెప్పు లొకడు తినేస్తున్నారండి. వాళ్ళింక ఈ తిమ్మాపురాన్ని ఏలుబడి చేయటానికి తగరంటే తగరంటు. కలికాలం బాబూ ....కలికాలం...." అన్నాడు నరసయ్య.

రామదాసుగారు నవ్వుతూ లేచి నిలబడ్డారు. మందు పుచ్చుకున్న సమయంలో వారు తెగనవ్వేయడం అలవాటు. ఎంతదారుణాన్నైనా విని తట్టుకోపపడకుండా నవ్వుకోడం గూడా చేస్తారాయన. ఎంత మందు ప్రభావమైన అది అందరికీ చాతవుతుందా ?

రామదాసుగారి నవ్వుని నరసయ్య భరించలేకపోయేడు.

ఆ నవ్వు మునుముందుగా మంద్రస్థాయిలో ప్రారంభమై, ఒకచోట వెకిలిగా మారి, తారస్థాయి నందుకున్నప్పుడది భయంకరమైపోయింది.

చివరకి —

ఆ నవ్వు వొళ్ళుమండి నవ్వుతున్నదో, ఉత్సాహానికి చిహ్నమో,

ఏడవలేక నవ్వడమో తెలీని విధంగా తయారయ్యింది.

ఒక పక్క రామదాసుగారి కళ్ళు నైరం చింతనిప్పుల్లా మండిపోడంతో - అదంతా కోపమేనని అర్థం చేసుకున్నాడు నరసయ్య.

రామదాసుగారు ఆ నవ్వుని తక్కున ఆపి నరసయ్య వేపు ప్రేమగా చూస్తూ చాలా కటువుగా మాటాడేడు.

"ప్రజల్ని ఉంచటానికి ఏల లేదు నరసయ్యా! అదృష్టమైన ప్రతి వెధవకీ ఆ విద్య చాతకాదు. ప్రజల్ని ఏలేందుకు. ఇదిగో నేను పుట్టేను. నేనందుకు పుట్టేను. నేను కారణ జన్ముడిన్ని. ఇక్కడి కారణం ప్రజల్నేలడం. ఆపు నూరయ్యేది నూరు అరయ్యేదీ- లోకనాథాలు పదివేలు నించునేది - నేనే ప్రభువుని. ప్రభువుని నే నొక్కడ్నే. ఈ వాజమ్మలంతా ప్రభువులు కాలేరు. వీళ్ళు ప్రభువులైన్నాడు ప్రజలుండరు! మట్టినీ, గడ్డినీ వీళ్ళు ఏలవలసిందే గాని మనుషుల్నికాదు. అందుచేత నేను ఈ లోకనాథంగాడికి భయపడిచావను. ఇన్నేళ్ళా వాడు నా కుడిచెయ్యిని మురిసి పోయేనుగదా.... ఇక ఈ రోజు నుంచి ఆ వెధవ నా వంటిమీద వెలిసే రోమ సమానుడు. తొలిగిస్తాను. కొడుకు కుట్ర చేస్తాడూ? చూస్తాను. ఈ కొడుకు మొహాన్న 'ఉప ప్రభువు' పదవొకటి తగలేస్తే వెధవ నోరెత్తడింక. ఒక్క లోకనాథంగాడే కాదు. ఏ కొడుకైనా సరె యిదేమందు. నాకు నచ్చకుండిందంటే రూల్సు మార్చేసి రోజుకో ఉపప్రభువుని నిలబెట్టేసి వాళ్ళ నోళ్ళు కట్టేస్తాను, ఆ ఎత్తులు నాకూ తెలుసు. ఉప ప్రభువు.... వల్ల కాదు.... ఏమైతేనేం ఒక పదవి. పదవికోసం పడిచచ్చే వెధలందరికీ ఇదేమందు, నరసయ్యా! నేనుతుగ్లక్ని కాను. ఆందోళనని అణచాలంటే ఉప పదవులవసరం. ప్రజల్ని ఉద్ధరించాలనే కోరిక నా జాతి వాడికెవడికీలేదు.

---

* "ఈ వేళ నీ పుట్టినరోజు, నీకేం కావాలో దేవుణ్ణి ప్రార్థించు" అంది వాళ్ళమ్మ.

"దేవుడా! నాకొక మూడు చక్రాల సైకిలు కావాలి" అని ఇల్లు అదిరిపోయేటట్టు అంటున్నాడు గోపాలం.

"ఒరేవ్. దేవుడికి చెవుడనుకున్నావా! నువ్వు మనసులో అనుకున్నా ఆయనకు తెలుస్తుందిరా."

దేవుడుకి చెవుడు లేదని నాకు తెలుసులే. మరి తాతయ్యకు చచ్చే చెవుడుగా."

వుండదు. నువ్వెళ్ళిపో నరసయ్యా! వెళ్ళి లోకంగాడికి చెప్పు. "బాబు నీకు ఉప ప్రభువిస్తానని అంటున్నాడ"ని. వాడి మాటకేం దేన్స్ చేస్తాడో నేను రేపు చూస్తాను, నువ్వెళ్ళిపో...."

నరసయ్య చేతిలో ప్రకాశిస్తున్న మందుగ్లాసు క్షణంనోటికి చేరుకుంది. గటగటా తాగేసి మూతి తుడుచుకున్నాడు.

రామదాసుగారి వేపు కళ్ళింతవి చేసుకుని చూస్తో అతివినయంగా అన్నాడు.

"బాబు గట్టోడు. బాబు ధర్మబాబు, బాబొక్కడే ప్రభువు. ప్రభువంటే ప్రభువు. బాబూ! నమస్కారం.... వెళ్ళొస్తా!"

రామదాసుగారు చిద్విలాసంగానవ్వి నరసయ్య భుజంతట్టి అన్నారు.

"వెళ్ళయితే నీకొచ్చినదిగుల్లేదింక. నువ్వెళ్ళేదార్లో డాక్టరుబాబు ఇల్లుంది, నేను పిలిచేనని చెప్పు. వెళ్ళు."

నరసయ్య నమస్కారంచేసి వెళ్ళిపోయాడు.

నరసయ్య వెళ్ళినవేపు మత్తుగా చూచి, రామదాసు పొట్టెగరేసుకుంటో నవ్వేరు. అయితే, ఈకడవ నవ్వు ఆ గదిదాటి యివతలికి రాలేదు,

ఆరాత్రి బాగా పొద్దుపోయింతర్వాత చిరంజీవి యింటికొచ్చేడు. తండ్రిని చూచి మరో గదిలోకి వెళ్ళబోయాడు.

కాని__ రామదాసు చాలా ఆప్యాయంగా పిలిచేరతన్ని.

"రా, నాయనా! రా ...లోపలికిరా"

చిరంజీవి మెల్లిగా వచ్చి కుర్చీలో కూర్చున్నాడు.

"ఏమిటి విషయాలు? నీ రాజ్యంలో అల్లరమాటేమిటి?" తండ్రి అడిగేరు.

చిరంజీవి నసుగుతూ అన్నాడు.

"ఉదయం నుంచీ నువ్విలాగే వున్నావు నాన్నా! నువ్విలా వుంటే నాకేదిటో భయంగావుంది. ఎందుకంత విపరీతంగా తాగుతావు చెప్పు?"

ఆ మాట విని వినడంతోటే రామదాసుగారి కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి. చిరంజీవికి ఆ కన్నీళ్ళు కనుపించడంతో మతిపోయినంత పనైపోయింది.

తండ్రి గొప్ప కష్టాల్లో పడిపోయేడని వూహించేడతను. తండ్రి కన్నీటిని అతను బహుకొద్దికొద్దిసార్లే చూచి వుండటంవల్ల కారణమేదో గొప్పదై వుంటుందని గ్రహించేడు.

తండ్రిని అంటిపెట్టుకు బతికేది ఒక్క రాజకీయం మినహాయించి మరోటి లేదు. అందుచేత....

"రాజకీయాలు చాలా చెడ్డవి నాన్నా! వాటి గురించి కలతపడెందుకు" అని ఓదార్చాడు కొడుకు తండ్రిని,

కొడుకు నుంచి వచ్చిన ఓదార్పుకి తండ్రి మనసు గాఢ పడింది. కొడుకు తాలూకు 'చొరవ'కి ఆయన మెచ్చిస్తు కోపంగూడ చిత్తగించేరు,

"అర్థాన్నంగా మాటాడకురా చిరంజీవీ! కాకి పిల్లవు నీకేం తెలుసురా



రాజకీయం? అందుచేతనే చులకనగా మాటాడేవు అవునా? ఈ రాజకీయ మేరా, ఇవాళ నిన్ను పెంచుతున్న వృత్తి! మేడలూ కారులూ యిచ్చింది! మనల్ని కులాసాగా బతకనిస్తోంది! దీన్ని పట్టుకు వేళ్ళాడకపోతే- ఒరేయ్ జీవీ - మద్దరం నక్కబతుకు బతికి ముష్టెత్తుకునేవాళ్ళం తెలుసా? రాజకీయాన్ని తిట్టకురా అబ్బాయ్ - కళ్ళు పోతాయి. తప్పు నాన్నా ఇంకెప్పుడూ రాజకీయాన్ని తిట్టి నన్ను బాధపెట్టకు" అన్నారాయన.

అయితే మరెందుకు తండ్రికీ కన్నీరు?

చిరంజీవి ఆలోచించలేక పోయేడు. బిత్తరపోయి తండ్రి వేపు చూస్తుండి పోయేడు.

కొడుక్కి అసలు కారణం చెప్ప

కుండా యిబ్బందిలో వుంచడం ఆయ నికి రుచించలేదు. అందుచేత వారు నిజం చెప్పక తప్పలేదు.

"ఒరేయ్ చిన్నా! నీకు మీ అమ్మ గుర్తుందిట్రా?" అని అడిగేరాయన.

అప్పటిగ్గాని చిరంజీవికి 'మిడతం బొట్లు' దొరికేడుగాడు. అయితే యిన్నే ళ్ళుగా పెరిగి పెద్దవుతూన్న చిరం జీవికి, తండ్రి నుంచి 'మీ అమ్మ గుర్తుందిట్రా చిన్నా!' అనే పలుక రింపు ఆశ్చర్యంగా తోచింది.

బాగుండదని, చిరంజీవి పోజు మార్చుకున్నాడు. మొహంలో గబగబా రిగులు రంగులు పులుముకున్నాడు. చేతులు నలుపుకుంటూ చాలా బెంగగా అన్నాడతను....

"లేదు నాన్నా! ఈ యింట్లో అమ్మ ఫొటోని చూడటం తప్ప ఆవిడ గురించే నాకేం తెలీదు.... నేను చాలా దురదృష్టవంతుడ్ని నాన్నా! అమ్మని చూడ నోచుకోని దౌర్భాగ్యుణ్ణి!"

ఆ మాటలు విన్న రామదాసు మరింత కదిలిపోయేరు.

"ఏడవకురా జీపీ! మహాతల్లి అన్న పూర్ణే కదుట్రా? నిన్ను కని ఆ అన్న పూర్ణ కళ్లు మూసింది. నిన్ను నా చేతుల్లో పెట్టి వెళ్ళిపోయింది. ఒరేయ్ చిన్నా! అది నాకు అస్తమానం గుర్తుకు రాదురా, ఎప్పుడో ఒక్క మాటు అలా అలలా కనుపించి 'క్షేమమా' అని అడిగి వెళ్ళిపోతుం దంతే. రాత్రి వచ్చిందిరా. సరిగ్గా, ఇదిగో ఇదిగో నా మంచ మ్మీద కూచుని కన్నీరు పెట్టుకుందిరా మీ అమ్మ! అదిగో.... అందుకే తాగుతున్నాను. నన్ను నేను మరిచేందుకు తాగుతున్నా నురా. కానొరేయ్.... ఎంత తాగినా, నాకన్నీ గుర్తుకొస్తూనే వున్నాయిరా. అంతేకాని.... మన పవిత్ర రాజకీయా లకి నేను కలత చెందలేదు. చెందను. ఈ రాజకీయంలో నా సర్వీసెంతనిరా నీ ఉద్దేశం? ... రాజకీయంలో నాది స్వర్ణ సింహాసనం కదుట్రా నాన్నా! ఆ శ్రీరామచంద్రుడి కటాక్షం నాకు దూరం కాదురా అబ్బాయ్."

అంతే....

అక్కడితో వాళ్ళ మధ్య మౌనం ఆవరించింది. తండ్రీ కొడుకులు తల లొంచుకూర్చున్నారు.


చాలాసేపు కూర్చున్న మీదట చిరంజీవి ఓపిక సన్నగిల్లింది. ఇక నటించేందు కతని దగ్గిర సరుకై పోయింది.

ఎన్నడో కన్ను మూసిన తల్లిని గురించి ఉపన్యాసం వినడమంటె చిరంజీవికి వొళ్లు మంటే మరి! ఈ ప్రయోజనంలేని ఉపన్యాసాల్తో కాలం వృధాచేయడం అతని కిష్టంలేదు కూడాను.

వెళ్ళిపోయేందుకు లేచి నిలబడ్డాడు.

చిరంజీవి లేచి నించోడంతోనే రామదాసు అడిగేరు.


"అవున్రా జీపీ! అడగడం మరి చేను. నీ ఎన్నికలెలా వున్నాయి? సీతాపతి ఏమంటున్నాడు?"



అప్పటిగ్గాని చిరంజీవి మనిషి కాలేదు. చాలా ఉత్సాహంగా జవాబు చెప్పేడు.


"ఎన్నికల రోజు దగ్గిర పడింది నాన్నా! మనకేం ప్రమాదం లేదు. సీతాపతిగాడు నువ్వన్నట్టు గట్టివాడు. అంతా వాడే స్వయంగా చూచుకు పోతున్నాడు. సుబ్బారావు మరి లాభంలేదు. వాడెంత గింజుకున్నా ప్రయోజనం సున్నా!"

"వెల్. మంచిమాట చెప్పేవురా. వాతావరణం అల్లా అన్ని వేపులనుంచీ కలిసిరావాలి. చూడు నాన్నా! నాదో ముచ్చటగా జీవీ! ఈ కాలేజీ ఎన్నికల్లో ఏముందిగని-రేపు నా వారసుడివై నా సింహాసనం ఆక్రమించే శుభఘడియకోసం ఎదురు చూస్తున్నానురా నేను. నువ్వు ఎదిగి ప్రయోజకుడివై యేంతవరకూ మన సింహాసనాన్ని వెయ్యికళ్ళతో కని పెట్టుకు కూర్చుంటాను. హరిహరాదులే వచ్చినా, నేనా సింహాసనం వాళ్ళకివ్వను. అది నా తర్వాత నీకే! నీ తర్వాత నీ పిల్లలకే! .... అందుచేత నువ్వు యువరాజువి, నేను మహారాజుని. మన రాజ్యమైన ఈ తిమ్మాపురంలో మనకి వొంగి వొంగి నమస్కారాలు చేసే జనాన్ని, మన మూలంగా కాణికీ అర్ధణాకీ కక్కుర్తి పడే స్వజనాన్నీ యిప్పట్నుంచే కని పెట్టుకుని బ్రతుకు. అదే నాసలహా!"


ఫాస్ఫోమిన్
శక్తిని పెంపొందించును.
ఆకలిని అధికము చేయును.
సహనశక్తిని
పోషించును.
శరీరముయొక్క రోగనిరోధక శక్తిని
ఎక్కువ చేయును.
అవును — కుటుంబమునకు
అంతటికి ఫాస్ఫోమిన్
వల్ల ఆరోగ్యము కలుగును.
ఫాస్ఫోమిన్...బి కాంప్లెక్స్ విటమినులు మల్టిపల్
గ్లిసరోఫాస్ఫేట్లుగల ఆకుపచ్చని పండ్ల రుచిగల టానిక్
TIT
SQUIBB
Phosfomin
VITAMINS ELIXIR
® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి
రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నం: దీని లైసెన్సు
ఉపయోగదారులు కరంచంద్ ప్రేంచంద్ ప్రయివేట్ లిమిటెడ్
SQUIBB® TIT®
SARABHAI CHEMICALS
Shilpi SC 50 A/67 Tel

లవ్ ట్రెండ్ లైకింగ్ ఆర్ట్ నాట్ ఎ లైక్

కుమారి బి. జ్యోతిర్మయి



విసుగ్గా సూటికేస్‌లోకి చీరలు సర్దు స్తున్నట్లు అనిపించి 'వస్తున్నా'నంటూ
కుంటున్న శాంతికి ఎవరో పిలు తలుపులు తెరిచింది. ఎదురుగా కనిపిం

చిన మనిషిని చూచి విసుగుతోపాటు కోపంకూడా కనబడింది శాంత ముఖంలో.

"నీతో మాట్లాడాలని వచ్చాను శాంతి లోపలికిపద" అంటూ వినయ శాంతను దాటుతుంటూ లోపలకు వచ్చింది.

శాంత ప్రక్కకు జరిగి నిల్చున్నది.

"కాస్త ఆగివుంటే దొరికే దానివి కాదేమో ననుకుంటాను" సూట్ కేస్ చూస్తు అన్నది వినయ.

"యింకేమి చెప్పినా లాభంలేదు. నే నో నిర్ణయానికి వచ్చేశాను"

"అంటే"

"అంటేనా, లోపల వొకటి బయటకి వొకటీ మాట్లాడే నైజంకాదు మాది. ముందు అమ్మవాళ్ళ దగ్గరకు. ఆ తర్వాత ..

"ఆ తర్వాత" అడిగింది వినయ.

"ప్లీజ్ యిప్పుడేమి అడగకు, అన్నయ్యకుచెప్పు ఈపెళ్ళి జరగదని"

"మీ అన్నయ్యకు నీవే చెప్పు"

"నేనా! నే చెప్పను. వొకటిచెప్తే యింకొకటి, అన్నయ్య దగ్గిర నేను అబద్ధ మాడలేను. ఆ వుత్తరములోని అమ్మాయి ఎవరని అడిగితే నేను చెప్పకుండా వుండలేను."

'ఆ అమ్మాయి ఎవరో తెలిసిందా"

"ఆ!"

"ఎవరు?"

అసహ్యంగా వినయ వైపుచూసి 'నీవే' అన్నది శాంత.

"అమ్మయ్య" అన్నది నిదానంగా వినయ.

ఆమెవైపు కోపంగా చూచింది శాంత.

"అలా చూచినంతమాత్రాన వెళ్ళి పోతాననుకోవద్దు. యివాళ ఈ సంగతి చెప్పకపోతే రెండు పెళ్ళిళ్ళు చెడ గొట్టిన పాపం నాకు చుట్టుకుంటుంది. యిలారా కూర్చో! లక్ష్మికి చెప్పేను వోవల్టీన్ కలుపుకురమ్మని నే చెప్పేది అంతావిను. అప్పుడు కూడా నీకోపం తగ్గకపోతే అలాగే చేద్దువు గాని" అన్నది వినయ.

మాట్లాడకుండా వినయవైపుచూస్తు నిల్చున్నది శాంత.

"లక్ష్మి యింకా రాలేదేమిటి వుండు. యిప్పుడే వస్తాను" అంటూ వెళ్ళిపోయింది వినయ.

ప్రొద్దున జగినదంతా శాంతకు గుర్తు రాసాగింది.

వదిన, అన్నయ్యలను చూటానికి బి. ఏ. పరీక్షలు రాసిన తను సెలవలకు వచ్చింది. 'మూర్తివచ్చి అలా వెళ్ళొద్దామురండి' అన్నారు. డ్రస్ మార్చుకోవటానికి వదిన బీరువా తెరిచింది. ఏ చీర నచ్చక పై అరలో వెనకగా వున్న నల్లంచు తెల్లచీర తీసింది తను. చీరమడతలలోంచి ఏదో కవరు జారి పడింది. చేతిలోకి తీసుకున్నది తను. వదినకు ఎవరో వ్రాశారు. ఉత్తరాన్ని యింత భద్రంగా దాచిందేమిటి అనుకుంటున్న తన చూపులు ఫ్రమ్‌మీద

పడ్డాయి. "మూర్తి, సెక్షన్ ఆఫీసర్.." మూర్తినుండి వదినకు వుత్తరమేమిటి అనుకుంటూ లోపలి కాగితాలు బయటకు తీసింది.

ఎప్పుడో మూడేళ్ళక్రితం, వ్రాసిన ఉత్తరము.

వసంత !

బహుశా నన్ను మర్చిపోయావేమో. కాని నాకు తెలుసు వ్రాత గుర్తుపడ్తావు. మొన్న బుద్ధవిహార్‌కు స్నేహితులతో పిక్నిక్ వచ్చాను. అక్కడ నువ్వు కనిపించావు. మొదట నాకళ్ళు భ్రమించాయనుకున్నాను. కాని నిన్ను నేను గుర్తు పట్టకపోవటమేమిటి. నువ్వే అని ఆ క్షణానే తెల్సుకున్నాను. వచ్చి పలకరిద్దామనుకున్నాను. కాని ఎందుకో రావాలనిపించలేదు. అంతలోకి రాజేశ్వరరావుగారు వచ్చారు నీ దగ్గరకు, ఏదో నీవు అన్నమాటకు ఆయన నవ్వుతున్నారు. వోడిపోయానని నాకు మాగోమారు జ్ఞప్తికి వచ్చింది. ఆ ఊహనుండి తప్పించుకోవటానికి యింత దూరం వచ్చాను. ఉత్సాహమంతా పోయింది. అందరు 'ఉన్నట్టుండి అలా డీలాపడిపోయారేమిటి మూర్తి' అన్నారు. ఏమిలేదన్నాను. యింటికి వెళ్ళేను.

నీకు చాలా రోజులనుండి ఓ సంగతి చెప్పాలను కుంటున్నాను. నీవు కోపగించుకున్నాసరే ఈ విషయము చెప్పక తప్పదు. నీ పట్ల నాకు అప్పుడే యిష్టత అనేది ఏర్పడుతున్నది. అదే యింకా కొంతకాలం జరిగివుంటే అలాగే ఓకరోజు యింటికి వచ్చేటప్పటికి మా యింట్లో నీ పెండ్లి శుభలేఖ యిచ్చివుంటే పిచ్చి ఏక్కేది. అలా ఏం జరగలేదు. నీవలా నీ పెండ్లి జరిగిన రెండో నెల్లో కాబోలు కాలేజికి వెళ్తూ కనిపిస్తే, పచ్చని మెళ్ళో నల్లపూసలు, ఎవరోకట్టిన మంగళ సూత్రముతో కలసి కనిపిస్తే. నాకేమనిపించిందో నిజం చెప్పనా, నిండుగా వున్నావని. కాని మన సంగతి తెలిసిన స్నేహితులంతా నిన్నేదో నేను మోసంచేసానని చాలసార్లు ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్నారు. నాకు చాలా కోపం వచ్చింది. మాట యిచ్చి నంపుకునా సరే ఆ సంగతులన్నీ యిప్పుడెందుకు.

మనం స్నేహితులుగా ఎందుకు వుండకూడదు ? అసలు స్నేహమేగా మనలను కలిపింది. ఈ ఊహ చాల రోజులుగా అనిపిస్తుంది నాకు. నీకు యిష్టమైతే, యిక్కడ వొంటరిగావున్న నాకు అప్పుడప్పుడు మీ కుటుంబానికి స్నేహితుడిగా మీ యింటికి రావాలని వున్నది. బహుశ ఈ వుత్తరము చూచి ఆశ్చర్యపోతావేమో ననుకుంటాను. అన్నట్లు రాజేశ్వరరావుగారు, నువ్వు హైద్రాబాద్ నుండి యిక్కడికి ఎప్పుడు వచ్చారు. నిన్న వెంకట్రావ్ కనపడి మీ అడ్రస్ యిచ్చాడు. అతనూ రాజేశ్వరరావూ

కో[ప్రొఫెసర్స్ అని కాబోలు అన్నాడు
ఉత్తరము వ్రాస్తానుకుంటాను.

మూర్తి.

తనకు ముచ్చెమటలు పోశాయి. గుండెలనుఎవరో పిండినట్లనిపించింది. చీర, ఉత్తరము చేతిలోనుండి జారి పోయాయి. తను గదిలోకి వెళ్ళింది.

"మూర్తి పిలుస్తున్నాడు. డ్రస్ మార్చుకొస్తానన్నావుట. యిక్కడ కూర్చున్నావేమిటి" అడిగింది వినయ.

"నేను ఈవాళ వెళ్ళలేను, అతన్ని వెళ్ళిపొమ్మను" అన్నది తను.

"అదేమిటి"

"తల నొప్పిగా వున్నది."

కారు స్టార్టయిన చప్పుడు వినిపించింది. మూర్తి వెళ్ళిపోయాడన్న మాట. తనకు వున్నట్లుండి వో సంగతి గుర్తుకొచ్చింది. వదిన అసలు పేరు వసంత పెళ్ళైన తర్వాత పేరు మార్చుకున్నాడు అన్నయ్య. వదినపట్ల మనస్సంతా అసహ్యంతో నిండిపోయింది. వెంటనే యిక్కడినుంచి పారిపోవాలనిపించింది. యిక్కడికి రాకపోయినా బాగుండేది. పాపం అన్నయ్యకు యిదేమి తెలిసినట్టు లేదు.



అసలు తనకు మూర్తిని అన్నయ్యేగా పరిచయం చేసింది. అతన్నిచూస్తే అలా అనిపించిందా! అతని కళ్ళు చూచి గట్టిగా ఆడవాళ్ళవైపు చూడలేడు అనుకోలా! యిప్పుడో మరి! అందులో ఎవర్ని? అన్నయ్య ప్రాణంగా ఎంచి. యిష్టపడి, కోరి చేసుకున్న వదిన్నా! అమ్మ మా పెద్ద కోడలని మురిపెంగా చెప్పుకునే ఆమెనా! తనకు తల దిమ్మెత్తినట్లు అనిపించింది.

అడుగుల చప్పుడుకు తలెత్తి చూచింది శాంత.

వినయకాదు ఎసంత నవ్వుతూ ట్రే క్రింద ఉంచి "ఆయన వచ్చారు. ఎవరోకూడా వున్నారు. వాళ్ళందరికి కాఫీ అవి దగ్గిరవుండి యివ్వమన్నారు. అందుకని ఆలస్యమైంది.... అన్నట్లు

వినోద్‌కు చెప్పేవుటగా టికెట్టుబుక్ చెయ్యమని. ఫోన్ చేశాడు. అక్కర్లేదని చెప్పేను. ఇలా చూడకు మరి నే చెప్పేది విను. మీ అన్నయ్యతో కూడా ఆలోచించు. అప్పటికీ నీవు యిష్టపడకపోతే నీ యిష్టము వచ్చినట్లు చెయ్యి సరేనా" అడిగింది వినయ.

సూటిగా ఆమె కండ్లలోకి చూచింది శాంత.

"నీకు యిష్టమని కాజాలు జీడిపప్పు తెచ్చాను. తీసుకో అన్నది వసంత."

శాంత మౌనంగా ప్లేటు ముందుకు జరుపుకున్నది.

"మూర్తి, మేము ప్రక్క ప్రక్కన వుండేవాళ్ళము. నా ఊహ తెలిసిన దగ్గరనుండి నాకు మూర్తి తెలుసు. అందులో వున్న స్నేహితులలో మొదటి వాడు, దగ్గరవాడు.

వాళ్ళ యింట్లో కాస్త అదోరకంగా వుండేది వాతావరణము. బాగా వున్న వాళ్ళే. ఎవరి అజమాయిషి సరిగా వుండేదికాదు యింట్లో. వాళ్ళ నాన్నగారు ఎప్పుడూ వ్యాపార రీత్యా ఎక్కడెక్కడో తిరుగుతుండేవారు. యింట్లో వున్న కాసేపు విసుగ్గా వుండేవాడు. యింట్లో విసుక్కున్నప్పుడల్లా మూర్తి నా దగ్గరకు వచ్చేవాడు. నిజానికి నేను మూర్తికంటే నాల్గేండ్లు చిన్నదాన్ని. నా దగ్గర బాధ అంతా మరిచిపోయిన వాడులా వుండేవాడు, అలా కలసి మెలసి తిరిగేము. మా స్నేహంకూడా పెరిగింది. మూర్తి కాలేజీలోకి వచ్చాడు.

అతను పెద్దవాడు అవుతున్నకొద్దీ చాల మంచి వాడయ్యాడు. ఎవరు బాధ పడుతున్నా చూడలేని మనిషి. సినిమాలకు, షికార్లకు చాలసార్లు వెళ్ళేము. తనే ఖర్చుపెట్టేవాడు. యితరులకు యివ్వటములో ఆనందము పొందే వాళ్ళలో మూర్తి ఒకడు. యింతలో నేను కాలేజీలో చేరేను. మూర్తి ఫైనల్‌లో వున్నాడు. కాలేజీలో కలసి కబుర్లు చెప్పుకుంటూ వెళ్ళేవాళ్ళము. అత్తయ్య, మామయ్య అంటూ మా యింట్లో తిరిగేవాడు.

మూర్తి నాతో తిరిగే తీరు చూచి నా స్నేహితురాళ్ళు "అతనికి నీవంటే ప్రేమ" అంటూ ఏదో అనేవారు. వాళ్ళముందు ఏమోలే అనిపించినా, ఒంటరిగా వున్నప్పుడు నిజమేనేమో అనిపించేది. అందులో ఎవరిమాట వినడనుకునే మూర్తి నా మాట కాదనే వాడు కాదు. ఒకరోజు మామూలుగానే వాళ్ళయింటికి వెళ్ళేను. ఉన్నట్టుండి మూర్తిచెల్లెలు నన్ను "మా మూర్తి అన్నయ్యను...." అంటూ నవ్వ సాగింది. అప్పటికే లోలోపల ఆ ఊహ నాలో బాగా వున్నది. అందుకే సిగ్గులాంటిది ఏదో కమ్ముకోగా మెల్లగా "అవును" అన్నాను.

ఆ సంగతి మూర్తి రెండు రోజుల తర్వాత నన్ను అడిగేడు.

"నీ యిష్టం" అన్నాను నేను.

"నీ వంటే నాకు చాల అభిమానం.... మనం తప్పకుండా పెండ్లి చేసుకుందాము" అన్నాడు మూర్తి.

ఆ తర్వాత అతనితోకలసి తిరగటము ఎక్కువైంది. అతని స్నేహితులు, నా స్నేహితురాళ్ళు నన్నూ, కలిపి ఆటలు పట్టించేవాళ్ళు. కలసి పిక్నిక్‌లకు వెళ్తే కావాలని మా యిద్దరిని విడిచి వెళ్ళేవాళ్లు. అతను నన్ను దగ్గరకు తీసుకుంటాడని అనుకునే దాన్ని. మరి అప్పట్లో చదివిన పుస్తకాలన్నింటిలో అలావుండేవి. అటువంటిదేమీ చెయ్యక పోగా దగ్గరకు జరిగితే నవ్వి "అలా కూర్చో! అందంగా వున్నావు" అనేవాడు. తిరిగి వచ్చినవాళ్ళు మా వైపు చిలిపిగా చూచేవాళ్లు.

కథలలో చదివినట్లు, సినిమాలలో చూసినట్లు నాకు అతనితో వొంటరిగా వుండాలని, నా వేదన పదేపదే సిగ్గుగా అతనితో చెప్పాలని అతని గుండెలపై చెవిపెట్టి అతని నిండు గుండె ఏమంటున్నదో వినాలని, కలసి దేశాలు తిరగాలని ఏవేవో ఊహలు ఉండేవి. మూర్తి కలసి ఫొటో తీయించుకోవటానికే వొప్పుకోలేదు.

నేను ఉత్తరాలు వ్రాస్తే "నీవు ఉత్తరాలు బాగా వ్రాస్తావు. నాకు చేత కాదు" అనేవాడు. కాని నాకు తెలుసు అతని అంత చక్కగా ఉత్తరాలుచాలా తక్కువమంది వ్రాయగలరు. చక్కటి తెలుగు వ్రాస్తాడు మూర్తి.

ఒకసారి స్నేహితులంతా మా యిద్దరిని కావాలని వొకగదిలో వదిలి వెళ్ళేరు. కబుర్లు చెప్తూ చెప్తూ లేచి వెళ్లిపోయారు. ముందు అనుకున్నారు కాబోలు. చూస్తే ఎవ్వరూ లేరు. తలుపుకు బయటగడియకూడా పెట్టేరు, మూర్తి నవ్వుతూ "వెధవలు,రానివ్వు. బుద్ధి వచ్చేదాక తన్నాలి" అన్నాడు.

వొంటరిగా మూర్తితో గదిలో వున్నాననే ఊహ నన్ను వివశురాల్ని చేసింది. నాకు బాగా గుర్తు. అటువంటి సన్నివేశం నాకు నేను తెలియని మూర్తితో అనేకసార్లు వూహించుకున్నాను. మూర్తి నా చేతుల్ని తన చేతుల్లోకి తీసుకున్నాడు. నేను కళ్ళు మూసుకున్నాను. కళ్ళు తెరిస్తే మూర్తి కళ్ళు నవ్వుతున్నాయి. "చాలా బాగున్నావు వసంతా, ఈఅందమంతా నాదన

"ఏరా అబ్బాయ్! మళ్ళీ నిన్నరాత్రి మీ ఆవిడా నువ్వూ మాటా మాటా అనుకున్నారట"

"లేదు బాబాయ్! నేను అనుకున్నాను. మా ఆవిడ అంది"

టానికి యింకా కొంతకాలం గడవాలి" అన్నాడు. నా భుజాలమీద చేతులువేసి "ఇలారా కూర్చో" అంటూ మంచం వైపు నడిపించాడు.


నా ఊహ నన్ను వణికేలా చేసింది. నాకు వరసకు వదిన ఐన ఆమె నాకు ఆ రోజు గురించి చెప్పిన విషయం నన్ను కదిలించి వేస్తున్నది. మూర్తి నవ్వుతూ అన్నాడు "ఈ ఏడాదితో డిగ్రీ వస్తుంది. యింకా రెండు సంవత్సరాలు వోపిక పట్టాలి. యమ్. ఏస్. సి. కాగానే ఎక్కడో అక్కడ జాబ్ రాక పోదు. రాగానే ఛలో కాశ్మీరు."

నేను తలెత్తి మూర్తి వైపు చూడలేక పోయాను.

"నిద్ర వస్తున్నదా" అడిగేడు మూర్తి.

అప్పుడు నా వయస్సు పదహారు. మూర్తికి ఇరవై కాబోలు.

మూర్తి, సెలవలకు బెంగుళూరు వెళ్ళాడు. ఉన్నట్టుండి నాన్నగారు వొకరోజు మీ అన్నయ్య సంబంధం తెచ్చారు అరోజే మీ అన్నయ్య వచ్చి చూచారు. చిత్రం చెప్పనా మీ అన్నయ్యను చూస్తున్నప్పుడు మూర్తి గుర్తుకు వస్తాడను కున్నాను. అలా జరగలేదు. యింకొకరు నన్ను వళ్ళంతా కళ్లు చేసుకుని చూస్తే సహించలేననుకున్నానా, మరి మీ అన్నయ్య చూస్తే సిగ్గుపడ్డాను. ఆలోచించినకొద్ది మీ అన్నయ్యవైపు సరిగా చూడలేదనిపించింది. అప్పటికి



ఆయన ఫారెన్ వెళ్తున్నారన్నారు. వెళ్తూ భార్యను వెంటబెట్టుకొని వెళ్ళాలనుకుంటున్నానని, నేను తనకు నచ్చానని వీలున్నంత త్వరలో లగ్నం చూడమని అన్నారని అమ్మ ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అవుతూ చెప్పింది.

మూర్తికి అన్యాయం చేస్తున్నానా అనిపించింది. మూర్తికి, నా చెల్లెలి చేతవుత్తరము వ్రాయించాను.

లగ్నాలు పెట్టుకున్నారు. లగ్నానికి నాలుగు రోజులముందు మూర్తి కనిపించాడు. "ఏమిటిది వసంతా" అన్నాడు. ఆ గొంతులో ఆ మాట అనేటప్పుడు చాలా వుంటాయని వూహించుకున్నాను. కాని చాలా మామూలుగా వున్నది.

నేనేమి మాట్లాడలేదు

కుర్చీలోంచి లేచి ఎదురుగావున్న

కిటికిలోంచి బయటకు చూస్తూ నిల్చు న్నది వసంత.

శాంత మాట్లాడకుండా వసంతను చూస్తు కూర్చున్నది.

మూర్తి అన్నాడు "మీ నాన్నగారికి మన సంగతి తెలియదా" అని.

"తెలుసో తెలియదో నాకు తెలియ దన్నాను.

"నాన్నగారితో మాట్లాడనా" అన్నాడు మూర్తి.

"నీయిష్టం" అన్నాను నేను.

మూర్తివచ్చి నాన్నగారితో మాట్లాడేడు,

నాన్నగారు నన్ను పిలిచి "ఏమిటమ్మాయి యిది నిజమేనా" అని అడిగేరు.

నేనేమీ మాట్లాడలేదు.

"ముందు తెలిసివుంటే బాగుండేదమ్మా. అంతా అయిపోయింది. మరి యిప్పుడు నీకు యిష్టములేని సంబంధము చెయ్యటములేదుకదా" అన్నారు నాన్నగారు.

నేను మాట్లాడకుండా వూరుకున్నాను,

మూర్తి బాధపడతాడేమో అనిపించింది. స్నేహితురాళ్ళతో అదే అన్నాను, అతను కనిపించడము మాని వేశాడు. నాన్నగారిని తిడుతూ వుత్తరాలు వచ్చాయి. అవి మూర్తి వ్రాశాడనుకున్నారు మా యింట్లో. మూర్తి స్నేహితులు కొందరు మీ అన్నయ్యగారితో, నాకూ మూర్తికి వున్న సంబంధము చెప్పేరట. యిదంతా మీ అన్నయ్య నాకు తర్వాత చెప్పేరు. నాన్నగారికి యిదంతా తెలిసి మూర్తి చేశాడనుకొని మూర్తిని నేను వింటూండగా చాలాసార్లు తిట్టేరు. అప్పుడు మాత్రం మూర్తిని గురించి బాధపడ్డానుకూడా.

అంతలో ఆయన, నేను కలిసి అమెరికా వెళ్ళేము. మూర్తి గురించిన ఆలోచనలు చాలా తక్కువగా వచ్చేవి. అవి మూర్తి పెద్ద ఉద్యోగము చెయ్యాలని పేరు ప్రతిష్ట సంపాదించాలని వుండేవి. ఇంతలో యిక్కడికి వచ్చాము. సుధ రాజుతో సరిపోయింది నాకు.

ఒకరోజు వున్నట్టుండి నీవు చూచిన ఉత్తరం వచ్చింది మూర్తిదగ్గిరనుంచి ఆయనకు చెప్పేను. "అన్నీ చూద్దామన్నారు" ఆయన.

ఈ ఐదేళ్ళలో బాగా మారాడు మూర్తి. ఆయన, మూర్తి చాలా కాలంగా తెలిసినవారిలా పలకరించుకున్నారు. పెలవలు వున్నప్పుడు యిక్కడకు వచ్చేవాడు. నాకు అతన్ని స్నేహితుడిగా తీసుకోవటానికి అట్టే కాలం పట్టలేదు. అతన్ని దగ్గిరగా చూస్తూకూడా అతన్ని పోగొట్టుకున్నాననే వూహేలేదు నాకు. కారణము ఏమిటో తెలుసా శాంతా! మా యిద్దరి

పరిచయము చాలా చిన్నతనంలో జరిగింది. ఒకరిపట్ల వొకరికి యిష్టత అనేది ఏర్పడుతున్నది. దానికి మా మనస్సులలో స్థిరత్వము యింకా చిక్కని స్థితిలో మీ అన్నయ్యతో నా పెండ్లి జరిగింది. అలా విడిపోయాము. అందుకనే అంతగా బాధపడలేదు.

అంతలో నీవు వస్తున్నావని వ్రాశావు, ఆ రోజు నీకు గుర్తుండే వుంటుంది. స్టేషన్‌కు మూర్తి కారులోనే వచ్చాము మేము.

మూర్తి 'ఎవరు ఈ అమ్మాయి' అని అడిగేడు దారిలో. మూర్తి ఏఆడపిల్ల గురించి ఆసక్తి చూపటము నాకు తెలియదు.

అందుకే "ఏం విశేషము" అన్నాను.

"ఏంలేదు" అంటూ నవ్వేడు.

"మాట్లాడనా" అన్నాను.

"నీ ముఖమో" అన్నాడు.

కానీ నాకు తెలుసు. అతను నీవైపు చూచే చూపు, నీ వివరాలపట్ల ఆసక్తి, అన్నీ గమనించి, పార్టీలకు, సినిమాలకు ఏదో వంకన ఎగగొట్టి మీరు కలిసి తిరిగేలా చేశాను.

మీ అన్నయ్య అడిగితే "నీఇష్టం" అన్నావుట

మూర్తితో మాట్లాడితే "ఆమెకు యిష్టమేనా" అని అడిగేడుట.

అందరు యిష్టపడ్డారు.

మూర్తి మంచివాడు శాంతా. అటువంటివాడు దొరికినందుకు నీవు సంతోషించాలి. అతను, నేను చాల మంచి స్నేహితులము. అతను నా స్నేహితుడైనందుకు నేను గర్వపడతాను శాంత. మీ అన్నయ్యకూడా అంతే. ఈమూడు నెలలలో అతను, నీవు చాల దగ్గరగా వచ్చారు. అదికూడా నీవు అబద్ధమనలేవు. మీ నాన్నగారికి వ్రాస్తే "అతనికి ఏమి తక్కువని నేను అభ్యంతరము చెప్తాను" అన్నారుట.

నీవు కాదన్నావా మూర్తి బాధపడతాడు. అందరూ బాధపడతారు, నేను ముఖ్యంగా. కారణం చెప్తానుకూడా. అతను (మూర్తి) ముందు నన్ను చేసుకుంటానని నాతో అన్నాడు. అది అలా అయింది. మాట యిచ్చి చేసుకోలేక పోయానని అతని బాధ. నేను మీ అన్నయ్యను చేసుకుంటే అతను బాధపడతాడేమోనని నా బాధ. మా ఇద్దరి మధ్య వుండేది ప్రేమే నంటావామరి కాదు శాంతా ప్రేమ అనేదాన్ని ఆ భావాన్ని ప్రేమించామేమో మరి. అసలు నా వుద్దేశ్యము అప్పట్లో మా యిద్దరి మధ్య వున్నది ఆకర్షణ (లైకింగ్) అనాలి. అది అనురాగం (లౌ) కాదు. ఆ రెంటికి సంబంధం లేదుకూడా. దే ఆర్ నాట్ ఎ లైక్. శాంతా యిప్పుడు నీవు ఆలోచించుకో. మీ అన్నయ్యతో యిదంతా చెప్పు. అతన్ని కాదంటే నీవు పోగొట్టుకుందేది నాకు బాగా తెలియదుకాని మూర్తి మటుకు చాల బాధపడతాడు. ఈసంగతి తెలియకముందుదాక అతను నీవాడై

నందుకు సంతోషించినదానివి. అతను బాధపడటము సహిస్తావా? ఆలోచించుకో. నీ నిర్ణయముమీద ఆధారపడి వున్నదిమరి.

నీ పెండ్లి ఆగితే ఇందిర పెండ్లి ఆగుతుంది. పెద్ద దానివి నీకు చెయ్యకుండా నీ చెల్లెలి పెండ్లి చెయ్యరు కదా, యింతకంటే నేనేం చెప్పను" అన్నది వసంత.

• • •

శాంత, మూర్తి కాశ్మీరు వెళ్ళిన రాత్రి వినయను దగ్గిరకు తీసుకుంటూ రాజేశ్వరరావు అన్నాడు "నీకోఛాన్సు పోయింది తెలుసా" అని.

"ఏమిటి" అడిగింది వినయ [వసంత]

"శాంత దగ్గిర. మూర్తి గురించి వదినగా సరసాలాడే ఛాన్సు పోయిందిగా" అన్నాడు రాజేశ్వరరావు.

అతని కళ్ళలోకి క్షణం చూచి అన్నధి "మంచి ఛాన్సు కొట్టేసుగా అంతకంటే"

•••



ఒకసారి ఒక స్త్రీ అబ్రహమ్ లింకన్ దగ్గరకి వచ్చి "మిస్టర్ ప్రెసిడెంట్! మా అబ్బాయికి సేనలో ఒక పెద్ద ఉద్యోగము యివ్వాలి. ఇది నా హక్కుగా భావించి అడుగుతున్నాను ఎందుచేతంటే మా తాతగారు "లెక్సింగ్టన్" యుద్ధంలో పోరాడారు. "బ్లేడెన్స్‌బర్గ్" యుద్ధంలో మా బాబయ్య ఒక్కడే పలాయనం చిత్తగించనివాడు. మా నాన్నగారు "న్యూ ఆర్లియన్స్" వద్ద పోరాడారు. నా భర్త "మాంచెరి" వద్ద చంపబడ్డారు. అని అందట.

"అమ్మా? నాకర్థమయింది. దేశానికి కావలసిందేదో మీ కుటుంబం చేసేసింది. ఇంక యితరులకి అవకాశం యివ్వడం మంచిది" అని లింకన్ చల్లగా సమాధానం చెప్పారట.

ఒకసారి "దగ్లస్" అనే ఆయన అసాధారణమైన శరీర అవయవాలు గురించి మాట్లాడుతూ, అబ్రహామ్ లింకన్ మిత్రులు "అసలు మనిషి కాళ్ళు ఎంత పొడుగు ఉండాలి?" అనే విషయం గురించి చర్చించడం మొదలుపెట్టారట. లింకన్ రాగానే ఈ విషయంలో ఆయన ఉద్దేశ్యం అడిగారట. "మనిషి కాళ్ళు అతని శరీరంనుంచి భూమి అందే అంత పొడుగు ఉండాలనుకుంటాను" అన్నాడట లింకన్.

ఒక ఎడ్వకేట్‌గారు (బహుశః ప్రాక్టిస్ లేకపోవడం వలన), అబ్రహామ్ లింకన్ వద్దకు వచ్చి జనరల్ గ్రాంట్ అనే అతను విస్కీ తాగు

తున్నందుకు తన నిరసన తెలియపర చాడట. అతను చెప్పిందంతా విని, "జనరల్ గ్రాంట్ ఏ బ్రాండ్ విస్కీ తాగుతున్నాడో కనిపెట్టి చెప్పు. అదే విస్కీ నా మిగతా జనరల్స్‌కు కూడా యిస్తాన"న్నడట లింకన్.

అమెరికా ఎక్స్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్స్ కార్డెల్‌హల్ అనే ఆయన ప్రెస్‌కి స్టేట్‌మెన్ట్స్ యివ్వడంలోనూ, ఆఖరికి పక్కవాడితో మాట్లాడేటప్పుడు కూడా అమిత జాగ్రత్తతో తూచి మాట్లాడతాడని పేరు. ఒకసారి ఆయ నతోపాటు రైలుని ప్రయాణంచేస్తున్న పెద్దమనిషి పక్కనవున్న గొర్రెల గుంపును చూసి "ఆ మందలో గొర్రెలకు అప్పుడే ఉన్ని కత్తిరించి వేశారల్లే వుందే" అన్నాడట.

హల్ జాగ్రత్తగా చూ (తూ)చి "నాకు తెలిసినంతరకూ, నే చూసిన మేరకు, మన వైపు మాత్రం కత్తిరించినట్లే వుంది" అన్నాడట.

ప్రఖ్యాత రాజకీయవేత్త, హెన్రీ క్లే గారికి డబ్బు అవసరంపడి రిగ్సి

బ్యాంకికి వెళ్ళి 250 డాలర్లు అప్పు యివ్వమని ప్రామిసరీ నోటు వ్రాసి యిచ్చాడుట. ఈయనమీద ఎంత నమ్మకంవున్నా, బాంక్ రూల్సు వొప్పనందున, ఎవరినైనా హామీకర్తకి, తీసుకవచ్చి సంతకం పెట్టించమన్నారట. అప్పుడు క్లేకి, దారిన పోతున్న డేనియల్ వెబ్‌స్టర్ దొరికాడట, "సరే నీకు హామీనేను వుంటాగాని, నాకు కూడా కొద్దిగా డబ్బు అవసరం వుంది మరి ఒక్కసారే 500 డాలర్లు తీసికొని చెరిసగం తీసుకుందాం ఏమంటావు." చివరికి ఆ పనే జరిగింది. అయితే ఈ రోజువరకూ ఆ ప్రామిసరీ నోటు రిగ్స్ బ్యాంకిలోనే వుంది; డబ్బు చెల్లువేయనందున.

ఒకసారి జర్మన్ కెయిసర్ స్విట్జర్లెండ్ పర్యటన సందర్భంగా ఆయన గౌరవార్థం గన్ షూటింగ్ పోటీలు జరిపారు. ఆ పోటీలలో చాలా చాకచక్యం చూపించిన సార్జెంట్‌ని పరిచయం చేసినప్పుడు కెయిసర్ యిలా అడిగాడు:

"మీ స్విట్జర్లాండ్ నీ బోటి సైనికులను ఎంతమందిని రణరంగంమీదికి పంపగలదు?"

"రెండున్నర లక్షలమందిని"

"మాటవరసకి నేను ఐదు లక్షలమంది వున్న సైన్యాన్ని పంపాననుకో..."

"ఏముందండి మాకు తలా రెండు బులెట్లు యిస్తేచాలు"

రాత్రిపూట, దూరప్రయాణం చేసే ట్రెయిన్‌లో ఒకపెద్దమనిషి ఫస్టుక్లాస్ కంపార్ట్‌మెంట్‌లో ఒక మధ్య వయస్కురాలితో ప్రయాణం చేయాల్సి వచ్చింది. మర్యాదకి ఆమెకు క్రింద బెర్తు యిచ్చి తను పై బెర్తు ఎక్కి లక్షణంగా కొద్దిసేపట్లోనే గురకపెట్టడం మొదలు పెట్టాడట.


ఈమె కాస్సేపు ఇటూ అటూ చూసి, ఏమీ తోచక తన గొడుగు కర్రతో పై బెర్తుని తట్టడం మొదలు పెట్టిందట, ఎంత తట్టినా ప్రయోజనం కనిపించకపోవడంతో ఈసారి నెమ్మదిగా గొడుగు కర్రతో పైకి పొడిచిందట.

గురక ఆపి పెద్దమనిషి తలకాయ కిందికిచూసి ఈవిధంగా అనేసి మళ్ళీ నిద్రపోయింది.

"మేడమ్, మీరు మొట్టమొదట తట్టినప్పుడే నాకు వినిపించింది. ఏమైనాసరే నేను మట్టుకు క్రిందికి రాను"

•••

ప్రేమ భ్రమ



శ్రీగిరిరాజు

ఉదయం ఎనిమిది గంటలయి ఉంటుంది అప్పుడు. సూర్యకిరణాలను తప్పించుకోవాలని శీతల పవనాలు జాజి తీగ మీదుగా మ[illegible]గాలిపే వానతో బరువెక్కి కర్టెన్స్‌తో కాసేపు ఆడుకొని కిటికీ గుండా ఆ గదిలోకి పోతున్నవి.

కాఫీ త్రాగుతూ అడిగారు అప్పారావుగారు రామాన్ని.

"రామం! ఆ కోదండరామయ్య పదే - పదే వచ్చి పోతున్నారు గదా" నీవొకసారి వెళ్ళి చూసి రాకూడదూ(?) ఆ తర్వాతనేగా ఏదైనా...."

రాము పెద్ద చదువులే చదివాడు. క్రిందటిరోజు వచ్చిన వార పత్రిక చదువుకొంటూ తండ్రి మాటకు చిన్నగా నవ్వాడు....

"చూడు నాన్నా! నాకు పెండ్లి చేసుకునే వయస్సు వచ్చిందంటారా?" అన్నాడు.

"వయస్సేకాదు. అవకాశంకూడా వచ్చింది."

"అవకాశం అంటే (?)" పొడిగించాడు రామం తనకు తెలీకుండానే.

"కనీసపు అవసరాలు తీర్చుకొనే పాటి సామర్థ్యం, పెళ్ళిని నూరేళ్ళ మంటగా కాకుండా, పంటగా మలుచుకో గల వ్యక్తిత్వాన్ని అవకాశం అంటాం."

అప్పారావుగారు సరిగానే జవాబు చెప్పాననుకొన్నారు.

రాము పత్రిక మూసి గట్టిగా ఒక్కసారి ఊపిరి పీల్చి సాధ్యమయినంత నెమ్మదిగా అన్నాడు.

"అయితే నా భాగస్వామిని నేను ఎన్నుకోవడం పూర్తిఅయింది నాన్నా"

"ప్రేమించావా?" ఎలాగో అయిపోతూ అడిగారు అప్పారావుగారు.

"తప్పా (?)"

"మన వాళ్ళేనా?"

పత్రిక మీద బొమ్మను చూస్తూ అన్నాడు రామం.

"ప్రేమకు కులం, మతం, రాష్ట్రం దేశం ఇవేమీ ఉండవు నాన్నా!" ఇండియాలో పెండ్లికి ఇవ్వన్నీ కావాలి అని వాడుకు తెలుసు. ప్రేమకుబదులు "వాంఛకు" అన్నా "అందానికి" అన్నా అప్పారావుగారు నిజంగా చాలా సంతోషించే వారు.

"ప్రేమ ఉందంటావా రామూ?" ఇటువంటి ప్రశ్నయువకులకు ఎంత చొప్పరంటు ప్రశ్నలా కనిపిస్తుందో తెలిస్తే [illegible] అప్పారావుగారు కొడుకోని అడిగేవారు కారు. రాము ఇదికూడా తెలిసి అన్నట్లు [illegible].

"ఈ ప్రపంచాన్ని నడిపేది ప్రేమ. ఆ ప్రేమ లేకపోతే మనుషులు ఏనాడో మెషిన్‌లు అయిపోయేవారు [illegible]?" అన్నాడు రాము.

అప్పారావుగారు [illegible] సంభాషణ ఆపినట్లయితే [illegible] ప్రశాంతిగా ఉండేది. ఆయన ఉండబట్టలేక అడిగేరు.

"అంతటి విశాలమైన ప్రేమను ఏ ఒక్కరికో అంకితం చెయ్యటం ఏం తెలివి రామం?"

రాము కోపంగా చూసాడు. కిటికీ దగ్గరగా వెళ్తూ అన్నాడు.

"మనువు మనసు ఒకేచోట ఉండాలని ఆశించటం తెలివి తక్కువతనం

అవుతుందని మినోటనే వింటున్నాను"

"అయితే ఆ అమ్మాయి అంటే మనసు పడ్డావన్నమాట!"

రాము తండ్రికి ఎక్కడో చిక్కాడన్నది లీలగా బోధపడింది. తను సౌమ్యను ప్రేమించాడో లేదో తెలియదుగానీ సౌమ్యంటే వాళ్ళ మరిచే యిష్టం.

"ఎవరమ్మాయి?" అప్పారావుగారు ఆచోకీ అడిగారు.

"ప్లీడర్ రంగనాధంగారి అమ్మాయి. సౌమ్య."

తేలిగ్గా ఊపిరి పీల్చారు అప్పారావు గారు. ఏది ఎలా జరిగినా పరిస్థితులు. స్థితిగతులు తారుమారు అయ్యే ప్రమాదం తప్పింది.

"ఏం చదువుతోంది?"

"సెకెండ్ బి. ఎ" జవాబిచ్చాడు. రాము.

"బహుశా వాళ్ళు కూడా నీవు క్లాస్ తీసుకొంటావేమో అనుకొంటాను."

"ఊ...." ముభావంగా అన్నాడు రాము.

రామం తల్లి రావడంతో అప్పారావుగారు పేపర్లోకి, రామం పత్రికలోకి కళ్ళు దూర్చారు. తల్లి వెళ్ళిపోయిన తరువాత రామం తండ్రి మొహంలోకి చూసాడు. వాళ్ళిద్దరు తండ్రికొడుకులు అయినప్పటికి భావాల సరళాల్లో ఆంతరంగిక స్నేహితులు. తను చినిగిన బనియన్ వేసుకొన్నా కొడుకు టెర్రిలిన్ షర్ట్ వేసుకోవాలన్న వాత్సల్యం ప్రతి తండ్రికి ఉంటుంది. కాని తను ఏం తెలుసుకోవాలని తన వయస్సంతా వ్యర్థం చేసుకొన్నాడో అదే రామం చెయ్యబోతుంటే వారించటం తండ్రిగా తన బాధ్యత అనుకొన్నారు అప్పారావుగారు. ఆయనకు సంభాషణ ఎలా మొదలు పెట్టాలో బోధపడలేదు.

"రామం? నీ హృదయం సంగతి నీకు తెలుసా? నీ వేలాంటి వాడవో నీ వెరుగుదువా?" అన్నారు.

ఎంతో క్లిష్టమైన ప్రశ్న అనిపించింది రామానికి. తను ఎలాంటివాడు? ఏమో. చెప్పలేడు. "నన్ను గురించి నీ అభిప్రాయమేమిటి?" అని తన కొలీగ్ ఒకసారి తన్ను అడిగినట్లు గుర్తు. తనను గురించి తను తెలుసుకోవడమే అన్నిటికన్న జటిలమైన సమస్యలా అనిపించింది రామానికి ఆ నిముషాన. ఎలాగో అన్నాడు చివరికి

"మీ రెరుగుదురుగా!" అని

"చూడూ! ఈ రోజే కోదండ రామయ్యగారికి కబురు పంపుతాను మరో సంబంధం చూసుకోమని. కానీ అంతకు ముందు నీ అజ్ఞానాన్ని తెలుసుకోవడం ఎంతైనా అవసరం అనిపిస్తోంది నాకు."

కుమారుడ్ని మందలించటం బాధగానే ఉంది ఆయనకు. కానీ ఈ పరిస్థితి రావడానికి కారణం రామం అజ్ఞానం, అయినప్పటికి, దాన్ని దూరం

చేయాల్సిన బాధ్యత తనదే అను కొన్నారు ఆయన. రామం వాంకీల జుట్టు అతని మనసు లాగానే బిరుసెక్కింది. తండ్రి మొహంలోకి చూస్తూ అన్నాడు.

"విజ్ఞానాన్ని దేనితో కొలుస్తారు నాన్నా!"

"అనుభవాలతో"

"మరి అనుభవాలు ఎలా వస్తాయి?" లాజికల్‌గ అడిగాడు రామం.

"అనుభవిస్తే"

"నన్ను అనుభవించనీయండి!"

చటుక్కున అక్కడనుంచి లేచి పోబోయిన రామంని తండ్రి చూపులు చౌకాక్షప్పుకొని నిలిపివేసినట్లు అతన్ని కదలనీయ లేదు.

"అన్నీ అనుభవించి నా నిర్ణయానికే నిను చెప్పకుంటా ఒక నాటికి వస్తావ్.... ఎలా .... నీ అనుభవాలన్నీ పాత చింతకాయ పచ్చడిలా తయారావడం నాకే యిష్టం లేదు" అన్నారు అప్పారావుగారు.

"ఏమిటి?" రెట్టించాడు.

"నేను సౌమ్యను చేసుకొని సుఖపడటం మీకు యిష్టం లేదన్నమాట!"

"అదేంకాదు....కాని....సౌమ్యను చేసుకోందే సుఖపడను. అనే నీ బలహీనతను ఆమె మీద ప్రేమకు అంటగట్టకు!"

"ఏం?"

"నిజం చెప్పనా రామం?"

"చెప్పండి"

అప్పారావుగారు ఒక నిముషం రెస్ట్ తీసుకొన్నారు.

"నీ వసలు సౌమ్యను ప్రేమించటం లేదు. కోరుకొంటున్నావ్!"

ఇలాంటి మాటలు మాట్లాడుకోవటం ఇద్దరికీ చిరాగ్గానే ఉంది. కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్న రాము వాదనలో ఎవరికీను తీసిపోడు.

"ఏం? ప్రేమించిన వాళ్ళను కోరుకోవడం తప్పా?" అన్నాడు.

పెద్దగా నవ్వారు అప్పారావుగారు.

"వాంఛించిన తరువాతనే ప్రేమించాం అనుకోవడం జరుగుతుంది." మాట్లాడేది అప్పారావుగారు కాదు. ఆయన అనుభవాలు.

"చూడు నాన్నా రామం! నీ సుఖమే మేం కోరేది. నీవు ఆరు నెలలు సుఖపడి అరవై సంవత్సరాలు కష్టపడటం మా అభిమతం ఎన్నటికీ కాదు. కాని ఒకటి మాత్రం సత్యం. భార్య భర్తల మధ్య ఉండే అనురాగం నీ వనుకొనే ఆరు నెలల్లోగాని, ఆరు నిమిషాల్లోగాని సాధ్యపడదు."

"అంటే మీ ఉద్దేశ్యంలో ప్రేమ అనేదే లేదా?"

జీవితంలో ఎంతో పోగొట్టుకొన్నవారు అన్నట్లు అడిగాడు రామం కాని ఈ సంగతి అప్పారావుగారికి నిజానికి ఎంతో పోగొట్టుకొన్న తరువాతగాని తెలియలేదు.

అప్పారావుగారి కనుబొమ్మలు ముడిపడ్డాయి.

"ప్రేమ కథలు వ్రాసే మోడరన్ రచయిత (త్రి)లు వాటిని తెరపై కెక్కించే సినిమా ప్రొడ్యూసర్లు ఎప్పుడైనా నాకగుపిస్తే కాళ్ళు విరగ్గొట్టడదామన్న కోపం వస్తుంది. ఎందుకో తెలుసా రామం! వాళ్ళు చేస్తున్న ద్రోహం మనకు! మరి ఏ రాజకీయ పార్టీ చెయ్యటం లేదు."

ఆవేశంవల్ల ఆయన కండ్లు కొంచెం లావెక్కి ఎఱ్ఱబడ్డాయి.

"....పక్షులు ఆకాశంలో ఈదుతున్నాయి. చేపలు నీళ్ళల్లో ఎగురుతున్నాయి. అని చమత్కారంగా వ్రాసే ఈ రచయితలు, కవులు జీవితంలో అతిసహజమైన స్పందనకు ప్రేమ అనే నెక్లెస్ పెట్టి మనల్నం దర్నీ దగా చేసారు. అరువు తెచ్చుకొన్న ఆ భావాలతో అనుభవాలను వెక్కిరించగలగటం వాళ్ళ ధనాకాంక్ష, కీర్తి దాహమే కారణమంటాను."

ఆయన ఇంకా మాట్లాడబోయారు. రామం తల్లి రావడంతో ఆగిపోయారు.

"లేవండి! అబ్బాయి కాలేజీ వేళయింది."

భోజనానికి లేచారు తండ్రి కొడుకులు.

* * *

రాము బాగా నీరసించి పోయినట్లు కనిపించాడు పదిహేను రోజుల తరువాత అప్పారావుగారికి. ఆయనకు కుమారుడి బాధేమిటో బోధపడకుండా లేదు. అప్పారావుగారు ఆలోచనలో పడ్డారు కళ్ళు మూసుకొని.

తన తండ్రి ఎంత మంచివారు అయినా తన ప్రేమ విషయంలో మాత్రం అక్బరులాగా మారిపోయారని రామం అనుకొంటూ ఉండేవాడు. తను తలచుకొంటే సౌమ్యను పెళ్ళిచేసుకోవడం ఏమంత కష్టమైన పనికాదు. కాని తండ్రి ఎందుకింత పట్టుదలగా ఉన్నారు? ప్రేమమీద నాన్న నమ్మకాన్ని ఎవరు బలితీసుకొన్నారు? ప్రేమ ఉండొచ్చు .... లేకపోవచ్చు సౌమ్యంటే తనకెంతో యిష్టం.... ఆ కళ్ళు. ఆ పెదవులు, ఆ జడ, ఆ నవ్వు ఒహ్.... ఒకటేమిటి సౌమ్య శరీరంచేతే తన కంత యిష్టం. "సెక్స ఈజ్ నాట్ ఎవ్విరిథింగ్" అనే పద్ధతిలో నాన్న మాట్లాడుతున్నారు.... నిజమే కాదన్నదెవరు? అలా అని వాంఛకు స్థానమే లేదా జీవితంలో?

రాము దాదాపు పిచ్చెక్కి పోయాడీ విషయంలో.

ఒకరోజు రంగనాధంగారు. ఆయన భార్య రాజ్యలక్ష్మిగారు వచ్చారు.... ఉన్న కొద్ది సేపట్లో రంగనాధంగారు సౌమ్య పెళ్ళి విషయం తప్ప మిగతా విషయాలు మాట్లాడలేదు. రాజ్యలక్ష్మిగారు మాత్రం ఆ సంభాషణలో పాల్గోకుండా మౌనంగా వింటూ కూర్చున్నారు.

"ఏదో పిల్లలు వొకరినొకరు

ప్రేమించుకొన్నారు. పెళ్ళి చేసేద్దామనే నాకుంది. ఏమంటావ్ అప్పారావ్?" విషయాన్ని కదిలించారు రంగనాధంగారు.

"చూడు రంగనాధం! వాళ్ళిద్దరు ప్రేమించుకొన్నారు గనక పెళ్ళి చేసేద్దాం అని అనొద్దు. ఎందుకంటే పెళ్ళి చేసుకొని ప్రేమను కొరుక్కుతిని పదిరోజులకల్లా ఏమీ లేకుండా చేస్తారీ ఆధునికులు.... అసలీ ప్రేమ కౌగిలించుకొని కాలం గడపటానికి పనికొస్తుంది తప్ప మరే విధంగాను ఉపయోగకరమైంది కాదయ్యా!"

రంగనాధంగారు, అప్పారావుగారు మంచి స్నేహితులు. వారిద్దరు ఎంత క్లిష్టమైన అర్థాన్ని అయినా యిష్టమైన రీతిలో వాడుకొంటారు.

"ఏమైనా ఆడపెండ్లివారం ... అడగాలిగా?" అన్నారు నవ్వుతూ రంగనాధంగారు.

"హ...హ. హ... నన్నడిగేదేమిటి? ఇంకా కొన్నాళ్ళు పోతే మా వాడే మిమ్మల్ని అడిగేవాడు పిల్లనివ్వండి అని."....

హాలు దద్దరిల్లేటట్లు నవ్వారు రంగనాధంగారు... రాజ్యలక్ష్మిగారు, రామం తల్లి వాళ్ళకు కాఫీ కలుపుతూ అక్కడ నిలబడి ఉన్నారు. ఇదంతా కిటికిలోనుండి వింటూ ఆశ్చర్యపోవటం రామం వంతయింది.


• • •

మాఘ మాసంలో లగ్నాలు పెట్టుకున్నారు.... ఉన్నంతలో పెళ్ళి ఆడంబరంగానే జరిగిపోయింది.

సౌమ్యను పసి బిడ్డలాగానే చూసుకొన్నారు అప్పారావుగారు, రామం తల్లి. సౌమ్య ఎంతో అదృష్టవంతురాలని రంగనాధంగారు రాజ్యలక్ష్మిగారు ఎప్పుడూ ఇలాగు పొగడ్తలతో అంటుండేవారు.

శ్రావణమాసంలో ఏదో చదివింపులకోసం సాంప్రదాయంగా సతీసమేతంగా వచ్చారు అప్పారావుగారు రంగనాధంగారింటికి....రామం ఇంటి వద్దే ఉన్నాడు. ఈ సారి కోడలికి ఏదో లాకెట్ మెళ్లో పెట్టారు అత్తగారు ....

సాయంకాలం పూట సామాన్యంగా ప్రశాంతంగా ఉంటుంది ఎక్కడైనా.... రంగనాధంగారు, అప్పారావుగార్లు సరదాగా కబుర్లు చెప్పుకొంటున్నారు. అత్తగారు క్రొత్త కోడలి వింత వంటలు చూస్తూ వంటింట్లో ఉండిపోయింది. రాజ్యలక్ష్మిగారు కాఫీ తీసుకొచ్చి రంగనాధం ప్రక్కన నిలబడ్డారు. కాఫీ త్రాగి ముక్కుపొడి అందుకొన్నారు.... ఇంతలో ఎవరో స్నేహితుడు వస్తే, ఇప్పుడే వస్తానని చెప్పి రంగనాధంగారు బయటకు వెళ్ళిపోయారు. రాజ్యలక్ష్మిగారు వెనక్కి తిరిగి పిట్టగోడ కానుకొని ఎటో చూస్తుండిపోయారు. రాజ్యంతో మనసారా మాట్లాడి పాతిక సంవత్సరాలు



అయినా కూడా అప్పారావుగారికి ఆ స్మృతి మాత్రం ఇంకా పాతబడలేదు. ఆయన మనసు తన మెదడు బోట్ట్ పీకి తలుపులు తెరుచుకొని పాతికేళ్ళ వెనక్కి వెళ్ళిపోయింది.

• • •

అప్పారావు, రాజ్యం బి.ఎస్‌సి. చదివే రోజుల్లో క్లాస్‌మేట్సు. ఫ్రెండ్స్ దగ్గర గలగలా మాట్లాడే అప్పారావ్ లేడీస్ దగ్గర మూగవాడికి మల్లె ఎప్పుడు శ్రోతగానో, ప్రేక్షకుడుగానో ఉండిపోయేవాడు. ఎవరూ పరిచయం చెయ్యవలసిన అవసరం లేకుండానే రాజ్యం అప్పారావు అప్పుడప్పుడు హలో అంటే హలో అనుకొంటూ ఉండేవారు, ఎందుకంటే వాళ్ళిద్దరు ఒకే వీధి నుంచి రోజూ వస్తూ పోతుంటారు. క్లాస్‌లో ఏదైనా జోక్ విన్పిస్తే వాళ్ళిద్దరి కళ్ళు అయాచితంగా కలుసుకొని తళుక్కున మెరిసేవి. రాజ్యలక్ష్మి అందం పిచ్చెక్కించేవి. కాదు మత్తెక్కించేది. అప్పుడు మాత్రమే అప్పారావుకు వొళ్ళు వేడెక్కేది, ఆ మాట కొస్తే రాజ్యంను చూసినప్పుడల్లా చాలా మంది కాగిపోయారు.

ఆ రోజు అనుకోకుండా వర్షం వచ్చింది. కాలేజీ నుండి ఇంటికి రావడానికి రిక్షాలు కనిపించలేదు. వర్షం వచ్చినా రాకపోయినా రాజ్యం రోజూ తప్పనిసరిగా రిక్షాలోనే వెళ్తోంది దానికోసం ప్రత్యేకంగా తనకో రిక్షా మాట్లాడి పెట్టుకొంది. రాజ్యం రిక్షా

ఎక్కుతుంటే బిక్కు బిక్కు మంటూ చూసాడు అప్పారావ్.... ఆమె తో కలిసి ఈ వానలో దగ్గరగా కూర్చొని వెళ్తే ఎంత వెచ్చగా ఉంటుందో?.... రిక్షా కదిలింది. అప్పారావు నీరుగారి పోయాడు. ఉన్నట్టుండి వెనక్కి తిరిగి రాజ్యం అప్పారావును చేత్తో పిలిచింది. అటువైపే చూస్తున్న అప్పారావ్ బురద అని లేకుండా పుస్తకాలు నెత్తిన పెట్టుకొని రిక్షా దగ్గరకు పరుగెత్తాడు. నెత్తిన పుస్తకాలు అమాంతం లాక్కొని తన వొళ్ళో పెట్టుకొంటూ అంది.

"మీరు నడిచిరండి!"

ఉత్తరపోయాడు అప్పారావ్.... తొణకకుండా అన్నాడు.

"మరి పుస్తకాలో?"

"అవి నాతోటే వస్తాయి. సాయంత్రం వర్షం తగ్గాక మా ఇంటికి వచ్చి తీసికెళ్ళండి" అంది రాజ్యం. ఆమె చాలా అల్లరి పిల్లలా అనిపించింది ఆనిముషాన అప్పారావ్‌కి. అప్పారావ్ తన పుస్తకాలవైపు చూసాడు.... తన పుస్తకాల క్రింద.... ఆమె పుస్తకాలు (పెట్టింది).... అప్పారావ్ కళ్లు ఈర్ష్యతో మండిపోయినవి ఒక్కక్షణం....

"పుస్తకాలకేం ఫరవాలేదు.... మీరు వర్షంలో తడుస్తున్నారు...." అంది తిరిగి అదే చిలిపి స్వరంతో.

అప్పారావ్‌కు గొంతువరకు కోపం వచ్చింది తనను రిక్షాలోకి పిలవలేదని. రిక్షా కదిలింది అతని మీద దయ లేకుండా భూమి మీద అచ్చువేసు కొంటూ, అప్పటికే బాగా తడిసి పోయిన ఫ్రెండ్స్ దగ్గరకు వచ్చి చొక్కా విప్పి పిండుకొన్నాడు.... అందరు కిల, కిల, కిచ-కిచ నవ్వు నవ్వుకొంటూ పుస్తకాలు గుండెలమీద పెట్టుకొని మాట్లాడు కొంటున్నారు. వరండాలోని చెప్పులమట్టి శుభ్రంగా కడుక్కొని నీళ్ళు పోసుకొంటున్నట్టుంది. ఆదో కిష్కింధ .... వాళ్ళో వానరులు. పాపంశమించుగాక!!

ఆ మరునాడు సాయంకాలం నీటుగా ముస్తాబై వెళ్ళాడు అప్పారావ్.... ఇంట్లో రాజ్యం వాళ్ళ అమ్మ గారికి పరిచయం చేసింది.... రాజ్యం కాఫీపట్టుకొచ్చింది. చప్పరించాడు అప్పారావ్.

"ఎవరు చేసారీ కాఫీ?" నవ్వుతూ సరదాగా అన్నాడు ఏదో మాట్లాడాలి గనుక.

"బావుంటే నేను. బాగోలేకపోతే అమ్మ.... ఏం.... ఎలావుంది?

రాజ్యం పెదవులు బిగబెట్టుకొంది. అప్పారావ్ ఇరకాటంలో పడ్డాడు.

"అహా. ఏం లేదు. ఈకాఫీ అచ్చు నేను చేసుకొన్న కాఫీలాగే ఉంది. అందుకని ...." అన్నాడు ఇంకేం మాట్లాడాలో తెలీక.

రాజ్యం వాళ్ళఅమ్మ నవ్వి ప్రక్క

గదిలోంచి హాల్లోకి వెళ్ళిపోయింది. వాళ్ళిద్దరే అక్కడ మిగిలారు. రాజ్యం అప్పారావ్ కళ్ళల్లోకి విచిత్రంగా చూసింది. అప్పారావ్ మొహం ఆదోలా అయిపోయి కొంచెంగా వణికింది. రాజ్యం కళ్ళు మరల్చుకోలేదు. ఆ సంగతి అప్పారావుకు మళ్ళీ తను చూసినప్పుడు తెలిసింది. ఇతరుల చూపుల్లోని అర్థాలు తెలుసుకోవాలంటే ముందు తన భావాలకు తన నేత్రాలు ఎలా రంగులుమారి వెదల్పవుతాయో తెలుసుకోవాలి ఎవరైనా. వాళ్ళిద్దరి నయనాలు నిముషంలో సగంసేపు ఏవో సందేశాలు చెప్పుకొని కలివిడిగా ఆడుకొన్నవి. ఆమె ఎట్టిగా నవ్వి చూపులు విడదీసుకొని కాలి బొటన వేలువైపు సారించింది. అప్పారావ్ రాజ్యం పెదవులవైపు చూసాడు. ఎండాకాలపు ఆరంజ్ అధరాలు నన్ను త్రాగి నీ దప్పిక తీర్చుకోమంటున్నట్లున్నాయి. తను రాజ్యాన్ని ప్రేమించానను కొన్నాడు ఆ నిముషాన అప్పారావ్. అతనికి మధురమైన మైకం కమ్మింది.

బి. యస్. సి. రెండేండ్లు వాళ్ళిద్దరికి గడిచిపోలేదు. ఒకరి నొకరు కలుసుకోని రోజుగానీ, తలచుకోని క్షణంగానీ లేదు. అసలు వాళ్ళిద్దరు మాట్లాడుకోని విషయమే ఉండదు. పరీక్షలు అయిపోయినవి.

"సెకండ్ షో సినిమాకుపోదామా?" అన్నాడు ఒకరోజు అప్పారావ్.

"అమ్మో! ఎంత ధైర్యం మీకు? అమ్మ తంతుంది బాబు"! అంది

---

* మహిళామండలి సభ్యులందరికీ సెక్రటరీగారు విందు చేసారు. ఒకళ్ళకొకళ్ళు పోటీలు పడ్డట్టు విలువైన చీరలూ, వెలలేని నగలతో వచ్చారు. అందులో ఒకామె పెట్టుకొచ్చిన రవ్వలనెక్లెసు అందర్నీ ఆకర్షించింది. తన ఆధిక్యత అందరికీ చూపించాలనే ఆశతో ఆమె దాన్ని మెళ్ళోంచి తీసింది అది ఒకరి చేతుల్లోంచి ఇంకొకరి చేతుల్లోకి ఇలా అందరి దగ్గరకీ తిరిగింది. కాని ఆమె దగ్గరకు తిరిగి రాలా. ఎవరూ మా దగ్గరలేదంటే మాదగ్గరలేదన్నారు. అందరూ మర్యాదస్తులే, చివరికి సెక్రటరీగారికో ఉపాయం తట్టింది. "ఇదిగో ఈ వెండి పళ్ళెం ఈ టేబుల్ మీద పెడుతున్నా. ఒక నిమిషంసేపు లైట్లన్నీ తీసేస్తా. ఈ లోపల ఆ నెక్లెసు తీసినవారు అందులో పెట్టెయ్యండి" అంది.
ఆ నిమిషం అయినాక లైట్లు వేస్తే ఆ వెండి పళ్ళెంకూడా అక్కడలేదు.

రాకపోతే నేను తంతాను అందామను కాని అప్పారావ్

"మీ అమ్మగారు ఏరి?" అన్నాడు.

"గుడికి వెళ్ళింది"

మరి నీ వెళ్ళలేదేం?

"మీరొస్తారని." మరోసారి కళ్ళ ప్రయోగం చేసింది. ఇబ్బందిగా కదిలాడు అప్పారావ్.

పరీక్షాఫలితాలు తెలిసాయి. రాజ్యానికి గ్రూప్ పోయింది. అప్పారావ్ సెకెండ్ క్లాస్‌లో పాస్ అయ్యాడు. రాజ్యంలాంటి తెలివైన అమ్మాయి తప్పటం అప్పారావుకు ఆశ్చర్యం కలిగించినా రాజ్యంకేం పట్టనట్లు మామూలుగానే ఉంది. జూన్ మాసం రానే వచ్చింది. అన్నింటికీ అప్లికేషన్‌లు పెడుతున్నాడు అప్పారావు. పెద్దచదువులు చదవాలని తన తండ్రికి అతనొక్కడే సంతానం. అందువల్ల తన భవిష్యత్‌ను ఆటంకపరిచేలోటు వాళ్ళింట్లోలేదు.

ఒకరోజు అప్పారావు రాజ్యం ఇంటికి బయల్దేరాడు. వాళ్ళ అమ్మగారు ఎక్కడో వంటింట్లో ఉన్నట్లుంది. మెల్లగా మెట్లెక్కి గదిలోకి తొంగిచూశాడు అప్పారావు. ఏదో నవల చదువుకొంటున్న రాజ్యం చటుక్కున అన్నిదాచి నవ్వుతూ కళ్ళతో రమ్మని చేత్తో కుర్చీ చూపించింది. కుర్చీలో కూలబడ్డాడు అప్పారావు.

"రాజ్యం!"

ఏమిటన్నట్లు చూసింది. ఆమె కింకా నవలమైకం వదలనట్లు ఉంది.

మామిడి తోపుల పెదకాపు బంగార్రాజుగారు వెంకట్రాజుగారిమీద కేసు పెట్టాడు. మర్నాడు లాయరుగారితో

"ఓ బుట్ట మాంచి ఇమాంపసందులు పంపిద్దామేటండి జడ్జీకి" అన్నాడు.

"బాబ్బాబు! ఆ పని మాత్రం చేయకండి. ఆయన అసలే అనుమానం మనిషి. అది లంచం అనుకొని మీ కేసు మంటచేస్తాడు."

మర్నాటి ఉదయం లాయరు దగ్గరికెళ్ళిన బంగార్రాజుగారు "రాత్రే జడ్జీగారింటికి బుట్ట పంపించేసానండి" అన్నాడు

"కొంపదీశావయ్యా! ఇంక నీ కేసు గంగలో కలసినట్టే" అన్నాడు లాయరుగారు.

"నేనేం ఎర్రోణ్ణేటండీ! ఎంకట్రాజుగారి పేరుతో పంపించేసానండి."

"నేను యమ్. యస్ సి. చదవ టానికి ధార్వార్ వెళ్తున్నాను."

"ఎన్నేళ్ళు ?" అడిగింది రాజ్యం.

"రెండేండ్లు !"

ఆమె ఇంకేం మాట్లాడకుండా టేబుల్ మీద ఫ్లాస్కు తెరచి రెండు కప్పుల్లో కాఫీపోసి ఒకటి అతనికిచ్చి రెండోది తను తీసుకోబోయింది. రాజ్యం చేతులను మెల్లగా స్పృశించి. మృదువుగా నొక్కాడు అప్పారావు. ఆమె అభ్యంతరం చెప్పలేదు. పెద వులు తడిచేసుకొంది. కప్పులు ఖాళీ చేసి యిద్దరు కళ్ళల్లో మధువులు నింపు కొన్నారు.

'మీ అమ్మగారు ఉన్నారా ?" అడిగాడు.

"క్రింద ఏదో పనిమీద ఉన్నట్లుంది పిలవమంటారా ."

వద్దన్నట్లు తలూపి.

"ఇటురా !" అన్నాడు అప్పారావ్

"ఏమిటి" అంటు దగ్గరగా వచ్చింది.

అతని వెన్నెముక వీణలాగ అది రింది. ఆమె పెదవులు, బుగ్గలు, కండ్లు చెవులు మెడ సిగ్గుతో ఎర్రబడి బాగా కందిపోయినవి అతను చేసిన పనికి. అప్పారావ్ చప్పరించాడు సీరియస్‌గా.

"రెండేండ్లవరకు ఇలాగే ఉంటావా ?" అన్నాడు కాసేపాగి.

"తెలీదు" అంది కళ్ళు క్రిందకు దించి. ఎందుకంటే అవి సిగ్గుతో బాధతో ఎర్రబడి ఉన్నవి కాబట్టి.

"నేను వెళ్తోంటే నీకు బాధగా ఉంది కదూ ?"

"ఉహూ . లేదు చాలా సంతోషంగా ఉంది." తిక్కగా చూసింది రాజ్యం అప్పారావ్ వైపు.

అప్పారావ్ ఏం మాట్లాడలేదు. అతనికీ కోపం వచ్చింది.

"మీ రెప్పుడు వెళ్తారు' అంది రాజ్యం.

"మరి .

"ఏమిటి ?" ఉలెత్తి అడిగాడు అప్పారావ్.


రాజ్యం కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి. అతను మాట్లాడలేదు.

"నేను రెండురోజులలో వెళ్తున్నాను" అన్నాడు చివరికి.

రాజ్యం ఎవరో తరుముకువస్తున్నట్లు లోపలికి వెళ్ళింది. మోహం కడుక్కొని పౌడరు అద్దుకొన్నాకూడా తిరిగివచ్చిన ఆమె కళ్ళల్లో ఆ ఎర్ర జీర పోలేదు. ఆమె చేతిలో గులాబి డిజైన్ వేసిన తెల్లటి చేతి రుమాలు ఉంది.

"ఇదిగో నా ప్రెజెంటేషన్ !" చేయి చాపి నవ్వటానికి వ్యర్థ ప్రయత్నం చేసింది.

అతని చెయ్యి కించిత్ మాత్రం వణికింది. పెదవులు ఏడి ఆరిపోయి, ఒక గుటక తెలియకుండానే వేసాడు. కంఠం అస్పష్టంగా రుదమయింది.



"నేనేం ఇవ్వగలను ? ... నేనేం చెయ్యగలను !

సాలోచనగా కళ్ళు వెడల్పు చేయబోయిన రాజ్యం కంట్లోంచి అప్పటి కప్పుడు ఊరికిన ఒక వేడి కన్నీటి బొట్టు టప్పున ఉండలేక క్రిందకు రాలింది. విచలితమైనమనస్సుతో తొట్రుపడె చేతి వ్రేళ్ళతో రాజ్యం ఇచ్చిన కర్చీఫ్‌తో మొదటి సారిగా తడిసిన ఆమె చెంపల మీద వొత్తాడు. ఏ మాత్రం ఆలస్యం చెయ్యకుండా రాజ్యం అతని చేతిని గట్టిగా ఒక్కడే ఆదిమి పట్టుకుని అప్పారావ్ కళ్ళల్లోకి తన కళ్ళు పెట్టి తన హృదయం అంతా బట్టబయలు చేసింది. చిత్రకారుడు మనోజ్ఞమైన ఒకమనోహర దృశ్యాన్ని మనస్సులో ముద్రించుకోవాలని కళ్ళు వెడల్పుచేసి చూసినట్లు తొలినాటి ప్రేమను. యుగయుగాల విరహానికి సరిపడా ఒక్కసారి రాజ్యం పక్కన నవ్వింది. ఆ ఆశ్చర్యానికి ఎక్కువ సేపు భరించలేని అప్పారావ్ గట్టిగా రాజ్యంను తనలో ఇముడ్చుకున్నాడు.

అప్పారావ్‌కు ధార్వార్ వెళ్ళిన ఏడాది దాకా ఇంటికి రావటానికి వీలుకలుగలేదు. జ్యేష్ఠ మాసంలో తన పెళ్ళి రాజ్యలక్ష్మితో జరగబోతున్నట్లు "నీవు తప్పకుండా రావలసింది" అని తన చిన్ననాటి స్నేహితుడు రంగనాథం వ్రాసిన ఉత్తరం చదివి చేష్ట

[illegible] కట్టిన [illegible] అయిపోయాడు.

కళ్ళు మూసుకొని ఈ లోకాన్ని మరచిపోయిన అప్పారావుగారు రాజ్యలక్ష్మిగారి మెట్టెల చప్పుడుతో అయిష్టంగానే కళ్ళు తెరిచారు. ఆవిడ మరో కప్పు కాఫీ అందించారు. అది అచ్చు ఆరోజు మొదటిసారిగా వాళ్ళయింట్లో త్రాగిన కాఫీలాగే ఉంది. అప్పారావుగారు, రాజ్యలక్ష్మిగారలతోపాటు మసకచీకటి కూడా చోటు చేసుకొంది అక్కడ. మనిషికి ఆలోచన యిచ్చింది బహుశ వర్తమానాన్ని మింగటానికేమో? లైట్ వేసి చీకటి ఊపిరి తీసారు రాజ్యలక్ష్మిగారు. అప్పారావుగారు మెల్లగా నవ్వుకొన్నారు. ఈ అబద్ధపు ప్రపంచ వెలుగులో సత్యాన్ని చూడటం చేతగాకనే గౌతమ బుద్ధుడు [illegible] మహర్షులు కళ్ళు మూసుకొని ఏళ్ళ తరబడి ఆలోచించారు. వాళ్ళు తా వెలుగులో మూసుకొని చీకట్లో కళ్ళు తెరిచారు. ఆశ్చర్యమేమిటంటే వాళ్ళు చీకట్లో మాత్రమే సత్యాన్ని చూడగలిగారు.

"రాజ్యం!"

"ఊఁ"

"నవ్వుతున్నావా?"

ఆమె నవ్వింది.

"నేను నీకు అన్నయ్యనయినాను కదూ!

రాజ్య వెలుతురులో ఉంది. అబద్ధాన్ని నిజంచేస్తూ మౌనంగా ఉండి[illegible] గోడను రకరకాలుగా గిరుతున్నవి.... బహుశా ఆ గోడలో గతాన్ని గెలుకుతున్నదేమో?

"పాతిక సంవత్సరాల క్రిందట మనం కలుసుకొన్న చివరిరోజు ఇంకా నీకు జ్ఞాపకం ఉందా రాజ్యం?"

రాజ్యలక్ష్మిగారు కొద్దిగా చలించినట్లు, ఆవిడ బుగ్గల క్రింద లీలగా పడిన మడత లైట్ వెలుగులో చూడగలారు. ముసలితనం వయసుకేగానీ మనసుకు లేదన్నట్లు వారివైపు చూస్తూ అన్నారు రాజ్యలక్ష్మిగారు.

"మరచిపోతే ప్రేమను పోగొట్టుకొన్నదాన్నవుతానేమో?"

అప్పారావుగారు ఆగలేకపోయారు.

అంత విలువైందా ప్రేమ?

వాళ్ళ హృదయాలను పాతికేళ్ళ నుండి రాపిడిలేని కారణంగా దురదగా ఉంది, ఇబ్బందిగా కదిలారు రాజ్యలక్ష్మిగారు.

"నిరాశకున్న ఆర్ద్రత ఆశకుందా?


అప్పారావుగారికి అర్థం చేసుకొనటానికి కనీసం ఆరు నిముషాలు పట్టింది, ఆయన మౌనాన్ని భరించలేకో, లేక ఆలస్యాన్ని సహించలేకో తిరిగి ఆవిడే నోరు తెరిచారు.

"రామం సౌమ్యల వివాహాన్ని మీరు మనస్ఫూర్తిగానే అంగీకరించారా?" అప్పారావుగారు కళ్ళు మూసుకొని చీకట్లోకి పోయారు.

"వాళ్ళు మనలాగా ప్రేమ జీవులు కావటం నా కిష్టంలేక పోయింది. రాజ్యం!"

"అంటే?"

చూడు రాజ్యం! నీకు అనుభవం లోకి రానిదేంవాదు అర్ధంగాకుండా పోవడాని. సచ్చినిజాన్ని ఒప్పుకొంటానికి భయపడి నీవు చెప్పే నిరాశ మీద ఆధ్రిత ప్రలోభంతో సత్యాన్ని మరుగుపరచి అసత్యాన్ని గౌరవించటం నాకు చేతగాని పని ."



రాజ్యం నోరుతెరచి స్థాణువులా స్తంభం ఆనుకొని నిలబడిపోయింది. అప్పారావుగారు ఆవేశపడినప్పుడల్లా కొంచెం ఆయాసపడతారు . ఆయన కళ్ళు మూసుకొని మాట్లాడసాగారు.

"ప్రేమ అనేది ఒక వ్యసనం. ఆ వ్యసనం అలవాటుగా మారిపోయిం తరువాత అది ఇచ్చినంత నిషా, మత్తు మరే మగువ మధువు ఇవ్వలేవు. అందుకనే ప్రేమించకుండానే అధునిక ప్రేమికులు ప్రేమించామనుకొని మధువును గ్రోలి, సిగిరెట్లు తాగి కృత్రిమ నిషాను ఆపాదించుకొని ఆ బురదలో ఇరుక్కొని బయట పడలేని ఆబలహీనపు అలవాటుకు బానిసై, తన బలహీనతను ప్రేమించిన వ్యక్తి మీద గల ప్రేమకు అంటగట్టి విరహగీతాలు పాడుతారు.... ఇహ .... స్త్రీ ల విషయం తీసుకొంటే భారత దేశంలో స్త్రీ ప్రేమించటానికి పుట్టలేదు. వాళ్ళ జీవితమంతా ప్రేమించబడటమే దీనికి కారణం కావొచ్చు. బహుశః చాలా మంది ఒక్కమ్మాయిని ప్రేమించి ఆమె ఏ ఒక్కరిని ప్రేమించకుండా చేసిన పురుషుల బలహీనత, సంఘం చుప్పనాతి తనమే వాళ్ళ హృదయాల్లో ప్రేమలేకుండా చేసినవి ..."

అప్పారావుగారు కళ్ళు తెరచి రాజ్యలక్ష్మిగారి వైపు ఒకసారి పరికాయించి చూసారు. ఆవిడ కళ్ళొప్పగించి చూస్తూ ఉంది ... ఆయన మళ్ళీ కళ్ళు మూసుకొన్నారు

"రాజ్యం! యిష్టమైన వ్యక్తిని పొందకపోతే, పొందలేకపోతే మిగిలేది ప్రేమ. పొందితే మిగిలేది అనురాగం. ఈ రెండిటిమధ్య కామం అటూ - ఇటూ దోలికలా ఊగుతూ

ఉంటుంది. ప్రేయసీ ప్రియుల మధ్య, భార్యా భర్తల మధ్య ఈ వాసన తాలూకు అనుభూతి తప్పనిసరిగా ఉంటుంది. ఎటొచ్చీ ప్రేమ జీవులు ఈ అనుభూతిని కళ్ళల్లోను కలల్లోను అనుభవించి ప్రేమ .... ప్రేమ అని నీరసపు పాటలు పాడి పెండ్లితో ఆగిపోతారు. ఈ ప్రేమకున్న గొప్పతనం ఒక్కటే ఒక్కటి. అదేమిటంటే అది ఉన్నమనిషి మరేపని చేయలేడు ప్రేమించటం మినహాయించి. అందుకే కాలేజీల్లో ప్రేమ, ఆఫీసులో ప్రేమ, రోడ్డుమీద ప్రేమ, రైలు పెట్టెలో ప్రేమ, కూరగాయల మార్కెటులో ప్రేమ, గుళ్ళో ప్రేమ, గోదావరి పుష్కరాల్లో ప్రేమ, ప్రేమ.... ప్రేమ ప్రేమ....ఎక్కడ చూసినా ప్రేమ.

రచయితలకు మనవి

"జ్యోతి"కి రచనలు పంపేవారు అవి నిరాకరింపబడిన పక్షంలో వాటిని త్రిప్పి పంపగోరితే రచనతోపాటు తగినన్ని స్టాంపులను జతచేసి పంపించాలని మనవి. రచనతోపాటు కాక తరువాత స్టాంపులు పంపవద్దని, అట్టివారికి రచనలు త్రిప్పిపంపడం కష్టసాధ్యమని గుర్తించాలని మా జ్ఞప్తి.

వెన్నెముకలేని ఏ కుఱ్ఱవెధవను కదిలించినా "లవ్ ఈజ్ ఎటర్నల్" అంటాడు. రాజ్యం! ఇంతకుముందే నీకు చెప్పానుగా నా నిర్ణయం; సౌమ్యరాములు అలా ప్రేమ జీవితమై భ్రమ జీవితం గడపటం నా కిష్టం లేదని."

అప్పారావుగారు చెప్పదలచుకొన్నది ఇంకేమీ లేదన్నట్లు ఒక్కసారి రాజ్యంవైపు చూసి చుట్ట వెలిగించి గట్టిగా ఒక్కసారి పీల్చి పొగను గాలిలోకి వదిలారు. రాజ్యలక్ష్మిగారు తను నమ్మిన సిద్ధాంతాల ప్రాణాలు ప్రియుడి చేతులలో కదిలిపోతుంటే సహించలేక పోయారు.

"అంటే మీ ఉద్దేశ్యంలో ప్రేమంటే?"

"అదో మానసిక భ్రమ!"

అప్పటికే చాలా సేపటినుంచి వారు అక్కడ ఉన్నారు. లేచారు. అప్పారావుగారు రాజ్యలక్ష్మిగారివైపు అపేక్షగా చూస్తూ .... అదే సమయాన రాజ్యలక్ష్మిగారు ఆయన కళ్ళల్లోకి సరిగ్గా పాతిక సంవత్సరాల క్రిందట కడపటి రోజున చూసినట్లు ఆలోలా చూసి ఫక్కుమని నవ్వారు.

కొందరికి భ్రమే జీవితం .... మరి కొందరికి జీవితమే భ్రమ.



సీరియల్

రేపటి మనుష్యులు

శ్రీసుధా

(గతసంచిక తరువాయి)

ఇద్దరూ స్టేషన్‌కి వెళ్ళేసరికి దూరం నుంచి రైలు రావడం కన్పించింది.... యెక్కే మనుష్యుల్ని పరీక్షగా చూస్తున్నారు. అటూయిటూ తిరిగాక ...రైలు వచ్చి ఆగింది.... దిగేజనం. వెళ్ళేవాళ్ళు కలిసిపోయారు

"వాసేవ్ తులసీ" వెనకనుంచి లలితమ్మగారు పిలిచింది....

"మీరూ వచ్చేశారా, అమ్మా"

"యెందుకొచ్చారమ్మా స్టేషన్‌కి?" భుజంగరావుగారు అడిగారు.

జానకి అంది...."మా క్లాస్‌మేట్ వస్తానని వుత్తరం వ్రాసింది....అందుకని వచ్చాం ..తీరా చూస్తే ఆవిడగారు వచ్చినట్టులేదు...."

లలితమ్మగారు జానకి కొడుకుని యెత్తుకుని "యేంనాన్నా" అంటూ ముద్దుగారం ప్రారంభించింది....

తులసి తల్లి ముహంలోకి, శేషువైపూ యేదైనా నిశ్చయభావం లేక నిర్లిప్తత కోసం చూసింది

"పదండమ్మా యింటికి" ..అందరూ బయలుదేరారు.

"నాన్నా! నేను ఆఫీసుకి వెళ్ళొస్తాను ..నిన్న పని మిగిలిపోయింది" అంది యింటి మలుపుదగ్గర.

"సరే"....

జానకి వాళ్ళతో వెళ్ళక తప్పలేదు. వెళుతూ మాత్రం తులసివైపు గుర్తుగా యేదో చెయ్యమన్నట్టుగా చూపింది....

అందరూ దూరంగా వెళ్ళినతర్వాత తులసి ఆఫీసుకు కాకుండా కావేరి యింటివైపు తొందరగా నడవడం మొదలు పెట్టింది ...

యెడారిలో బ్రతికిన వంటరిమనిషి ప్రజల మధ్యకు వచ్చిన తరువాత యెంత ఆనంద పడతాడో అంతగానూ ఆనందించింది తులసి-దక్షిణామూర్తి గారి పక్కన.

సత్యప్రసాద్‌ని చూసి....

"కావేరి .." అని ఆగిపోయింది, గుర్తుకువచ్చి....

"లోపల వుందమ్మా" అన్నాడు, ఆయన.

సత్యప్రసాద్‌మాత్రం తులసివైపు చూడలేదు ...దక్షిణామూర్తిగారు "తులసీ' అని పిలిచాడు... తులసి వెనక్కి తిరిగింది, వెడుతున్నది ఆగి...

"యితనెవరో తెలుసామ్మా"

"వూ" అంటూ తలవూపింది.

"కైలాసరావుకు వో అన్నయ్యగా యెరుగుదువుగాని, అతని అన్నగారే నాకు అల్లుడని నీకెలా తెలుసు, తులసీ" అన్నాడు ఆశ్చర్యంగానూ, ఆ పైన నవ్వేస్తూ.

తులసిలో విద్యుత్ ప్రవహించింది. మెదడులో ఆలోచించే నరాలన్నీ బావురుమన్నాయి ..కళ్ళు చూడగల, దతు ధర్మాన్ని మర్చిపోయాయి రక్తనాళాల్లో ప్రవహించేరక్తం ఆగిపోయి. కన్నీటినీ, విషాదాన్నీ చవర్చాయి నిలువలేక ప్రయత్నంగా లోపలకు వెళ్ళింది తులసి.

వంటింట్లో పీట కూర్చున్న కావేరిని చూడగా సి కుప్పలా కూలిపోయి బాష కావేరి అంతకుమించి దు

దక్షిణామూర్తిగారు లోపలకువచ్చి, ఆ దృశ్యాన్ని చూసి, తననితనే నమ్మలేక ప్రశ్నించీ, ఆ జవాబుతననివేధిస్తే ఆ ఆవేదన అల్లుడితో పంచుకుని, ఆలోచనలన్నీ సానుభూతి పరమయితే దైవాన్ని తోడుచేసుకుని, 'యిద్దరి ఆడపిల్లల తలలూ నిమురుతూ వుండిపోయాడు.

• • •

29

తనని జీవితం యిన్ని రకాలుగా పరిహసిస్తోందన్నందుకు విచారం కలిగినా, ఆ తరువాత తనకు తనే వో దార్చుకుని వూరుకుంది, తులసి.

చంటి పిల్లలు కోరిన వస్తువు యివ్వకుండా వాళ్ళని చాలా సేపు యేడిపించవచ్చు. కాని యేడుపనేది వాళ్ళలో యెప్పుడయితే అంతమయ్యిందో, అప్పుడే ఆ పిల్లలకు వస్తువు మీద మమత లేదని తెల్సుకోవాలి. వారికి మనసు రెండు రకాలుగా హెచ్చరించి పాఠాలు నేర్పుతుంది. మొదటిది, "యేడ్చికూడా దాన్నినువ్వు సంపాదించుకోలేక పోయావు కాబట్టి ఆ వస్తువు నీ స్వంతంకాదు. 'రెండు'

నువ్వు యేడ్పు మానివేశావు కనుక ఆ వస్తువుతో నీ అవసరం తీరిపోయి నట్టే గుర్తు."

కానీ, మెదడు రెండు రకాలుగా పాఠాలు నేర్పినా, తద్వారా వారి శరీరంలోపల వస్తువుపట్ల చిన్నతనం నుంచీ, విరక్తిభావం కలగకుండా పోదు. పైగా ఆ భావం పెచ్చు పెరిగి పూరుకుంటుంది.

సాధారణంగా యీ లెఖ్ఖలోనే మనుషుల్లో పరివర్తన కల్గినా, అదే వయసు



వాళ్ళలో అయితే, విరక్తిభావం మరింత యెక్కువగా మెదడుని జయిస్తుంది....

తులసికి సత్యప్రసాద్ పరాయి వాడు అన్పించాడు. పైగా అతను తన స్నేహితురాలు కావేరి భర్త. కావేరి ఆనందంలో తనుకూడా స్వరం కలప వలసిన ఘడియలుకూడా అవే ...

యిలా రకరకాలుగా, ద్వైదీభావాల సంక్రమంలా, తులసికి వెలుగనిపించే చీకటీ, చీకటిని చీల్చుకుని వెలుగూ తికమకపెడ్తూంటే తన బ్రతుకుమీద అసహ్యం కల్గింది . తన ఆశలు పెనుక్రమంలో యే విధంగా తలక్రిందు లవుతూ వచ్చి బంధించి దీ గుర్తొచ్చింది. విరక్తి ఒక్కటే తనపాలిట వరంలా మిగిలింది..

యెటు చూసినా సమస్యలు, సమస్యలు విప్పుకోబోతే పరిహసించే పరిస్థితులు; పరిస్థితుల్ని యెదుర్కొంటే చవుకుగా, విషసంకల్పమైన ఫలితాలు

అప్పటికే కావేరి రకరకాలుగా వోదార్చింది.... తులసి తేరుకుంటూ అంది....

"యేంలేదే బాధపడ్డం మానివేద్దామనుకుంటున్నాను — యీ రోజుతో."

"అది నువ్వు సాధించి మాకు ప్రయోజనం యేమిటి?? నువ్వు యేదో విధంగా సుఖపడ్డం చూడ గల్గితే నాకు ఆనందం "అంది తులసి మొహంలోకి సూటిగా చూస్తూ, కావేరి...

లలితమ్మగారు తలపట్టుకుని వాకిట్లో కూర్చుంది. తులసి బెడ్డింగ్ కట్టుకుంటోంది...

"నా మాట వినకుండా యెందుకే యీ ప్రయాణం "

"నువ్వూరుకో, వెళ్ళరానీ" అన్నాడు భుజంగరావు గారు. తులసి తన ముందు చెప్పుకున్న ఆవేదన విని ఆమె కన్నీరుదాచుకుందో లేక కన్నీరు ఆ అమ్మాయి కంటిలోనే యింకిపోయిందో తెలియక ఆందోళన పడ్డాడు. తండ్రిగా కూతురి భవిష్యత్ గురించి యెటూ నిర్ణయం చెయ్యలేకపోయాడు. కన్నందుకు ప్రతిగా తులసికి యేమీ యివ్వలేకపోయాడు నిజానికి తనని తులసి యేదీ కావాలని అడగలేదు అన్నిటికీ తలొంచే నడిచింది. తన చేతకానితనాన్ని, వుద్యోగంచేసి కప్పి పుచ్చిందికూడా. అటువంటి మెత్తని మనసుని చూసి తనెంతో ఆనంద పడ్డాడు తను చెయ్యలేక పోయినా, భగవంతుడైనా మేలు చేస్తాడని ఆశ పడ్డాడు .

పెళ్ళి చెయ్యాలని అనుకోవడం దగ్గరే ఆగిపోయిన తనూ _ తన వివాహం గురించి యెవరికీ అడ్డుతగలకూడదనుకున్న కూతురూ యిలా వాకేసారి వోడిపోయారు,

ఆయన అన్నాడు. "వాడితో నీవి సంబంధం వప్పుకుంటే నిన్నూ వాళ్ళింటిదాన్ని చేసి నా బాధ్యత పూర్తి చేసుకోవాలనుకున్నానమ్మా"

తులసి నవ్వింది. అంతలోనే గంభీరత అయ్యింది. "అలా చెయ్యద్దు నాన్నా" అంది.

"మరేం చెయ్యమంటావు తులసీ"

తులసి నిట్టూర్చి అంది. "అది కాదు నాన్నా. శేషుకీ సంబంధం చెయ్యద్దు" అంటూ చెప్పి "వాడు నాకోసం యిలా త్యాగం చెయ్యడం యెవరికి మంచి అంటారు. చెప్పండి నాన్నా? యిప్పటికి ఆడదాన్నయి మీకు సమస్యనయ్యాను. తిరిగి అక్కయ్యగా వాడి బ్రతుకును అయిష్టతవైపు మళ్ళిస్తే అది నాకు మంచిదా?"

ఆయనేం మాట్లాడలేకపోయాడు. తనకు కావల్సింది నిజానిజాలు కాదు. వ్యాఖ్యానం కాదు. తనే తనకు సమస్యగా కాక - బిడ్డలుకూడా సమస్యల్నే ఎదుర్కొంటూ పెరిగి పెద్దవాళ్ళవడంతో వాళ్ళ అనుభవాలకూ, తనకు తగిలిన గత గాయాలకూ ఉక్కిరి బిక్కిరి అయ్యాడు. చీకటిలో నుంచుని, పది మందిని చీకటిలోంచి తప్పించగలశక్తి తనకు లేదని నిర్ధారణ చేసుకున్నాడు. ఆ నిర్ధారణ తీవ్రతరమయ్యిందే కావచ్చు. ఆత్మని చిత్తు చెయ్యొచ్చు. స్వయానికి నరక సాదృశ్యం అవచ్చు. కానీ అది స్వంతానికే పరిమితం, కావడంతో తనే ఆ అనుభవాన్ని భరించాలనుకున్నాడు. కన్నవారిని భాగస్వాములుగా, వారసులుగా ఆ అనుభవాన్ని అందుకోమని అడగదల్చుకోలేదు. అదే ఆయన ఆఖరి నిర్ణయం.

"రెండు నెలలు అక్కడ పనిచేస్తే తిరిగి యిక్కడకు ట్రాన్స్‌ఫర్ చేయించుకోవచ్చు, నిజం అమ్మా" అంది తులసి తల్లికి ధైర్యం చెబుతూ.

"అవునండీ, మీరు భయపడుతున్నారంతే. మా రాధ యిప్పుడు విజయనగరంలోనే వుంటోంది. మన తులసి కూడా దాని దగ్గరే వుంటుంది, అవునా తులసీ" అంది;

జానకి అంది "తులసిని క్షేమంగా వెళ్ళిరమ్మని దీవించండి"

లలితమ్మగారు కళ్ళనీరు పెట్టుకుంటూనే దీవించింది కూతుర్ని.

తులసిని రైలు యెక్కించడానికి కైలాసరావు, జానకీ, సత్యప్రసాద్, కావేరీ, శేషూ వెళ్ళారు - స్టేషన్‌కి.

తులసి అందరివైపూ చూస్తోంది. అందరూ గతంలోంచి వర్తమానంగుండా భవిష్యత్‌లో కన్పిస్తున్నారు - ఒక్క శేషు తప్పించి.

"తులసీ వుత్తరాలు వ్రాస్తూండు సుమా" అంది జానకి.

తులసి సమాధానంగా చిన్నగా నవ్వింది.

కావేరి బరువుగా 'తులసీ' అంది. తులసిచెయ్యి తన చేతిలోకి తీసుకుంటూ.

సత్యప్రసాద్ నిమ్మదిగా అన్నాడు "నా మూలంగా మీ మనసు కష్టపెట్టాను. క్షమించండి."

"అదేంలేదండీ. నేనంతా మర్చిపోయాను."

తులసికి శేషుని యే విధంగా మాట్లాడించాలో తెలియలేదు. శేషూ అదేవిధంగా వున్నాడు.

"వెళతానురా" అంది.

"ఆ" అన్నాడు శేషు.

రైలు కదుల్తూంటే తులసి చెయ్యి వూపుతూ గుమ్మంవగ్గరే నుంచుంది. ప్లాట్ ఫారమ్ మీద మనుష్యులు దూర మయిపోతున్నారు. చటుక్కున రెండు కళ్ళల్లోనూ కన్నీటి చుక్కలు తిరి గాయి. గుండె గతినెవరో తప్పించి నట్టు కలుక్కుమంది. మెదడులో వినీ విన్పించని హోరు పుట్టుకురాసాగింది. తులసి భారంగా కూర్చుంది.

• • •

యింటికి వచ్చేసరికి లలితమ్మగారు శేషుకు యెదురొచ్చి అంది.

"నీకు హైదరాబాద్‌లో వుద్యోగం వచ్చిందిరా"

శేషు గబగబా పోస్టింగ్ ఆర్డర్స్ చూసుకున్నాడు. "నాన్నగారు చూశా రామ్మా" అన్నాడు.

"ఆ!"

"రేపు మంచిదేమో బయలుదేరి వెడతావేమిటి" అన్నాడు భుజంగరావు గారువచ్చి.

శేషు తలూపాడు.

"హైదరాబాద్‌లో రాజశేఖరంగారు వున్నారు" తండ్రి ప్రశ్న శేషు వూహించలేదు. అందుకే భయంగా చూశాడు.

"ఆయన్ని కల్సుకో. లేకపోతే బాగుండదు. రెండేళ్ళు వాళ్ళింట్లోవుండి మర్చిపోయావనుకుంటారు"

శేషుకు ముచ్చెమటలు పోశాయి. తండ్రి మాటలు ఆ సాయంకాలం కైలాసరావుతోకూడా చెప్పాడు. కైలాసరావు నవ్వుతూ అన్నాడు.

"నీకు పసితనం పోలేదోయ్. నీ దెందుకు గిల్టీకాన్షస్ అవుతుంది. అయినా నీకు కావల్సిన ఆనందాన్ని సంపాదించుకోలేని వాడివి యితరులకేం ఆనందాన్నిస్తావో నాకర్థం కాదు."

శేషు ఆలోచించుకుంటూనే వున్నాడు.

• • •

30

రైల్లో కూర్చుని మనసంతా ఆనంద విషాదాల మిశ్రమంలో రంగులు మారుతూంటే శేషు - గతం చూపించే చిత్రాలను చూస్తున్నాడు. వోవక్క పొందబోయే వాటిపట్ల పెల్లుబికే మమత మరో పెడ అంమకు అడ్డుగా నిలుస్తున్న సమస్యలూ, వాటి సమన్వయ స్వరూపాలూ కదుల్తున్నాయి.

"బావా"

ఆ మాటలతో ప్రపంచంలోపడి, కళ్ళు తెరిస్తే నుదిటిమీద నరాలు ఆశ్చర్యంతో నాట్యంచేశాయి. అంతకు మించి మనస్సు కలుక్కుమంది.

"నువ్వా దుర్గా"

"నేనే? అలా ఆశ్చర్యపోతున్నావేమిటి? యెక్కడికిట ప్రయాణం?" అంది.

"హైదరాబాద్ వెళుతున్నాను. నువ్వెక్కడికి?"

"భాగ్యనగరం" అంది నవ్వుతూ,

"వో" అన్నాడు నొచ్చుకుంటూ... ఆమె వైపు చూశాడు.... తెలిసిన

---

* "మనబ్బాయి అచ్చం నా తెలివితేటలు అందిపుచ్చుకున్నాడు" సగర్వంగా ఓ తండ్రి.

"అయ్యుండొచ్చండి. నా తెలివి తేటలు ఇంకా నా దగ్గరే ఉన్నాయిగా" వింపాదిగా ఓ భార్య.

అమ్మాయిని పెళ్ళి అయ్యిందనే ముద్రతో బంధించిన అలంకారాలూ వాటి గుర్తులూ కన్పించాయి. మెడ చుట్టూ వల్లపూసల దండ, బంగారు గొలుసు మధ్య పసుపు మెరుపు మాయని పుస్తెలతాడు ... కాలివేళ్ళకు మట్లు యెడమ చేయి చిటికిన వ్రేలికి యెర్ర రాతి వుంగరం. మణికట్టుమీద నిద్రపోతున్న బంగారు గాజులు. మనిషి కొంచెం బలిసినా అది అస్వస్థత తరువాత శరీర పరిణామంలా అన్పిస్తోంది. కళ్ళల్లో మరింత నలుపయిన గుడ్డుచుట్టూ కొత్త తెలుపుమీద నిద్రలేమితో యేర్పడ్డ యెర్రరేఖలు. తెలియని మాటల్ని కప్పిపుచ్చాలనే కాటుక రేఖలు రెప్పలమీద కండ కొత్తగా అతికినట్టు అలవాటు లేక పదే పదే వాలిపోతున్న రెప్పలు. ప్రయత్నించి తలుపులు తెరుస్తోన్నట్టుగా దుర్గ మొహం పైకెత్తి రెప్పలను లేవదీయడం జరుగుతోంది. ముక్కుపొడికలోని తెల్లరాయి, లైటు వెలుగులో ఆమె అటూ యిటూ తిరిగినప్పుడల్లా అందరిమీదా కాంతిని నింపుతోంది.

"నాకు పెళ్ళి అయిన విషయం మర్చిపోయినందుకు; నేనేం అనుకోనులే బావా."

"నేను రాలేకపోయాను దుర్గా."

"అదేమిటి, మానెయ్యడమే మంచిదయిందని యెందుకనుకోవు," నవ్వింది

ఆమె నవ్వడం చూసి అన్నాడు. "నేను రానని నీకు ఖచ్చితంగా తెలుసా? అలాఅయితే నే రావడం నీకు యిష్టంలేదన్నమాట. పైగా మంచి యేమిటి" ఆమె మంచి అనడంలో ఆమాట యిద్దరిలో యెవరిని వుద్దేశించి అందో తెలియక.

"ఏ విధంగా నువ్వు రావని నాకు తెలుసు. వచ్చినట్లయితె నువ్వు చెప్పిన అయిష్టం మాత్రం కలగదు యిష్టం పుడుతుంది. ఆపైన గొడవ రేగేదేమో, యెవరికి తెలుసు."

అతను దెబ్బతిన్నట్టయ్యాడు. దుర్గ తనని తిరిగి యెక్కడికో తీసుకువెళ్ళి గతం చూపి, కళ్ళకు గంతలు కట్టి తిప్పుతుందని భయంతో.

"యింతవరకూ నిన్ను బాధపెట్టింది చాలు, దుర్గా."

"నువ్వు నన్ను బాధ పెట్టావా, యెవరన్నారు?"

"నేనేం చెప్పలేను దుర్గా. నీముందు నే నెప్పుడూ ఓడిపోతాను ఆడదాని నయినా నీకు ధైర్యం చొరవా రెండూ వున్నాయి నాకవేమీలేవు, నువ్వంటే భయం కూడానూ."

"యేం చేసుకోను. ఆధైర్యం చొరవా తగలేసుకోనా నేనూ అందరిలాగే పుట్టివుంటే బాగుండుననుకుంటున్నాను. యిక నేనంటే నువ్వేకాదు చాలామంది భయపడ్డారు. అమ్మా, అన్నయ్యా పెళ్ళిచెయ్యలేమేమోనని; వదిన నా మూలంగా తన ప్రాణం యెక్కడ

పోతుందోనని. నువ్వు నీ జీవితానికి అడ్డొస్తాననుకున్నావు. నువ్వు ప్రేమించకపోబట్టి నీకు నేను నచ్చనిమూలంగా కదా నేనంటే భయం. నిన్ను స్వంతం చేసుకుంటానేమోనని ఆఖరికి తులసీ కంగారు పడింది. యిందులో యేది నిజమయ్యింది చెప్పు. చూసుకుంటే తుదిగా నేనే అందరికీ భయపడ్డానేమో అన్పిస్తూవుంటుంది."

"దుర్గా నువ్వన్నది నిజం. వొప్పుకుంటున్నాను, నాకు తెలియకుండానే నీకు ఆశలు కల్పించాను.. కానీ" యెలా చెప్పాలో తెలియలేదు. మనసు పడి వోడిపోయిన మగువ ముందు. మనసుపడిన స్త్రీ గురించి తెరలన్నీ తొలిగించుకుని మాట్లాడాలనుకున్నా కుదరలేదు.

"నాకు తెలుసు శేషూ. నీ తప్పు అనడంలేదు. అలాగే నన్నెవరూ అర్థం చేసుకోరన్నదే నాకు తేలింది."

"దుర్గా "

"యేం బావా?"

"నిన్ను అర్థంచేసుకున్నాను దుర్గా. అంతకుమించి నీ మీద జాలి కూడా కల్గుతోదంటే నమ్ముతావా."

దుర్గ శేషు కళ్ళల్లోకి చూసింది. కావల్సింది యేదో కన్పించినట్టు, సంతృప్తితో పెదాలు కదులాడుతూంటే,

"పోనీలే బావా, నువ్వే నా అన్నావు. నువ్వు యేది మాట్లాడినా అబద్ధం మాత్రం చెప్పవు, అది నాకు తెలుసు. పదిమంది పెదవులమీదనుంచి వచ్చే వొట్టి మాటలకంటే వొక్క మనిషి యిచ్చే చిన్న సానుభూతి చాలు."

శేషుకు ఆ నిముషాన తను యెప్పుడూ చూడని, చూడగలనని వూహించని దుర్గ కన్పించింది. ఆ రోజున రైలుకోసం, గాలికి యెగిరిన కాగితంలా, గులాబీరేకులా, దూసుకు వెళ్ళిన దుర్గ, భగవంతుణ్ణి తిట్టిన దుర్గ యీరోజు తనముందు విజ్ఞానాన్ని దాచుకున్న మహాగ్రంథంలా, సౌరభాన్ని వెదజల్లే చిటారు కొమ్మను పూసిన పుష్పంలా, మార్పులు చెంది కనబడుతోంది అనుకున్నాడు.

"మీ ఆయన యెలా వుంటారు."

"యెందుకవన్నీ గుర్తు చేస్తావిప్పుడు."

"అదిగో మళ్ళీనువ్వు బాధపడుతున్నావు." హెచ్చరిస్తూ అన్నాడు.

"చూస్తే భయపడతావు. లేచి

---

* చాలా కాలానికొచ్చిన తాతయ్య: "ఈ అమ్మాయేనేవిట్రా నీ ఉద్యోగం చేసే భార్య."

"నాకున్నదొక్కటే భార్య తాతయ్యా."

పోకుండా, దుర్బుద్ధి లేకుండా కాపురం చేశానంటే, చేస్తానంటే నమ్మలేవు."

"ఛా ఛా నువ్వు మరీ దుర్గా" అన్నాడు నవ్వుతూ.

"పోనీ మా యింటికి రా, చూదువు గాని."

"అయితే యెందుకు పెళ్ళి చేసుకున్నావు. అలాంటి ఆయన్ని."

"చేసుకోవాలి గాబట్టి."

"మరి యీబాధ" చటుక్కున అనేశాడు. దుర్గ గ్రహించినట్టు నవ్వేసి "యిది బాధకాదు బావా. దుర్గలో నీకు కన్పించని రంగులంటూ వుండకూడదని చెప్తున్నాను."

శేషు నవ్వుతూనే అన్నాడు. "నీ రంగులన్నీ నాకు చూపించావు. అందరికీ చూపిస్తే ప్రమాదం."

"నువ్వూ అదే నేర్పుతున్నావా. నాకు."

శేషు జవాబిచ్చేలోపునే "పోనివ్వు గాని నాకు దాహంగా వుంది" అంటూ ఆవలించింది. శేషు ఫ్లాస్కులో కాఫీ కప్పులో పోసి యిచ్చాడు. దుర్గ తాగి "అమ్మయ్యా" అని "అది సరేగాని సరాసరి ప్రయాణం రాజు దగ్గరకేనా" అంది శేషు తొట్రుపాటు పడలేదు. దుర్గ గ్రహించినదంటూ వుంటుందనే అనుమానం అతనిలో లేదు.

"యేం చెప్పమంటావు నాగురించి" అన్నాడు.

"అదేమిటి నే చెప్పలేదేమిటి. చెప్పు చూద్దాం. మళ్ళీ యిప్పట్లో కల్సుకోం కూడాను."

శేషు అంతా చెప్పాడు. దుర్గ వూకొడుతూ గెడ్డంకింద చెయ్యి పెట్టుకుని వింటోంది.

"యిప్పుడు చెప్పు. మా బ్రతుకులిలా వున్నాయి ... తులసి జీవితం అలా వుంది ..."

దుర్గ గంభీరంగా నవ్వి అంది. "యేం చెప్పమంటావు. జ్యోతిష్కులు గతం చెప్పి, నాయకులు భవిష్యత్ చూపించీ సాధారణంగా ప్రజల మనసుల్లో చోటు పెద్దది చేసుకుంటారు.

నేనా రెండు తెగలకూ చెందిందాన్ని కాదు. అందుకే బావా, చెయ్యగలిగింది చేసేయ్. మరో జన్మలూ, పుట్టుకలూ వుంటే వుంటాయి. లేకపోతేలేదు. ముందు ఈ జన్మలో సుఖపడ్డంకోసం ప్రయత్నంచెయ్యడం మనిషికర్తవ్యం. ఆ సుఖం తర్వాతే మిగిలినవన్నీకూడా. సుఖంలోంచే విచారం, విజ్ఞానం. ఆఖరికి తత్వం అన్నీ పుడతాయనుకుంటాను, నేను . ." అంటూనే ఆవలిస్తూ "నిద్రవస్తోంది బావా"

"అయితే పడుకో .. అప్పుడే మూడు దాటింది కూడా"

"పడుకుంటే తిరిగి నిద్రరాదు, అదే గమ్మత్" అంటూ పదాలు వున్న నీలం దుప్పటీ గుండెలవరకూ లాక్కుని, కాళ్ళవైపున పాదాలతో నొక్కిపెట్టి వత్తిగిలి పడుకుంది. మెడదంతా ఖాళీచేసుకున్న మూలంగా దుర్గపైన వెలిగే దీపాన్ని చూస్తోంది. శేషు కన్పించని దానికోసం అన్నట్టు శూన్యంలోకి చూస్తున్నాడు. మాటలతో మెదడు అలిసిపోయింది. గుండెల్లో ఆప్యాయత కురిసిపాట్లు పడుతోంది. కళ్ళకు కన్పించేవి పాతవే అయినా కొత్తగా వుంది. శబ్దాలు వింతగా ప్రయాణం చేస్తున్నాయి. చుట్టూ మనుష్యుల రూపాలు ముద్దగా మారిపోతున్నాయి. శరీరం లోపల అవయవాలు, వేటికవి పనిమాని కూర్చున్నట్టు: వూపిరి తీసుకుంటున్న శబ్దపు లెక్కలు మొదలయి మధ్యలో లెక్కకందక తప్పిపోవడం. అన్నీ కలిసి గిర్రున తిరుగుతాయి చక్రాల్లా ... అప్పుడే నిద్రవచ్చి మాయ చేస్తుంది మనిషిని.

• • •

తెల్లవారింది, పదిగంటల ప్రాంతానికి నాంపల్లి చేరుకుంది రైలు. స్టేషన్ని దూరం నుంచి చూస్తూ దుర్గ అంది.

"అప్పుడప్పుడు కన్పిస్తూ వుండు బావా"

"యిక్కడే వుంటాగా .... తప్పకుండా వస్తాను"

భద్రంగారు పంపిన ప్యూన్ వచ్చి సామానంతా ప్లాట్ ఫారం మీద దింపాడు.

యిద్దరూ నిశ్శబ్దంగానే నడిచి స్టేషన్ బయటకు వెళ్ళారు. ప్యూన్ రిక్షా కుదిర్చి దుర్గకోసం అన్నట్టు చేతులు కట్టుకుని నిలబడ్డాడు.

"మరి వెళ్ళిరానా"

"మంచిది దుర్గా"

దుర్గ రిక్షాలో కూర్చుని వెళ్ళిపోతూ చెయ్యి వూపుతూంటే కనపడేంతవరకూ దుర్గనిచూసి, ఆ తరువాత తన చుట్టూ చూసుకున్నాడు శేషు. అంతకుముందు తనతో ప్రయాణం చేసిన వెలుగు దూరంగా వెళ్ళినట్టు అన్పించింది. ఆ తరువాతే అతనికి గుర్తొచ్చింది ఎ. జి. ఆఫీసు, రాజలక్ష్మి, రాజశేఖరంగారూనూ.

నాలుగుబాటల కూడలిలో దారితెలియని బాటసారిగా తల్లడిల్లాడు. ఓ అర


మీ
అందచందాలను
అభివృద్ధి పరచడానికి
Remy®
BORATED
TALCUM
POWDER
రెమీ®
టాల్కం పౌడర్
SARATH

క్షణం, ఆలోచనల్లో తండ్రీ తులసీ మెదిలారు. ఆ తరువాత కైలాసరావు మాటలు వినిపించాయి. జేబురుమాలుతో మొహం తుడుచుకుంటూ రిక్షాని పిల్చి "లకడీకా పూల్-"బేరం చేశాడు.

అతనికి యెదురుగా యెంతో మంది వస్తున్నారు. కొందరు [illegible] పోయే వాళ్ళని చూశాడు. యేమీ చెయ్యకుండా [illegible]ట పటాయిస్తూ నిల్చున్నవాళ్ళనీ చూశాడు. యేదో క్షణంలో అందరిలా తనూ ప్రవర్తించాడు. యిప్పుడు వారందరూ గతంలో తనలా ప్రయాణం చేసిన వారే అయ్యుంటారనిపించింది. యీ మహాయాత్రలో తనూ ఓ ప్రయాణీకుడు కావాలి, కాకుండా ఆగిపోవడానికి తనకు హక్కు లేదనిపించింది.

అదే మనుష్యులందరి కర్తవ్యమనీ, జీవితాలకు వ్యుత్పత్తి అర్ధమనీ తెలిసినట్టు అన్నీ మర్చిపోయి దూరంగా చూస్తున్నాడు.

• • •

31

అక్కయ్యా,

యీ రోజు మొదటిసారిగా నీకు వుత్తరం వ్రాస్తున్నాను. ఈ వుత్తరం నీకు బాధకలిగించినా, ఆనందాన్నిచ్చినా నేనేం చెయ్యలేను

చాలా రోజులు నాకు నేనే అర్ధం కాకుండా, నాకెవరూ అర్ధంకాకుండానే జరిగిపోయింది. అర్ధంకాని రోజుల్లో యెంతో ఆవేదన అనుభవించేవాడిని. కానీ ఈ క్షణాన చిక్కులన్నీ విడిపోయినా, మనసంతా ఖాళీ అయిన తరువాత కూడా - ఆ ప్రదేశాన్ని చూసి ఆనందించలేకపోతున్నాను.

కష్టపడుతూంటే సుఖపడాలని కోరుకుంటాం. కానీ సుఖానికి చేరువయిన తరువాతకూడా ఆ కష్టాలనీడ మనసుకు అంటుకునివుంది - ఆనందిస్తున్న ఘడియల్లో నొప్పి గుర్తుకు వస్తూనే వుంటుంది. అప్పుడే సుఖం పట్లకూడా నిర్లిప్తత యేర్పడుతుంది. సరిగ్గా నేను అదే తాకిడిలో వున్నాను.

---

* "నువ్వు సైన్యంలో ఎందుకు చేరావు?"
"నాకింకా పెళ్ళి కాలేదు. అదీకాక యుద్ధమంటే నాకు చాలా ఇష్టం."

"మరి నువ్వెందుకు చేరావు?"

"నాకు పెళ్ళి అయింది. శాంతి అంటే నాకు చాలా ఇష్టం. అందుకని చేరాను."

మనిషి యెదుగుతూన్నకొద్దీ, తన చుట్టూ ముసురుకునే చీకటినీ సమస్యల్నీ ఛేధించుకోవాలనీ ప్రపంచు సాఫీగానడవాలనీ ఆరాటపడ్డం ప్రారంభమవుతుందని నా అనుమానం. అదే నిజమయితే మన తరంలో నువ్వూ,నేనూ, దుర్గా, కావేరీ, యింకా అందరంకూడా అందుకే ప్రయత్నించాంతప్ప "యివీ మనం సాధించినవని" చెప్పుకోగల్గిన వేమీ లేవు. పోరాటం తరువాత విశ్రాంతి తీసుకుంటూ, జరిపిన హింసాకాండ నంతా మర్చిపోయి శిబిరాల్లో నిద్రిస్తున్న మహావీరులు గుర్రెడుతున్నారు. చూశావా? కొంత పరిమిత సలం కోసం, ఓ చిన్ని గుండెలో, పుట్టిన ఆశలరూపం.

యెవరికి వారుగా చూసుకుంటే చాలా మందిలా మనం చదువుకుని వుద్యోగాలు చేస్తున్నాం. లేక దుర్గలా బ్రతుకుతో రాజీపడ్డవాళ్ళు కన్పిస్తారు. యింకా వెదికితే చీకటి వెలుగుల్లో వూగిసలాడిన సత్యప్రసాద్ కావేరీ - అదృష్టవంతులైన జానకీ కైలాసరావులాంటి దంపతులు. ఒక రికి పదిమంది తారసపడతారు. అంతకు మించి మనలో యే గొప్పతనంవుంది. యేం చేశామని గర్వపడగలం,

ఆలోచిస్తున్న యీ క్షణంలో మనం అందరం, అందరూ అనుభవించిన సమస్యల్నికాక కొత్తవాటికి తలవంచగల్గాం అన్పిస్తోంది. అంతమాత్రాన అవి పరిష్కారానికి అందనివికావు. అవి మనకు కొత్తమూలంగా మనమీద అంతతాకిడిని తెచ్చాయి. కానీ మన బ్రతుకు బాటలో అనుభవాల్ని చాలా మందికి చూపించగల్గుతున్నాం. అయినా మనం ప్రయాణం చేసిన మార్గాలు, వచ్చిన అవకాశాలు, చేతికి అందకుండా నిలబడ్డ నిరాశలు.మనకే పరిమితం. దానికి కారణం, యెవరూ కూడా మనోకరిలా ప్రవర్తించరు. ప్రవర్తించలేరు కనుక.

అందుకే సమస్యలు కొత్తవి అయినా పాతవయినా అభిరుచులు మాత్రం మనుష్యుల్ని ముందుకు నడిపిస్తాయి. వెనక్కునెట్టి ఆలోచించుకో మనకూడదు.

యిక చదువుకున్నందుకు ప్రతిగా వుద్యోగి నయ్యాను. చదువుకు సార్ధకత వుద్యోగంద్వారా లభిస్తుందంటారు చాలామంది. కానీ ఆ సార్ధకత వెనక బాధ్యతలు మర్చిపోకూడదనుకుంటాను - నేను. అందుకే ఆ బాధ్యత వెనక అమ్మా, నాన్నా, నువ్వూ కన్పిస్తున్నారు. నీ గురించి నా బాధ్యతేమిటని ఆశ్చర్యపోతున్నావనుకుంటాను.

ఆడదాని నయ్యుండే నాకన్నా ముందు, నీ స్వసుఖాల్ని పక్కకునెట్టి నాన్నగారికి చేయూత యిచ్చావు. నీ కష్టంతోనే మన అప్పు, చాలామటుకు తీరిపోయింది. కానీ మగవాడి నయ్యుండీ వుద్యోగంకూడా చేస్తూ, అక్కగా నిన్ను కష్టపెట్టడం నాకు

నచ్చడంలేదు. దా న్నే చిన్నతనం అనాల్సివుంటుందేమో.

ఇక నా స్వవిషయం గురించి. తమ్ముడిగా ఆలోచించి - నేను చాలా పొరపాటు చేశానంటావు. ఏం చెయ్యను. నేనూ, సాధారణ మనిషిని. అందుకే అందరిలాగా పడిదుడుకులు అనుభవించాను. యీ రోజుకు వడ్డుకు చేరుకోగల్గాననిపిస్తోంది. రాజశేఖరం గారికీ, రాజ్యలక్ష్మికి, ఆయింటికీ దగ్గరయ్యాను, అదీ మనసులో అంతర్యుద్ధం పూర్తయినతర్వాత. యీ సంకే, నాన్నగారు నీకన్ని విషయాలు వ్రాసివుంటారు. జవాబు వ్రాస్తానని నమ్ముతూ-

శేషు.

తులసి వుత్తరం చదవడం పూర్తి చేసి అదే పోస్టులో తండ్రి దగ్గరనుంచి వచ్చిన వుత్తరం విప్పి చదవసాగింది.

తులసీ-

నువ్వు ఆరోగ్యంగా వున్నావని తెలుస్తోంది. అమ్మా, నేనూ రోజూ నీ గురించే అనుకుంటున్నాం. అమ్మ నీ గురించి వొకటే మధనపడుతోంది.

ఆడపిల్ల చదువుకోవడం, వుద్యోగం చేస్తూ తండ్రి చేసిన ఋణాన్ని తీర్చడం, అందరికీ ఆశ్చర్యం కల్గించినా, నాకు మాత్రం అమితానందాన్ని యిస్తుంది. మా అమ్మపేరు నీకు పెట్టాను. ఆవిడమాట నే నెప్పుడూ కాదనేవాణ్ణి కాదు. నీలోకూడా నాకెప్పుడూ అమ్మే కన్పిస్తుంది. అందుకే నువ్వుగా అడిగినదాన్ని నేను కాదనలేదు.

కానీ యివాళ మా అమ్మను నేనే వొకటి అడగాలనుకుంటున్నాను - తులసీ. మన శేషు అందొచ్చాడు. దాంతో చాలా బాధలూ, భారాలూ తప్పిపోయాయి నాకు. యిక కూతురుగా నిన్ను కష్టపెట్టడం - నా కెందుకో మంచనిపించడంలేదు. పైగా తండ్రిగా నా బాధ్యత నిర్వహించవల్సి వుంది.

అలా వూహించకపోతే, ఆవూహ ప్రకారం ఆచరించలేకపోతే తండ్రి అనేమాటకే అపచారం చేసినట్టు అవుతుంది నేను.

శేషు హైదరాబాద్ వెళ్ళిన మరునాడే రాజశేఖరంగారు మనింటికి వచ్చారు వారి అమ్మాయిని శేషుకు యివ్వాలని వుందని చెప్పారు. నేను ఆయన మాట కాదనలేకపోయాను. శేషుకు కట్నంపేర మూడు వేల రూపాయలు నా చేతిలో పెట్టారు. నా కళ్ళు నీరు తిరిగింది. కాదనాలనుకున్నాను.

ఆదర్శాలూ కలలూ అన్నీ కరిగిపోతూ దాని వెనకవున్న నా అసమర్థత కొట్టొచ్చినట్టు కన్పించడం మొదలు పెట్టింది. "వొద్దు" అనగల్గాను. కానీ ఆయన వొప్పుకోలేదు. తండ్రిగా నా బాధ్యతను, నీపట్ల నిర్వహించవలసిన నా కర్తవ్యాన్నీ విప్పి చెప్పుతుంటే భయపడ్డాను. ఆ నిజాల్ని వినలేక

పోయాయి. అందుకే ఆ డబ్బు నా చేతిలో మిగిలిపోయింది. నిలిచి పోయింది.

అనేక దుఃఖాన్నీ, వేదనీ భరిస్తున్నప్పుడు ఆదర్శాలూ, ఆశయాలూ వీటిలో కొన్నిటిని విస్మరించవలసి వచ్చినా అది తాత్కాలికమే అవుతుంది. బ్రతికే బ్రతుకూ, ఆపైన కనీసపు మనుగడకూ నోచుకోనివ్వని యీ గడ్డు రోజుల్లో మన ఆదర్శాలు బాలామణుల మెరుపుల్లా మెరిసి మాయమవ్వాలే. ఆ తరువాత యథాప్రకారం చీకటే మిగులుతుంది. మీరందరూ నా వుద్దేశంలో మహాప్రస్థానం వైపు నడిస్తూన్న వ్యక్తులు. మీరు చెప్పదల్చుకున్నది చెప్పడానికే - చెప్పింది ఆచరించడానికి తగ్గ వాతావరణం సృష్టించవల్సిన బాధ్యత మామీద వుందేమో? అందుకే మా తరం వాళ్ళం చెయ్యలేని పన్లు మీరు చెయ్యడానికి ప్రయత్నించండి. మేం చెప్పలేని, మూగపోయిన మా భాషకు మీరే ఊపిరి పొయ్యాలి.

మీరందరూ రాబోయే ముందు తరాన్ని అవిటిగా కాకుండా నిండుగా, సంఘం సాధారణ మనిషికి కంటకప్రాయం కాకుండా వెన్నెలవాడగా మార్చేశక్తి మీ చేతలబట్టే నిర్ధారణ అవుతుంది. మీ యువకులూ, యువతులూ యివాళ ప్రవర్తించే విధానం మీదా, మీ సంఘ నిర్మాణం మీదా, మరో వంద సంవత్సరాల మనుగడ ఆధారపడి వుంటుంది. సంఘంలో కన్పించే లోపాలు, కుళ్ళు, అవినీతి, అన్యాయాలు, పడిపోతున్న మనిషి బ్రతుకు ప్రమాణం, సమాజం తీరూ, అన్నిటికీ యెప్పుడూ వయసువాళ్ళే కారకులై వుంటుంది.

నా ఆంతర్యం నీకీపాటికి తెలిసే వుంటుంది. నీ పెళ్ళి పూర్తి అయితేనే గాని, శేషు పెళ్ళిమాట తలపెట్టనని మీ అమ్మకు మాటిచ్చాను. ఒరిగిం

దంతా మర్చిపోయాను. నువ్వు బయలుదేరి వస్తావని, మా అమ్మగా నా మాట కాదనవని నమ్ముతున్నాను.

నాన్న - భుజంగరావు

తులసి పదిసార్లు చదువుకుంటేనే గాని అక్షరాల వెనుకనున్న తండ్రి హృదయం తెలిసిరాలేదు. తెలిసొచ్చిన తర్వాత. పెంచిపెద్దచేసిన తండ్రి మీద, ఆయన అభిప్రాయాల మీదా గౌరవం కలగసాగింది.

తండ్రి వ్రాసినట్టు నిజానికి తను తన కోసమే బ్రతకడం లేదేమో? తన ప్రవర్తన తనకు మాత్రమే సంబంధించినంత చిన్నది కాదన్న మాట!

తన చుట్టూ వున్న పరిధిలో తన జీవితమే కాకుండా చాలామంది జీవితాలు కూడా పరిభ్రమిస్తున్నాయా?

అలా అయితే తనకు మాత్రమే ఆనందాన్నిచ్చే నిర్ణయం చేసుకోవడం స్వార్థం అవదా. మరి? మనిషి తన బ్రతుకు తాను బ్రతుకుతూ కూడా పది మంది బ్రతుకుల్ని ఛాయా రూపంలో బ్రతకాల్సి వుంటుందేమో? అందుకే వసుధైక కుటుంబం అనేమాట పుట్టి వుంటుంది. మనిషి ఏకాకి కాదు. మనిషిలో ఏకత్వం కంటే అనేకత్వమే ఎక్కువగా ప్రకాశించాలి. విడివిడిగా చెదిరిపోతే మనిషి. మరో మనిషికి శత్రువవుతాడు. దాంతో మనుష్యుల మధ్య బాంధవ్యం చెడి విరోధం రగులుకుంటుంది. స్వార్థపరుల చేతుల్లో నలిగి చుట్టూ ప్రపంచం ముక్కలవుతుంది. సంఘం తేజం కుంటు పడుతుంది. తండ్రి వ్రాసినట్టు తమమీద వున్న బాధ్యత గురుతరమైనదేనేమో! అయితే అది ఎలాంటిది? దాన్ని ఎదుర్కోగల సత్తువ, అందుకు తగ్గ మనోధైర్యం, తనకున్నాయా? అవి ఆలోచించటం లేదు ఆక్షణంలో తులసి.

తులసిలో. ఆక్షణంలో తండ్రిగా భుజంగరావు గారు వెలిగించిన జ్యోతి భవిష్యత్తును చూడగల దూరదృష్టి మాత్రమే మిగిలాయి. అవి చాలు. తులసి ముందుకు పురోగమించడానికి. తులసి లాంటి వేలాదిజనం వెనక్కి కాకుండా ముందుకు. నిన్నలోకి కాకుండా రేపులోకి ప్రయాణం చేయడానికి.

(సమాప్తి)

---

* ఓ కవిగారు డాక్టరుగారికి టెలిఫోన్ చేసి "మీరు వెంటనే రావాలి. మా కుర్రాడు నా ఫౌంటెన్ పెన్ మింగేశాడు."

"సరే, బయల్దేరుతున్నాను. మీ యింటికి రావాలంటే అరగంటన్నా పడుతుంది. ఈలోపల ఏం చేయబోతున్నారు మీరు?"

"పెన్సిలుతో రాసుకుంటాను.

టోకున కొన్ని

మధ్యప్రదేశ్ రాజధానిలో ఇద్దరు త్రాగుబోతులు తూలుకుంటూ వస్తున్నారు. రోడ్డుప్రక్కన వెలుగుతున్న మెర్క్యూరీ లైటునుచూచి అది చంద్రుడని ఒకడు కాదు సూర్యుడని ఒకడు వాదులాడుకున్నారు. ఇంతలో ఆ దారిన ఒక పెద్దమనిషి రావడంచూసి "మీరు చెప్పండిసాబ్! అది చందురుడా? సూరీడా?" అని అడిగారు.

"నాకు తెలవదయ్యా! నే నీ వూరికి కొత్తగా వచ్చాను" అంటూ వెళ్ళిపోయాడు ఆ మూడో ఆయన తూలుకుంటూ.

• • •

బాలవాక్యం

కొడుకు తెచ్చిన ప్రోగ్రెస్ కార్డుచూసి తండ్రి కోపంగా "ఇవిట్రా. నీకు వచ్చే మార్కులు? నీ వరస నాకేం నచ్చలేదు" అన్నాడు
"నేను ముందరే చెప్పానన్నా - మానాన్న కిది నచ్చదు, చూపించనని. కాని మేష్టారే, ఫరవాలేదు, పట్టుకెళ్ళు - అని బలవంతం చేసారు."

• • •

ప్రేమ కథ

"నువ్విదివరకు మన కాలేజీలో పద్మ అనే అమ్మాయిని ప్రేమించావని అనే వాడివికదూ? ఆ తరువాతేమైంది?"

"ఏంలేదు! ప్రేమించడం మానేశాను."

"అదేం?"

"ఆ అమ్మాయినెగా నేను పెళ్ళి చేసుకొంది!"

•

పాత జోకులు

ఒక పల్లెటూరి రైతు గడియారంమీద మోజుపుట్టి గడియారాల షాపుకు వెళ్ళాడు. ఒక పెద్ద అలారం గడియారాన్ని చూపించి "ఇది ఎంతవుతుంది!" అని అడిగాడు.

"నలభై రూపాయలు"

"అంతకంటె చిన్నది ?"

"అరవై"

"ఇంకా చిన్నది ?"

"ఎనభై"

"ఆ నలుసులా ఉంచే. అదెంత ?"

"నూటిరవై"

రైతుకు వళ్ళు మండిపోయింది.

"అసలు కొనకుండా వెళ్ళిపోతే ఎంత ?"

• • •

తలలో పేలుపడితే అవి పోవడానికి అద్భుతమైనమార్గం కనిపెట్టాడొకాయన.

ఆయన చెప్పిన,

"ఏంలేదుసార్. మంచి విస్కీగాని, బ్రాందీగాని ఓ పరిషెడు తీసుకొని నెత్తికి రాసుకోవాలి ఆ పైన ఓ గుప్పెడు గండ్ర ఇసుక జుట్టు నిండా జల్లుకోవాలి. ఓ గంటయేసరికి తలలో పేలు మద్యంతాగి కైపెక్కి అందుబాటులో ఉన్నరాళ్ళతో ఒకదాన్నొకటి కొట్టుకు చస్తాయి.

• • •

"అదేవిటోయ్. ఈ మధ్య మరీ అలా గుర్రుపెడుతున్నావు ?"

"నాకు ఇంకోలా రావటం లేదు. ఏం చెయ్యను?"



"హల్లో శంకర్"

ఉలిక్కిపడి చూశాడు శంకరం.

వేగంగా దూసుకుపోతున్న చెవర్లెట్ సడన్‌బ్రేక్ పడేసరికి జుయ్యి యిచ్చి ఆగిపోయింది. అందులోనుంచి బంగారు పిచికలా ..యటకు వచ్చాడు భాస్కర్రావు.

భాస్కర్రావుని చూడగానే శంకరం ఆశ్చర్యపోయాడు.

ఆశ్చర్యాన్ని గమనించాడు కాబోలు "ఏమిటి ఆశ్చర్యపోతున్నావ్- గుర్తుపట్టలేదా? నేను భాస్కర్రావుని కారెక్కు యింటికి పోదాం" అన్నాడు నవ్వుతూ.

శంకరం మళ్ళా మాట్లాడటానికి అవకాశం లేకుండా లాక్కెళ్ళి కారులో కూర్చోపెట్టి స్టార్టు చేశాడు. కారు చాల మెల్లిగా ఊయల ఊగుతూ పోతోంది. చెవర్లెట్‌లో వున్న సుఖానికి తేలుతూ అడిగాడు భాస్కర్రావు "మద్రాసు నుంచేనా?"

"అవును" అన్నాడు శంకరం.

కారు యింకా కొంచం స్పీడు అందుకుంది. తనవంక వింతగా చూసే వాళ్ళను చూసి మరింత గర్వంగా ఊగుతోంది. చెవర్లెట్ స్టీరింగ్ ముందు కూర్చున్న భాస్కర్రావు వంక పరిశీలనగా చూశాడు శంకరం. భాస్కర్రావు కొంచం లావయ్యాడు. బాగా తెల్లబడ్డాడు. అంతకు ముందు భాస్కర్రావ్ ముఖం స్వచ్ఛంగా వుండేది. ఇపుడు అతిశయం కనబడుతోంది. డబ్బున్న వాడికి వుండవలసిన కొన్ని ప్రత్యేక లక్షణాలు వున్నాయి.

"భాస్కర్రావు చాలమారిపోయాడు, అనుకున్నాడు శంకరం.

"నువ్వు మద్రాసు వెళ్ళిపోయిన తర్వాత యిక్కడ చాల మారి పోయాయి" అన్నాడు యథాలాపంగా భాస్కర్రావు.

అతని ముఖంలోకి చూశాడు శంకరం.

"అందులో నేను కాంట్రాక్టరునయి లక్షాధికారి కావడం ఒకటి. అమ్మ చచ్చి పోవడం రెండు" అన్నాడు మళ్ళీ.

ముసలావిడ చచ్చిపోవటం ఆశ్చర్యం ఏమీలేదు. కాని భాస్కర్రావు లక్షాధికారి కావటం ఆశ్చర్యమే. పైగా అదేదో జోక్ అయినట్లుగా చాల తేలికగా చెబుతున్నాడు.

"ఈ దేశంలో కాంట్రాక్టరు అయితే చాలు లక్షలు వాటంతట అవే వెతుక్కుంటూ వస్తాయి" అన్నాడు. భాస్కర్రావు.

శంకరం ఆలోచనలో పడ్డాడు. స్మృతులు పేరు కొంటున్నాయి.

నాలుగు సంవత్సరాల క్రితం ఓ స్మృతి: భాస్కర్రావు చాల సామాన్యమైన మనిషి. ఓ మామూలు ఉద్యోగి. కథల్లోలానే అతనికి ఓ అందమైన చెల్లెలు కరుణ. భాస్కర్రావు చాలమంది అన్నయ్యలలానే ఆమెను ఎక్కువగా ప్రేమించేవాడు. వాళ్ళిద్దరకూ వండిపెట్టటానికే బ్రతికి వున్నట్లుగా ఓ ముసలి తల్లి వుండేది. అప్పుడతను వాళ్ళ యింటి ఓ గదిలో అద్దెకు వుంటూవుండేవాడు. కరుణ చాల అందంగా చలాకీగా సోషల్‌గా మూవ్ అవుతూ వుండటంవలన తనకు చాలా తేలికగా పరిచయం అయింది. ఆమెలోని చలాకీతనం చూసి తను మురిసి పోయేవాడు, కరుణ తన దగ్గరనుంచి రోజూ పుస్తకాలు తీసుకొని చదువుతూ అవి చదివిన తర్వాత అపుడపుడు తన

గదిలోకివచ్చి వాటిని గురించి చర్చించుతూవుండేది. కరుణ చాల విషయాలు అందంగా చెప్తుంది. విసుగుపుట్టకుండా చెబుతుంది. కొందరి ఆడవాళ్ళ జ్ఞానం హద్దుల్లోనే వుండి పోతుంది. అదేదో గొప్పతనం అని భావించే వాళ్ళుకూడ చాలమంది వున్నారు. కాని కరుణ చాల విషయాలను గురించి మాట్లాడుతూ వుంటుంది. చాలసార్లు గదిలోకి గాలి రాకపోతే తోటలో కూర్చుని కబుర్లు చెప్పుకునేవారు. యిలా చాలరోజులు గడిచిపోయిన తర్వాత తనకు అనిపించింది "కరుణ తనకు చాల దగ్గరగా వచ్చేసిందని."

రెండో స్మృతి.—తనూ భాస్కర్రావు కరుణ సినిమాకు వెళ్ళారు. తవైతే సినిమా సరిగ్గా చూడలేదుగాని కరుణను చాల పరిశీలనగా చూశాడు. చాలసేపు చూసిన తర్వాత "కరుణ చాలా అందంగా వుంటుంది" అనుకున్నాడు. వెంటనే శరీరంలో ఏదో విద్యుత్ ప్రవాహం, కోరికల పొంగు. కరుణ చేతిని తన చేతిలోకి తీసుకోవా లనిపించింది కాని భయం. కరుణ ఏమైనా అనుకుంటుందేమో? భాస్కర్రావు చూస్తాడేమో? ఇవేమీ పట్టనట్లు సినిమా చూస్తోంది కరుణ.

సినిమా అయిపోయిన తర్వాత రోడ్డుమీద నడచి వస్తున్నారు ముగ్గురూ. తన ప్రక్కనే నడుస్తూ అంది కరుణ "నువ్వు సినిమా సరిగ్గా చూడలేదు." ఉలిక్కిపడ్డాడు తను. "అబ్బే చూశాను నువ్వేసరిగా చూడలేదు" అన్నాడు తడబడుతూ. కరుణ పకపక నవ్వింది. తను నవ్వలేకపోయాడు. కరుణ తనను ఎలా పసిగట్టింది? తన బలహీనత్వం ఎలా కనిపెట్టేసింది.

ఆలోచనలు కనిపెట్టే యంత్రమా! నీ పేరే ఆడదికాదు గదా!

తనకు ఈ ఆలోచనలు ఎలా వచ్చాయి? కరుణ తనతో చనువు వున్నంత మాత్రాన తనకు అటువంటి భావనలు ఎలా కలిగాయి? కరుణ తనను గురించి నీచంగా అనుకుంటే భరించలేడు. ఆమె చుట్టూ అల్లుకున్న మంచితనం అటువంటిది. ఆరాత్రి తనకు చాలసేపు నిద్రపట్టలేదు. మనిషికి మనిషికి మధ్యవున్న సంస్కారం ఆ రాత్రి తనను నిద్రపోనీయలేదు, మనసుమీద ఏవో ముద్రలు చప్పుళ్ళు చేస్తూనే వున్నాయి.

మూడో స్మృతి. అందమైన సాయంత్రం ఒళ్ళు విరుచుకుంటోంది. సూర్యుడు యింటికి వెళ్తున్న పక్షులకు సన్నని వెలుగులో దారి చూపుతున్నాడు

తనూ, కరుణ కొబ్బరి చెట్లమధ్య కూర్చుని వున్నారు. తనే అడిగాడు ధైర్యంచేసి "నన్ను గురించి నువ్వు ఏమనుకుంటున్నావ్?" కరుణ కొంచం సేపు కళ్ళల్లోకి సూటిగా చూసి అంది "ఎందుకలా అడిగావు?"

"అవసరం వుంది."

"ఆత్మీయత అల్లుకుంది. అభిమానిస్తున్నాను." కాని ఆ మాటలు

తనకు సంతృప్తి యివ్వలేదు. కని పెట్టింది కాబోలు "సంఘం వ్రాసిన సైన్ బోర్డు ఏదీ నీకు తగిలించటానికి నాకు యిష్టంలేదు."

తను ఆలోచించసాగాడు. చాల మంది ఆడవాళ్ళ మనసులో ఏదో విషయాన్ని గురించి భయపడుతూ వుంటారు. ఆ భయాన్ని ఆత్మవంచన చేసుకొని సంఘ నియమాన్ని పాటించటం అని పేరు పెట్టుకొంటారు.

కరుణ అటువంటిది కాదు. తనకు సంతోషమే. తను సూటిగా అడిగాడు "నన్ను గురించి నువ్వు భయపడటం లేదా ?"

"నువ్వు చాల మంచివాడివి. నిన్ను గురించిన భయం నీకు ఎక్కువ. నేనెలా భయపడతాను?"

తను ఆశ్చర్యపోయాడు.

ఇంకా అంది "నీతో వున్నంతసేపు ఆడదాన్నే అని మాటి మాటికి గురుకు తెచ్చుకొనే ఆడదాన్ని కాను నేను."

చాలమంది ఆడవాళ్ళ నలుగురిలో తాము ఆడవాళ్ళమేనని గుర్తు చేసుకొంటూ మోసగించుతూ మోసగించుకొంటూ వుంటారు.

తనకు చాలా తృప్తిగా వుంది. ఎంతో హాయిగావుంది. ఆ రాత్రి ఎంతో హాయిగా నిద్రపట్టింది. నిన్నటి రాత్రి ఆందోళనకు ఈ రాత్రి హాయికి ఎంత దూరం ?

నాలుగో స్మృతి. భాస్కరరావు అడిగాడు "కరుణను గురించి నీ అభిప్రాయం ఏమిటి ?"

"కరుణ చాల మంచిది. తెలివి గలది" చెప్పాడు తను.

"నువ్వు కరుణను పెళ్ళిచేసుకో."

ఆశ్చర్యపోయాడు తను. పది నిమిషాలవరకు ఏమీ చెప్పలేకపోయాడు. తరువాత అన్నాడు. "కరుణమీద నాకు ఆ ఉద్దేశంలేదు."

ఈసారి ఆశ్చర్య పోవటం భాస్కరావు వంతు అయింది. చాలసేపటికి అన్నాడు "మీయిద్దరి విషయంలోనేను పొరబడ్డాను."

అంటే భాస్కరావు తనని, కరుణని గమనించుతున్నాడన్నమాట. ఆడపిల్ల పెళ్ళి బాధ్యత గలవాడు ఎవరు ఊరుకోగలరు ?

తనూ, కరుణ ప్రేమించుకున్నామని భాస్కరావు అనుకొని వుంటాడు. తనకు అభావం కలటంలేదు. పెళ్ళి అనగానే నిర్లిప్తత ఏర్పడుతోంది.

ఆ రోజు ఆస్కార్ వైల్డ్ వాక్యం చాలసార్లు గుర్తుకువచ్చింది. "ఎక్కువ మంది మోసగించి ప్రేమ జీవితంలో ప్రవేశించి మోసగించుకొని నిష్క్రమించుతారు."

కరుణ, తను ప్రేమించుకోలేదు. పెళ్ళి చేసుకోరు. కాని స్నేహం, ఆత్మీయత, ఒకళ్ళనొకళ్ళు అభిమానించుకోవటం - వీటికి సంఘ వ్యవస్థ ఆధారం కావాలంటే తను యిష్టపడడు. ఆ రోజు డైరీలో వ్రాసు

కున్నాడు. భాస్కర్రావు ప్రకారం చేస్తే పెద్ద చెప్పిన మాటికి నాకు తేడా వుండదు. నేను అలా మారలేను. తనలో వున్న పవిత్రభావం చల్లటి వెన్నెల, మెత్తటి మంచులాంటిది. వీటిని వదిలిపెట్టుకోటానికి కొంత మంది పూర్వులముందు తలవంచవలసిన అవసరం లేదు.

పురాతనస్మృతి - పెళ్ళి పందిరి. సన్నాయి వాద్యం మధురంగా వినపడుతోంది. ముగ్ధలా పెళ్ళి పీటలమీద కూర్చునివుంది కరుణ. గంభీరత్వం ముఖంలో స్పష్టంగా కనబడుతోంది. ప్రక్కనే రాంబాబు కూర్చున్నాడు. కొంచం ఎర్రగా, సన్నగా వున్నాడు. అందంగానే వున్నాడు. కరుణ జీవితం హాయిగా గడిచిపోగలదు ఆ రోజు తను ఏ రోజూ పొందని సంతోషం పొందాడు. కరుణ సుఖంగా వుండాలని ఆమె నిత్యజీవితం కుసుమాలై విరియాలని ప్రార్థించాడు.

తరువాత తను ఆ ఊళ్ళో ఎక్కువ రోజులు లేడు. తను పనిచేసే ఆఫీసు మద్రాసుకు వెళ్ళిపోటంతో తనూ వెళ్ళిపోవలసి వచ్చింది.

• • •

గూర్ఖా గేటుతీసి సలాం చేశాడు కారు గేటుగుండా వెళ్ళి పోర్టికోలో ఆగింది. నౌకరువచ్చి కారు డోరు తెరిచాడు. లాక్‌చేసి "కీ" చేతిలో ఇవ్వుతూ శంకరం చేయిపుచ్చుకుని నడిచాడు.

అది రెండంతస్తుల భవనం. అంతకు ముందు యిక్కడే ఓ చిన్న పెంకుటిల్లు వుండేది. కాని యిపుడు అందమైన భవనం వెలిసింది. ముందు లాన్లు అందంగా ఒళ్ళు పెంచుకొంటున్నాయి. యింకొంచం దూరంగా అశోకాలు గర్వంగా పెరిగి ఆకాశం వంక చూస్తున్నాయి. యింకా చాల రకరకాల అందమైన మొక్కలు వున్నాయి. వీటన్నిటికీ మధ్యగా ఓ ఫౌంటెన్ రంగునీళ్ళతో ముగ్ధలా వుంది.

"భాస్కర్రావు చాల సంపాదించాడు కాబోలు" అనుకున్నాడు శంకరం. లోపలకు వస్తూనే భాస్కర్రావు అరిచాడు "కరుణా ఎవరు వచ్చారో చూడు."


లోపలనుంచి కరుణ వచ్చి శంకరం వంక ఆశ్చర్యంగా చూసి "శంకరం" అంది.

"బ్రతికించావ్. గుర్తుపడతావో లేక పొమ్మంటావోనని చాల భయపడ్డాను." అన్నాడు శంకరం నవ్వుతూ.

"అంతా నీలానే వుంటారనుకుంటావు" కరుణ జవాబిచ్చింది.

"సరేగాని. ఎలావున్నావ్ కరుణా?" అడిగాడు శంకరం. "మీ అందరి దయవలన చాల బాగున్నాను. కూర్చోండి, యిప్పుడే వస్తాను." అని లోపలకు వెళ్ళింది.

భాస్కర్రావు బాత్‌రూమ్‌వైపు దారి



తీరాడు. సోఫాలో కూర్చున్నాడు శంకరం.

కరుణ లావుగా మారింది. కొంచం లావెక్కి అలా కనబడుతూ వుండవచ్చు. అయినా అప్పటికీ యిప్పటికీ చాల తేడా కనబడుతోంది. పెద్ద రింగులు పెట్టుకుంది. మెడలో మంగళసూత్రంతోపాటు పెద్ద లాకెట్ వ్రేలాడుతోంది. వ్రక్కపాపిడి తీసి మరింత అందంగా కనబడుతోంది. అంతకుముందు కరుణ సహజంగా అందంగా వుండేది. కాని యిపుడు ఎక్కువ అందంగా అలంకరించుకున్నట్లుగా కనబడుతోంది. కరుణ మనస్సు ఏమీ మారినట్లు కనబడటం లేదు.

కొంతమంది ఆడవాళ్ళు అంతేనేమో! అనుకున్నాడు శంకరం.

చుట్టూ చూశాడు. గోడల మీద ఒక్కడక్కడ పెయింటింగ్స్ ఫ్రేముల్లో వున్నాయి. అక్కడక్కడ కొన్ని ఫొటోలు వున్నాయి. అందులో ఓ ఫొటోవంక చాలసేపు చూస్తూ కూర్చుండిపోయాడు శంకరం. అది రాంబాబు ఫొటో. పెళ్ళి అయిన క్రొత్తలో తీసివుంటారు. అలాగే సన్నగా బక్కపలుచగా వున్నాడు.

భాస్కర్రావు బాత్‌రూమ్‌లోనుంచి వస్తూ "నువ్వుకూడ స్నానం చేసిరా. తర్వాత భోజనం చేసి మాట్లాడుకుందాం." అన్నాడు.

కరుణ వచ్చి టవల్ అందించింది. బాత్‌రూమ్‌కి దారి చూపుతూ అడిగింది కరుణ" నువ్వు చాల చిక్కిపోయావు ఎందుకని?"

"మద్రాసులో కాస్త ఎక్కువగా తింటున్నానులే అందుకని." కరుణ వక

పక నవ్వింది. మొత్తానికి బుద్ధి యింకా పోలేదు." అంటూ వెళ్ళిపోయింది.

అంతకు ముందయితే యింకా చాల సేపు నిలబడి ఎన్నో కబుర్లు చెప్పేది. ఇపుడు చాల గంభీరంగా మారిపోయింది. బహుశా ఆడవాళ్ళు పెళ్ళి కాగానే అలా మారిపోతారేమో!

డైనింగ్ టేబిల్ ముందు ముగ్గురూ కూర్చున్నారు. వంటమనిషి వడ్డించుతున్నాడు. కరుణను పరిశీలించుతున్నాడు శంకరం. కరుణ మౌనంగా తింటోంది. ముఖం గంభీరంగావుంది. ఏవో ఆలోచనలలో వున్నదని గమనించాడు.

"డబ్బు సంపాదించటం చాల తేలికోయ్" అన్నాడు భాస్కర్రావు.

"నాకు చాల కష్టం" అన్నాడు శంకరం.

"ప్రయత్నించి చూడు. చాల తేలిక."

శంకరం అన్నాడు "డబ్బు సంపాదించటానికి అంటా తెలివితేటలు పెట్టుబడి పెడతారు. కాని అవి కొంత మందికే దక్కుతుంది. నాలాంటి వాళ్ళకు మాత్రం కాదు."

"ఎవరికైనా ఒకటే. తెలివితేటలు పద్ధతుల ప్రకారం వుంటే" కరుణ కల్పించుకొని అంది. "అన్నయ్య చాల మారిపోయాడు శంకరం. అంతకు ముందు ఎప్పుడూ డబ్బుని తిడుతూ వుండేవాడు. యిపుడు దానిని సంపాదించాలని నిత్యమూ ప్రయత్నం చేస్తున్నాడు."

"అవును, ఎందుకు ప్రయత్నించకూడదు? దీనివలన ఏ ఏ విలువలు వచ్చాయో ఈ నాల్గు వంవత్సరాలలో తెలుసుకున్నాను."

శంకరం ఆలోచించసాగాడు. నిజమే బాహ్యంగా డబ్బు చాల అస్తిత్వం తెచ్చిపెడుతుంది. విలువగా బ్రతకటానికి - విలువలు తెచ్చిపెట్టటానికి - కొన్ని పనులు ధైర్యంగా చేయటానికి, చేసిన వాటిని కొన్ని తప్పించటానికి డబ్బు పనికివస్తుంది.

వీళ్ళిద్దరికీ డబ్బు కొంత అతిశయాన్ని తెచ్చిపెట్టింది అనుకున్నాడు శంకరం.

టేబిల్ మీద డిష్‌లు అటు యిటు కదులుతున్నాయి. శంకరం ఎక్కువగా కరుణని గురించే ఆలోచించుతున్నాడు.

భోజనం అయిన తర్వాత శంకరం బాల్కనీలో కూర్చున్నాడు. బాల్కనిలోనుంచి తోట మరింత అందంగా కనబడుతోంది. చల్లటిగాలి వస్తోంది.

"నువ్వు కొన్ని అభిప్రాయాలు మార్చుకోవాలి" అన్నాడు భాస్కర్రావు కూర్చుంటూ.

"ఏ విషయంలో" అడిగాడు శంకరం.

"జీవితం విషయంలో - కొన్ని సరిపెట్టుకోవటం నేర్చుకోవాలి. శంకరం ఏదో చెప్పబోయే లోపల

నౌకరు వచ్చి భాస్కర్రావుతో అన్నాడు. "మిమ్మల్ని ఎవరో ఫోన్‌లో పిలుస్తున్నారు బాబయ్యా." "ఇపుడే వస్తాను వుండు." అని భాస్కర్రావు క్రిందకు వెళ్ళి కొన్ని నిమిషాలలో పైకివచ్చి అన్నాడు. "చాల అర్జంటు పని తగిలింది. రెండు గంటలలో వచ్చేస్తాను. ఏదో సెంటరు విషయం ఇంజనీర్‌తో మాట్లాడాలి. ఈ రాత్రి దాటిపోతే మరొకడు కాజేస్తాడు. నువ్వు పడుకో. నేను త్వరలో నే వచ్చేస్తాను."

శంకరం తలవూపాడు.

మరికొన్ని నిమిషాలలో భాస్కర్రావు కారు స్టార్టు చేసుకు వెళ్ళిన మోత వినిపించింది.

డబ్బున్న భాస్కర్రావుకి క్షణం తీరికలేదు అనుకున్నాడు శంకరం. కరుణ బాల్కనీలోకి వచ్చింది. వస్తూనే అంది "అన్నయ్యకు రాత్రులు కూడ తీరికలేదు."

శంకరం నవ్వి అన్నాడు "రాంబాబు కనబడటంలేదే?"

"అన్నయ్యాను అడక్కపోయావు" నిర్లిప్తంగా అంది కరుణ.

"నిన్ను అడగటంలో తప్పు లేదుగా."

"తప్పులేదు. క్యాంపుకు వెళ్ళారు. నెలలో ముప్పై రోజులు ఆయనకు క్యాంపులే."

"రాంబాబు ఆ ఉద్యోగం మాని వేశాడా!"

"అన్నయ్యే మాన్పించాడు. ఇద యితే మంచి హోదా వుంటుందని యిప్పించాడు. డబ్బుగలవాడు కదూ! ఏమైనా చేయగలడు."

కరుణ మాటలలో నిరాశ కని పెట్టాడు శంకరం. ఆమె ఏదో అసం తృప్తిలో మగ్గుతోందని ఆమె అల సత్వానికి కారణం అదే అని అను కున్నాడు.

ఛైర్‌లో వెనక్కి వాలి అంది కరుణ "నాకు పాత రోజులే హాయిగా వున్నాయి."

"ఎందుకని?" అడిగాడు శంకరం.

"అపుడు మనిద్దరం లోటులో కూర్చుని ఎన్నో కబుర్లు చెప్పుకొనే వాళ్ళం. ఎన్నో సినిమాలు చూశాం. ఎన్నో పార్కులు తిరిగాం. కాని యిపుడు ఆ ఆనందం లేదు."

---

* ఒక తిండి పోతారావుగారు ఫ్రెండ్సుతో సందెంకట్టి మూడు డజన్ల ఇడ్లీలు. రెండు డజన్ల దోశలు, ఒక పాతిక అరటిపళ్ళు ఆరగించారు. లేచి వెళ్ళేముందు స్నేహితుల్తో "ఈ సంగతి మా యింటి దగ్గర తెలియనివ్వకండిరా, ఇప్పుడింటికెళ్తే భోజనం వుండదు" అన్నాడు.

"పెళ్ళయిన తర్వాతకూడానా?"

"హు- పెళ్ళి-" కరుణ నిట్టూర్పు విడిచి అంది. "పెళ్ళిఅయిన వాళ్ళంతా సుఖంగా వుండరు. కొందరు సుఖం పోగొట్టుకోటానికే పెళ్ళి చేసుకుంటారు. నాపట్ల అంచే జరిగింది."

"డబ్బు సంపాదించి లక్షాధికారి అయిన అన్న. ఆఫీససు హోదాగల్గిన భర్త వుండగా...."

కరుణ మధ్యలోనే అంది "డబ్బు యిచ్చే సుఖ శాంతులకు మించి యింకా మనసుకు - మనిషికి కావలసినవి చాల వుంటాయి."

కరుణ మనసులో ఏదో అగాధం వుందని గమనించాడు శంకరం. బహుశా రాంబాబు కారణం కావచ్చు. కొంతమంది భర్తలు భార్యల్ని నిర్లక్ష్యంచేస్తూ అదేదో గొప్పతనం అన్నట్లుగా భావించుతారు. ఆఫీసు కాగితాలలోను - యింకా వ్యవహారాలలోనుపడి పెళ్ళాం ఓ మామూలు వస్తువనుకొనే వాళ్ళు చాలమంది వున్నారు. బహుశా రాంబాబు అలా మారిపోయాడా? రాంబాబుమీద చాల కోపం వచ్చింది శంకరానికి. పెళ్ళాన్ని సుఖపెట్టలేని వాడికి డబ్బు, హోదా ఎందుకు?

రాంబాబువలన కరుణ జీవితం ఎంతో బాగా వుంటుందని తను ఎన్నో సార్లు అనుకున్నాడు - కాని యిలా జరగటానికి కారణం?

"నువ్వు ఎప్పుడైనా పాత జీవితం కావాలని కోరుకున్నావా?"

శంకరం తడబడ్డాడు మళ్ళీ కరుణే అంది "నువ్వు నాకు కొన్ని వందల సార్లు గుర్తుకువచ్చావు. మనం గడిపిన రోజులు గుర్తుకు తెచ్చుకొంటూవుంటే మనసులో ఏదో వెలితి."

శంకరానికి ఆమె మాటలు అర్ధం కాలేదు. ఏవేవో ఆలోచించుకున్నాడు.

కరుణ బద్ధకంగా ఒళ్లు విరుచుకొని

శరీరాన్ని ఒంపులు వచ్చేట్లుగా కదిల్చి చేతుల్ని కుర్చీకి రెండువైపులా నిర్లక్ష్యంగా వదిలి అంది "జీవితంలో ఒకొక్కొక్కప్పుడు చాల పోగొట్టుకుంటాము తెలియకుండా. కాని తరువాత వాటి విలువ తెలిసినపుడు కలిగేబాధ ? విన్ను తలచుకున్నపుడల్లా నాకు అటువంటి బాధే కల్గుతుంది."

"ఎందుకు" అడుగుదామనుకున్నాడు శంకరం. కాని అడగలేకపోయాడు. భాస్కర్రావు వున్నంతసేపు కరుణలో ఎటువంటి నిర్లక్ష్యమూ లేదు. కాని యిప్పుడు ఎందుకు యిలా మారిపోయింది?

"కరుణా వెళ్ళి పడుకో — రేపు మాట్లాడుకుందాము."

"యింకా నీకు చాల కబుర్లు చెప్పాలని వుంది."

"రేపు చెప్పుకుందాం, ప్లీజ్, వెళ్ళి పడుకో."

కరుణ బద్ధకంగా మరొకసారి ఒళ్ళు విరుచుకొని లేచింది. శంకరం తన గదిలోకి వచ్చి మంచంమీద పడుకున్నాడు.

కిటికీలోంచి చూశాడు. ప్రకృతి తోటలో వెన్నెల్ని పారబోసుకొంటోంది. మరికొంత వెన్నెల కిటికీ లోనుంచి పాకుతూ లోపలకు రావటానికి ప్రయత్నిస్తోంది. శంకరాన్ని ఆలోచనలు ముసురుకున్నాయి. రాంబాబు కరుణ జీవితాన్ని పాడుచేస్తున్నాడు. అంతేకాదు రాంబాబు బహుశా యిక్కడికి అసలు రాదేమో! భాస్కర్రావు డబ్బు కరుణకి రాంబాబుకి మధ్య అగాధం ఏర్పరచి వుంటుంది. అలా జరిగినపుడు భాస్కర్రావు గౌరవం, డబ్బు, వ్యర్థం. చాల సరసు కరుణ జీవితం నాశనం అయిపోయింది అనుకున్నాడు. మరో అరగంట తర్వాత బెడ్ లైట్ క్రీనీడలో ఏదో ఆకారం కదులుతున్నట్లుగా వుంది. శంకరం కళ్ళువిప్పి పరిశీలనగాచూసి "ఎవరూ?" అన్నాడు.

సమాధానం లేదు కాని మరికొన్ని క్షణాలలో లైటు వెలిగింది. అక్కడ కరుణ నిలబడివుంది.

"ఏమిటి?" అడిగాడు శంకరం అసహనంగా.

"నీకు మంచినీళ్లు కావాలేమోనని వచ్చాను." కరుణ అంది.

"కావాలంటే నేనే పిలిచేవాడ్ని. నువ్వు వెళ్ళి పడుకో."

"ఏం, నీకు నిద్రవస్తోందా?"

"అవును."

"నాకు నిద్ర రావటంలేదు. కళ్ళు మంటలు పుడుతున్నాయి. ఆలోచనలతో తలనొప్పి వచ్చేట్లుగా వుంది."

"రేపు మాట్లాడుకుందాం వెళ్ళు" శంకరానికి తెలియకుండానే కఠినత్వం వచ్చింది.

కరుణ తలుపుల వరకు వెళ్ళి మళ్ళా వెనక్కి తిరిగివచ్చి "నాకు నిద్రపట్టటంలేదు. నేను యిక్కడే వుంటాను." అని అక్కడున్న కుర్చీలోకూర్చుంది.

శంకరం సందిగ్ధావస్థలో పడ్డాడు. కరుణ యింత మొండిగా ప్రవర్తిస్తుం దనుకోలేదు. మంచంమీదే కూర్చుని అడిగాడు.

"రాంబాబు క్యాంపుకు వెళ్ళి ఎన్ని రోజులైంది."

కరుణ పెదవులమీద నీరసంగా నవ్వు మెదిలింది. అంది "ఆయనకు నెలలో అన్నీ క్యాంపులే. అన్నయ్యకు అన్ని కాంట్రాక్టులే. వీళ్ళిద్దరూ నా కోసం అహోరాత్రులు శ్రమించి సంపాదించుతున్నారు."

అలా మాట్లాడేటపుడు ముఖంలో పేలతనం కప్పిపుచ్చటానికి కరుణ ఎన్నిరకాల ప్రయత్నాలు చేసిందీ కని పెట్టాడు శంకరం.

"నువ్వు ఏమీ అనుకోనంటే ఒక్క విషయం అడుగుతాను."

"తెలుసు రాంబాబుని గురించే అడుగుతావు."

"అవును."

"ఆయన చాల మంచివాడు. నేనంటె ఆయనకు చాల యిష్టం. చూస్తున్నావుగా నన్ను ఈ బంగారు మేడలో యినప్పెట్టెలమధ్య సుఖంగా వుండమని ఆయన అక్కడ కష్టాలు పడుతున్నాడు. ఆ గొడవ ఎందుకుగాని ఏమైనా కబుర్లు చెప్పు."

"ఏమి చెప్పను?"

"ఈ నాలుగు సంవత్సరాలనుంచి నన్ను గురించి నువ్వు ఏమీ అనుకో లేదా?"

"ఏమున్నాయి అనుకోటా - నువ్వు చాల సుఖంగా వున్నావని ఎప్పుడూ అనుకొంటూ వుంటాను."

"చూస్తున్నావుగా నా సుఖం - ఇందులో నీ బాధ్యత ఎంత వుందో ఆలోచించు."

కరుణ కళ్ళల్లోకి నిశితంగా చూసి, లేచి నిలబడి కిటికీ దగ్గరగా నడిచాడు. తోట నిశ్శబ్దంగా వుంది. ఆ నిశ్శబ్దపు ఒడిలో వెన్నెల అసహ్యంగాను, భయంగాను కనబడింది.

"నాబాధ్యత ఏమీలేదు. నాఆత్మను, నైతిక విలువలను నేను ఏనాడు మోస గించలేదు"

"ఆ బలహీనమైన వాటితోనే నన్ను కవ్వించి మాట్లాడకుండా చేశావు"

"ఆ విషయంలో నువ్వు పొర బడ్డావు. నీ అంతర్యాన్ని నువ్వు కనబడనీయలేదు"

"అబద్ధం" కరుణ గట్టిగా అరిచి శంకరం దగ్గరగావెళ్ళి చొక్కాపుచ్చు కొని గుంజుతూ "నువ్వుకూడ నా జీవితం నాశనంచేసిన వాళ్ళలో ఒక డివి. నువ్వు రాక్షసుడివి."

కరుణ అలా చొక్కా గుంజుతూ గట్టిగా అరుస్తూ పిచ్చిదానిలా వూగిపో సాగింది. శంకరం ఆమెవంక అయోమయంగా చూడసాగాడు. ఆమె చేతిలోని చొక్కాను తప్పించుకోడానికి ప్రయత్నం చేశాడు కాని కుదరలేదు.

కొంచంసేపటికి ఆమె ఉద్రేకం

కుక్కగొడుగులు

వాడపల్లి విజయలక్ష్మి

ముత్యాలు బజారు మనిషి. దానికెప్పుడు తను వీధిన పడిందో గుర్తులేదు. బుద్ధి బాగా తెలిసినప్పటి నుండీ ఒంటిని ఎరువిచ్చి ఆ వచ్చిన డబ్బుతోటే బ్రతుకుతోంది.

ఆ వాడవాడంతా అదేమూక. రాత్రి పదిదాటిందంటే దారివెంబడి పోయే వాణ్ణి చేతులు పుచ్చుకొని లాగుతారు, "మావాఁ" అంటూ, విదల్చుకొని పోయేవాడి వెనుకబడతారు,

ముఖాలకు బూడిద పులుముకున్నట్టు వాళ్ళు ఏ చౌకరకం పౌడరో పులుముకొని, కొప్పునిండా పూలు తురుముకొని తయారౌతారు. గుంట్రని కళ్ళకు కాటుక ఎముకలు పైబడ్డ శరీరానికి ఓ పల్చని చీర సింగారించుకొని, లోతుకుపోయిన బుగ్గల్తో వెగటుగాఉంటారంతా. నోట్లో ఊటలు ఊరే తమలపాకులునముల్తూ, కూర్చున్నచోటే ఉమ్మేస్తూ పక్కన జేరిన జులాయి వెధవలందరితోటి బూతులు మాటాడుతూ వెకిలిగా నవ్వుతూంటారు.

అందరిలోనూ బొమికలు కనబడని అందకత్తె ముత్యాలు. దాని చక్కదనం అందరికీ కన్నెర్రగా ఉండేది. ముత్యాలంటే ఇష్టపడేవాళ్ళూ ఉన్నారు.

అదంతా పగలస్తమానం నిశ్శబ్దంగా ఉండే ప్రదేశం. అటు యిటూ తిరిగే కోళ్ళమాత్రం కాస్త సందడిగా ఉండేవి. రాత్రి పడిందో తేనెటీగల తుట్టెలా ఉంటుంది. పై ఊళ్ళనుంచి సినిమాలకు వచ్చిన వాళ్ళతోటి, ఆ ఊరి రౌడీలతోటీ, అక్కడే అవకాశం కోసం వచ్చేపోలీసులతోటి, ఏదైనా బేరం దొరుకుతుందేమోనని ఆశతో వుండే రిక్షావాళ్ళతోటీ, చాలా హడావుడిగా వుంటుంది - రాత్రిపూట.

అప్పుడే ఈవలకు వస్తారు సుందరీమణులు. లోకుల చీకటి అవసరాలను తీర్చేకల్పద్రుమాలు. అదంతా ఒక మాయ. సంఘం శరీరంలో కుళ్ళిపోయి దుర్గంధాన్ని వెదజల్లే గాయం. ఆ పెంటపై వ్రాల్తోంటాయి ఈగలు

కొన్ని - ప్రపంచాన్ని మలినంచెయ్య డమే వృత్తిగాగల జీవాలవి.

డబ్బుకి బలి అయ్యే పశువుల్ని వెతుక్కుంటూ కసాయిజనం రూపాయి కత్తులుదూసి వస్తూంటారు. అక్కడ కొత్తజీవి అడుగుపెట్టిందా - దాన్ని కత్తికో ముక్కగా కోసుకుతింటారు. లోకం తన మలినాన్ని కడుక్కొని- విసర్జించిన మురుగు నీరు, నిలువవుండే గుంట ఆ వాడ.

ముత్యాలి రక్షణ, ప్రహ్లదనం హెచ్చుగావున్న తుంటరి జట్కాతోలే సోములు తనమీద వేసుకున్నాడు. వాడంటే చాలామందికి భయం. తాగి వున్నాడంటే ఏమైనా చెయ్యగల కొమ్ములు తిరిగినవాడు. పొగరుబోతు. ముత్యాలి దగ్గరకుపోవాలంటే కొంచెం వళ్ళు దగ్గర వుంచుకోవాలి. లేకపోతే అంగబలం వుండితీరాలి. అందుకే ముత్యాలు నమిలి వుమ్మేసిన చెరుకు పిప్పిలా కాలేదు.

ముత్యాలు ముప్పైదాటిన ప్రౌఢ. తెంపరితనంలేనిది. మాటకారి కాక పోయినా కొంత నోరుగలదే.

ముత్యాలు బాగా సంపాదిస్తుంది. సోములు పెట్టినంత పెడతాడు. మిగ తాది పైసంపాదనే. ముత్యాలు చూడని సినిమా వుండదు. దగ్గు, తుమ్ము లేకుండా, కాంపౌండరు వెంకటేశ్వర్లు చేతిలో పడకుండా కాలక్షేపం చేస్తోంది.

అందుకనే ముత్యాలంటే మిగతా వాళ్ళకి కడుపుమంట.


ముత్యాలికి కడుపు వచ్చింది. ఆ వాడ వాడంతా, వారకాంతలందరూ యింతో అంతో సంతోషించారు.

ముత్యాలకి సోములు తెచ్చిన బెడ దని అనుమానం. "దీనితో తన సంపా దనపడిపోగలదు. దీనికి వేరేవుపాయం ఏముంది?" అనుకుంది ముత్యాలు. కడుపు తీయించుకుంటేనో! ఆ మాట తలుచుకుంటేనే ఒళ్ళంతా వణుకు పుట్టింది. "అంతకుముందు వెంకటే శ్వర్లు యిచ్చినమందు మింగి, కడు పుతోవున్న సింహాచలం ఏమైంది?"

నాగితో ఆలోచించింది ముత్యాలు. నాగి తాగి బండబూతులు వాగినా అప్పు డప్పుడు మంచి సలహా యిచ్చి సాయం చేస్తుంది. నాగి "మరేం ఫరవాలేదు" పొమ్మంది. తల్లివి కమ్మని ముత్యాలికి సలహా యిచ్చింది.

నాగిపేరం చెపితే అక్కడజేరే బోకిరీ వెధవలందరికీహడలు. తొడలు చరుచుకొంటూ రచ్చకెక్కిందంటే ఆ ఊళ్ళోవున్న సగంమంది బ్రతుకు బయటపడిందన్నమాటే. దానినోట్లో నోరుపెట్టి ఎవరూ గెలవలేదు. రోజులో సగభాగం తాగే వుంటుంది. ముత్యాలు ఎప్పుడోగాని తాగదు. తాగితే వెంకన్న తెచ్చిన తీపికల్లు తాగుతుంది.

ఏదైతేనేం ముత్యాలకి కడుపు వచ్చింది. ఆ మాట అలజడి రేకెత్తించింది, దాని ఖాతాదారులందరికీ అదో



పెద్ద చిక్కా తెచ్చి పెట్టింది. సోములు మాత్రం తన్ను పట్టిసిద్దే ఉన్నాడు.

కాలం గడచిన కొద్దీ ముత్యాలు ని ఖాలపించింది. ంది కూడా

మొహం వాచిపోయింది. డబ్బులుంటం లేదు. సోములు పారేసే అర్ధా పావలాతో ఏం తింటుంది? వాడేం కట్టుకున్న మొగుడా? ముత్యాలి ముఖం చూసేవాడే లేడు. వొళ్ళమ్ముకుంటేనే గాని గడవని బ్రతుకాయెను!

అయాచితంగా తనలో ప్రవేశించిన జీవుణ్ణి తిట్టుకుంది. ఒంటో ఓపిక తగ్గింది. ఆయాసం పెరిగిపోయింది. శరీరం శుష్కించి కడుపు బరువై. దవడలు వ్రేలాడుతున్నాయి. డబ్బులిచ్చినవాడినలా సంతోషపెట్ట డానికుపకరించే చనుగవ పళ్ళు తప్పి గుండెలమీదికి జారింది.

వెంయాల చూలాయెను! ముద్దా, మురిపెమా, సంతోషమా, చట్టుబండలా?

ఏవరి ఆనందం కోసం తన గర్భస్థమైనదీజీవని విచారించింది ముత్యాలు.

లోపల కదలాడే ప్రాణిమీద విపరీతమైన అసహ్యాక, తన నోటిదగ్గర తిండి పడగొట్టిందే అనే కోపం ప్రబలాయి. కాని ఎంత కాదన్నా కడుపున కాసే కాయాయెను. ఏదో తెలియని పేగు సంబంధం పీకేది. ప్రాణంలో ప్రాణమనీ జాలి కలిగేది.

ఎవరో ఒకళ్ళు యింత తినడానికి పడేస్తున్నారు. పగలస్తమానం తోటి వాళ్ళతో ఏదోఒక సోదితో పోతోంది. వాళ్ళు కూడా లోపలున్న బిడ్డనే ఆడిపోసుకుంటున్నారు. అందులో బిక్ష తల్లులైనవాళ్ళు ఒకరిద్దరున్నారు. కాని ఆ వాడలో అడుగు పెట్టాక ఒక్కతె కూడా నీళ్ళాడలేదు. నీళ్ళాడితే డొక్కా డదనీ రోగ్గో కరక్కాయేననీ వాళ్ళకి బాగా తెలుసు. అందరికీ ఒళ్ళంతా రోగాలే. రోగబలమో, కంపౌండరు వెంకటేశ్వర్లు యిచ్చిన మందుబలమో గాని ఒక్క మోడైనా చిగర్చలేదు. ఆ నరకంలోకి గార్భగ్యుల్ని మరి తేలేదు.


ఒక రోకనాడు పాత సంబంధం మర్చిపోలేక ముత్యాల్ని పలకరించి పోయాడు. పోతూ పోతూ ఓ రూపాయి చేతిలో పడేసి పోయాడు. వాడి ముద్దింకా తీరలేదు. "ఇంకా ఎన్ని నెలలు" అన్నాడు. "ఇంకెంత మావాం రెండు మూడు నెలల్లే!" అంది ముత్యాలు.

ముత్యాలు సరసాలాడుతూ ఎవడితో నో కనపడగానే సోములికి కోపం పెరిగిపోయింది. తాగిన మైకంలో సొంత పెళ్ళాన్ని గదమాయించినట్టు గదమాయించాడు ముత్యాల్ని.

సోములు డబ్బు యివ్వటంలేదనీ, తన మూలపడగానే చూడటం లేదనీ ముత్యాలు సమాధానం గట్టిగానే చెప్పింది.

సోములు వొళ్ళు వాచేలా కొట్టాడు.

ఆ మాన్నాడు బ్రతిమాలాడు. ముత్యాలికిదంతా నచ్చలేదు, అనలీ



వృత్తిమీదే విసుగుపుట్టింది. ముత్యాలు మొదటిసారిగా బయట ప్రపంచాన్ని గురించి ఆలోచించింది. వేరే విధంగా బ్రతకడాన్ని గురించి అనుకుంది. అవ్వేళ పగలు రిక్షా వీరాస్వామితో పనికోసం ఊరిసపడింది ముత్యాలు. ఏ అమ్మో తిండీ, పాతాపెట్టి నెలకు నాలుగు రూపాయిలిచ్చి చాకిరీకి పెట్టుకుంది ముత్యాల్ని.

నాలుగు రోజులు చేసేసరికి ముత్యాలికి పనిలో సులువు తెలిసి రాలేదు. ముత్యాలు పగలు పని చేస్తోంది. రాత్రులు నిద్రపోతోంది. ఇది చాలా పెద్ద మార్పు. ఒకప్పటి పనంతా రాత్రి, నిద్రమాత్రం పగలు. ఈ బ్రతుకులో ముత్యాలికి కొంత సుఖం ఉందనిపించింది. పగలల్లా గొడ్డు చాకిరీ చేసినా రాత్రి కన్నుమూస్తే హాయిగా నిద్రపడుతోంది.

ముత్యాలి ధోరణి సోములికి బాగో లేదు. అయినా దాని బ్రతుకది బ్రతుకుతోంది పొమ్మనుకున్నాడు - అలాగే ఈ నాలుగు నాళ్ళు బ్రతకనీమను కున్నాడు సోములు.

తను కనబోయే వాడిమీద ముత్యాలి కూడా ప్రేమ కలిగింది. తినేటప్పుడు తను తింటూన్నట్టు కాకుండా పొట్టలో ఉండి యాతనపడే బిడ్డకి పెడుతూన్నట్టు తోచేది. అందులో ఏదో సంతృప్తి!

మొదట్లో ఏదో వద్దనుకున్నా పిల్ల

లంటే తెలీని మక్కువ ఏర్పడింది. సృష్టి తన పరిరక్షణకోసం - ఏర్ప రచుకున్న కవచం లాంటిది తల్లి ప్రేమ.

ముత్యాలికి నెలలు నిండాయి. ఇల్లు కదల్లేక పోయింది. కాంపౌండరు వెంకటేశ్వర్లు ఎరుకల వెంకమ్మ చూస్తున్నారు. వెన్ను ముదిరినకాన్పు. తల్లికి వంటో పట్టులేదు. ఏలాగో గండం గడచి పిండం బయట పడింది.

ముత్యాలి కొడుకు గట్టిగా నాలుగు పౌన్లుకూడా ఉండడు. నాగిగి సాయం చేసింది పురిటికి. పని చేయించుకున్న యిల్లాలు పిడికెడు పాతబియ్యం, పాత కోక వీరాస్వామి చేతికిచ్చి పంపింది. ఆనెల నాలుగు రూపాయలూ కాంపౌం డరు మింగేసాడు.

సోములు జబ్బుపడి బాగా తీసి పోయాడు. కదలడం మానుకున్నాడు. ముత్యాలు ఓ పదిరోజుల్లో కొంత కోలుకుంది. జ్వరం కాయలేదు వచ్చే రోగాలుకూడా దాని పరిస్థితికి హడలి పారిపోయాయి కామోసు!

ముత్యాలు తన పంటిని కరచిపెట్టు కుని, పాలు తాగేందుకు ప్రయత్నించే కసిగందును చూసి మురిసిపోయింది. దానిలో ఏ మూలో దాగిఉన్న మాతృ త్వం కట్టలు త్రెంచుకుని ప్రవహిం చింది.

"ఈడు సూడవే నాగీ! బుగ్గమీద సొట్టా ఆడూను." తన సంతోషాన్ని నాగితో పంచుకో జూసింది ముత్యాలు.

"ఏడిగాడు ఎదవసన్నాసి — నీ కడుపుమీద దెబ్బ కొట్టాడు," అంది నాగి విసుక్కుంటూ.

ముత్యాలు కొళ్ళు వచ్చి ఆరాక, ఆ వాడ వదిలిపోదామనుకొంది. అక్క డుంటే కాకులు పొడుచుకు తిన్నట్టు తింటాయి అలవాటుపడిన రాబం దులు.

ఆవేళ ఊళ్ళో ఏదో పండుగ హడా వుడి. ఎక్కడివాళ్ళూ అక్కడ జేస్తు న్నారు. పగలల్లా తిరధం సాగింది. జీళ్ళ దుకాణాల దగ్గరున్నండి, రంగుల రాట్నంపరకూ వచ్చాయి. సినీమాల కోసంకూడా జనం ఎగబడ్డారు.

రాత్రి పదేసరికి వానజల్లు పడటం ప్రారంభమైంది. ముత్యాలున్నవాడలో ఎవ్వరికీ తీరిక లేదు. అంతా సంపా దనలో మునిగిపోయారు. ముత్యాలు మాత్రం నులక మంచంమీద పడుకొని కునుకు తీస్తోంది. ముత్యాలి కొడుకు నోట్లో వేలేసుకొని మగతగా చీకు తున్నాడు.

ముత్యాలి పూరిపాకలోకి తలుపు తోసుకొని ప్రవేశించాడు — ఓ పాత ఖాతాదారుడు. వాడి వెనగ్గా మరోడు చేరాడు. ఒంకరిగా పలకరింపు లయ్యాక - దీపపువత్తి ఎగసన తోసాడు.

మోసం

మారేమండ సీతారామయ్య

ఆమె ఎలా పరిచయమైందో మరిచిపోయానుగాని, పరిచయమైన ఆమెను మాత్రం మరిచిపోలేకుండా వున్నాను!

ఆమె ఎన్ని సంవత్సరాల క్రితం నా హృదయ వీధిలో ప్రవేశించిందో మర్చిపోయానుగాని, ఆ పరిధి అంతా ఆమే ఆక్రమించిందనే విషయం మర్చిపోలేకుండా వున్నాను!

గత రెండేళ్ళనుంచి మా పరిచయం మేరు పర్వతంలా పెరిగిపోయింది. మర్చిపోలేని ఎన్నో మధుర సంఘటనలు మా పరిచయాభివృద్ధికి మైలురాళ్ళయ్యాయి!

ఆమెను నేను పూర్తిగా నమ్మాను.

సంపూర్తిగా విశ్వసించాను.

ఆమే నా సర్వస్వం అనుకున్నాను, ఆమెతో నా బ్రతుకు బాటను బంగారు బాటగా మార్చాలనుకున్నాను. ఆమెను నా జీవిత భాగస్వామిగా ఎన్నుకోవాలనుకున్నాను,

కాని ఇంతలోనే ఆమె మోసం చేస్తుందనుకోలేదు.

ఐనా ఎవరో అన్నట్టు ఆడదాన్ని నమ్మమని ఎవరు చెప్పారు?

అసలు ఆమె ఇలా మారిపోటానికి కారణం?

ఏమో! ఆమెకే తెలియాలి.

కిటికీలోంచి తొంగిచూశాను.

వాళ్ళ డాబామీద నిలబడి ఆమె నా గదికేసి చూస్తోంది.

డాబామీద నిండుగా అందంగా చక్కటి పందిరి వేసారు. పందిరిలో

కుర్చీలు పేర్చారు. నాలుమూలలా ట్యూబులైట్లు అమర్చారు. ప్రతిఒక్కరి మొహంలోనూ సంతోషం ముద్రవేసు కుంది.

పట్టుచీరలలో వాళ్ళ పెద్దవాళ్ళు హడావిడిగా తిరుగుతున్నారు. చూడ ముచ్చటైన పరికిణీలలో ఆమె చెల్లెళ్ళు హడావిడంతా తమదే అన్నట్లు తిరుగు తున్నారు.

ఆమె తెల్లటి గుంటూరు చీరపై గులాబిరంగు టెర్లిన్ జాకెట్టు వేసుకుని తలలో బొండు మల్లెలు తురుము కుంది!

నాకు పరిచయమైనప్పుడు సరిగ్గా ఇవే దుస్తులు ధరించింది.

ఏడాదినుంచి ఆమె నాకళ్ళముందే తిరుగుతున్నా నేను గుర్తించని, నివురు గప్పిన ఆమె అందాన్ని గుర్తింప గలిగేటట్లుచేసినదుస్తులు ఇవే! అందుకే ఆ బట్టలంటే నా కంత మక్కువ. ఈ బట్టలే ఎవరైనా వేసుకుంటే ఆమె చటుక్కున జ్ఞాపకం వచ్చేది.

ఇంకా ఆమె ఇటే చూస్తోంది.

ఇష్టంలేక పోయినా కోపంగా కిటికీ తలుపులు మూసివేసాను.

మాటమాత్రానికైనా "రేపు మా తమ్ముడి ఉపనయనమండీ" అని చెప్పద్దూ? మర్యాదకైనా పిలవద్దూ?

పిలిచినంతమాత్రాన పరుగెత్తుకెళ్ళి వాళ్ళింట్లో తిష్ఠవేస్తాననుకుందా? లేక పోతే వాళ్ళ తాహతుకు నేను తగనను కుందా?

వాళ్ళింట్లో జరిగే శుభకార్యం చూసే అర్హత అప్పుడు నాకు లేదని తెలుసు!

కాని ఆ శుభకార్యం గురించి వినే అర్హత వుందిగా?

పిలవటానికి స్త్రీగా స్వతంత్రం లేదనుకుందాం!

ఈ విషయం చెప్పటానికి స్వతంత్రం వుందిగా?

విషయాన్ని విడమర్చి చెపితే విన నటువంటి మూర్ఖుడ్నికాదుగా!

ఏమైనా ఈమధ్య ఆమె దృష్టిమారి పోయింది!

నాపై రోత పుట్టింది కాబోలు!

నాకుఅందంలేదు. నాలో ఏఆకర్షణా లేదు!

ఆమె అప్సరస!

నాకు చెప్పుకోదగ్గ ఆస్తిలేదు.


ఆమె ఎత్తుమారి చేతిబిడ్డ!

ఇక చదువు సంగతా?

విలువలేని దానిసంగతి పట్టించు కునే ఈ లోకంలో శూన్యం!

"అర్థము పురుషార్థము లోపల నుత్తమము. అర్థవంతున కసాధ్యము లోకమందేదియు గానము. కనుక పురుషుడు న్యాయము తప్పక ధనము సంపాదింపవలెను. ఇంత సంపాదించి తిని ఇంకేలయని తనియరాదు. బుద్ధి మంతుడు జరామరణములు లేవని వలె విద్యాధనములు గడించును."

బాల్యంలో వల్లె వేసిన చిన్నయ సూరి ప్రబోధం జ్ఞాపకం వచ్చింది.



సూరి అసూయకుడు కాబట్టే "ఇంత సంపాదించితిని ఇంకేల యని తనియ రాదు" అని చెప్పాడు.

కాని ఈ కాలంలో తృప్తిపడె మనిషెవ్వడున్నాడు?

పాపానికి పరిధులు లేనట్లే ఆశకు కూడా అంతులేకుండా పోతోంది; కాని నేను ఒకందుకు సంతోషిస్తున్నాను. సూరి "విద్యాధనములు" అని అన్నాడు. విద్యకు ధనంకంటే ముందు చోటిచ్చాడు.

చటుక్కున ఆమె వాదం జ్ఞాపకానికి వచ్చింది.

"మాస్టారూ! విద్యాధనములు అని సూరి ఎందుకన్నాడో తెల్సాండి? విద్య మీదుండే గౌరవం కొద్ది అనుకునే . పొరపాటు! ధన విద్యలు అని అంటే సమాసం పొందికగా ఉండదని విద్యా ధనములు అని అన్నాడు. సూరి—కాదా డబ్బంటే మోజే! లేక పోతే 'ఇంత సంపాదించితిని ఇంకేల యని తనియరాదు" ఎందుకు అని చెప్పాడు?"

ఈ వాదంలో నిజం లేకపోయినా త్రోసిపేయలేని వాదం! ఈ మాటలు ఆమె అన్నప్పుడు ఆమె తార్కిక దృష్టిని నేను మెచ్చుకున్నాను.

కాని ఇప్పుడు ఆమె సహజ ప్రవృత్తి అదే అని తెల్సిం తరువాత ఆ మాటల్లో అసహ్యం నాకు స్పష్టంగా బోధపడింది.

ఆమె మారిందని చెప్పటానికి ఇంత కంటే నిరూపణ ఏం కావాలి?

ఆమె మనుషులు వాళ్ళ మమతలు కంటే. ఆ మనుషులు సృష్టించిన డబ్బుకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోం దని చెప్పటానికి వేరే దృష్టాంతరం ఎందుకు?

ఊరుకాని ఊరు ఎక్స్కర్షన్ వెళితే తినటానికి హోటలు లేకపోతే. తన కేరేజిలో సగం పంచి ఇచ్చిన ఆమేనా ఈమె?

మాటవాలుగా జ్వరం వచ్చినా పథ్యం పుచ్చుకున్న మర్నాడే ఆమె గురించి రెండుమైళ్ళు పొలంగట్ల అడ్డుపడి చెరుకు పానకం తెచ్చినప్పుడు కృతజ్ఞత కళ్ళల్లో మెరిసి పోతూంటే "మాస్టారు! నా మాటంటే మీకు ఎంత ఇదండి! నా గురించి ఇంత శ్రమపడ్డారా? మీరు తెచ్చారు కాబట్టే పానకం ఇంత తీపిగా ఉంది." అంటూ మరిసిపోయిన ఆమేనా ఈమె?

"సినిమాకు వెడుతున్నాం రండి!" అనే సందేశం నాకు అందచేయటానికి డాబా ఎక్కి తన చెల్లెలుతో "మేం ఈ పూట మేట్నీ కెళతామోచ్చి" అని ఊరందరికీ వినిపించేలా నాకోసం అరచిన ఆమేనా ఈమె? కాలేజీలో ఏదో నాటకం వేయటానికి లాంగ్ బ్లాక్ గౌను నాకు కావలసివస్తే తన స్నేహితురాళ్ళ ఇళ్ళకుమండుటెండలో చెమటలు గక్కుతూ వెళ్ళి. చిట్ట చివరకు సంపాదించి "ఇదుగోనండి! ఇదేనా మీకు కావలసిన గౌను?" అంటూ నా గురించే శ్రమపడ్డ ఆమేనా ఈమె?

"నేను చెప్పకుండా మా ఊరెళ్ళా నని కోపం వచ్చిందిట కదండి! ఏమీ అనుకోకండి, చెప్పటానికి వ్యవధిలేక పోయింది మరి, మా ఊరెళ్ళాలని ఇష్టం లేకపోయినా తప్పలేదండి." అంటూ గమ్మత్తుగా ప్రాధేయపడ్డ ఆమేనా ఈమె?

"ఇంట్లో కొంచెం హడావిడిగా ఉండటంవల్ల ఉత్తరం వ్రాయటం ఆలస్య మైంది. కోపగించుకుంటున్నారా? గించుకుంటే ఓ కేక వెయ్యండి. ఆనక

రావోయే మీ ఆవిడమీద చూపిద్దువు గాని. అయినా అడ్వాన్సుగా నాకోవంద గ్రాసులు ఇస్తావేంటి?" అంటూ చమత్కారంగా ఉత్తరాలు వ్రాసిన ఆమేనా ఈమె?

కాదు! ముమ్మాటికి కాదు!!

ఆనాటి ఆమె ఈనాటి ఈమెకాదు!!!

ఆమె మూర్తీభవించిన ప్రేమ మూర్తి! నా హృదయరాణి.

ఈమె డబ్బు అనే వలయంలో చిక్కిన విషపురుగు,

అంతస్థు, హోదా, ఆస్తి మొదలైన సుడిగుండాల్లో దిక్కూ మొక్కూ లేకుండా తిరిగే కెరటం!

కిటికీ తలుపు అయిష్టంగానే తెరిచాను.

ఆమె అక్కడ లేదు!

ఆమె అక్కడే నిల్చి నాకోసం నిరీక్షించి ఉంటే నాకు కొంత శాంతి లభించేది.

కాని అలా జరగలేదు!

నాలో ఒక్కసారి ఏదో తెలియని విచారం, నిర్లిప్తత, ఉదాసీనత, ఆవేదన, అసహనం, ఆరాటం ఇంకా మాటల్లో వెలువరించలేని విరుద్ధ భావాలు కలిగాయి.

జరగబోయె ఆ శుభకార్యం ఒక్కసారిగా ఏ అవాంతరంవల్లో ఆగిపోతే బావుండుననిపించింది.

పరిసర ప్రపంచం ఒక నిశ్శబ్దమైన శ్మశానంగా మారిపోయి, చుట్టూ అంధకారం వ్యాపిస్తే ఆ శ్మశానంలో, ఆ అంధకారంలో కట్టబడిన గోరీలమీద విశ్రాంతి తీసుకోవాలని పించింది!

దూరంగా ఎక్కడికో ఎవ్వరూలేని ఎత్తైన ఓ ప్రదేశంలోకి పారిపోయి, ఆకాశంలో మినుకు మినుకు మనే నక్షత్రాలను చూస్తూ ఆ నక్షత్రాలలో ఐక్యం అయిపోవాలనిపించింది!

"నీరో" లా ప్రపంచం భగ భగ మనే మంటలలో మలమలా మాడిపోతుంటే చూస్తూ బుల్ బుల్ వాయించుకోవాలనిపించింది!

రైల్వే స్టేషనులో ఉన్న బ్రిడ్జి ఎక్కి చుట్టూ ఉన్న ప్రదేశాన్ని, దూరంగా కల్సిపోటానికి ప్రయత్నించే రైలు పట్టాలను, చేసిన గుసగుసలో కుళ్ళిపోయినా కళ్ళు తెరుచుకునేందుకు జంకని యౌవ్వనాన్ని, కాలువలో ప్రతిఫలించే రోడ్లమీది ట్యూబ్ లైట్ల కాంతిని చూస్తూ ఓశిలా ప్రతిమ అయి పోవాలనిపించింది!

అయోధ్యరామయ్య చెరువుగట్టున ఉన్న పాడుబడ్డ సున్నపు బట్టీ పై భాగంలో కూర్చొని, దాపులో రాళ్ళు దోసిలినిండా తీసుకుని కసిగా క్రిందకు విసురుతూ ఆకలితో అక్కడే మాడి చావాలనిపించింది!

నిర్జనమైన ప్రదేశంలోకి పోయి వెక్కి వెక్కి ఏడ్చి, పిచ్చిగా, బిగ్గరగా నాకు వచ్చిన భాషలన్నిటిలోనూ ఆమె చేసిన మోసం గురించి అరవాలనిపించింది!

విభిన్నములు, వ్యతిరేకములు


NEW! SUPER Surf
FOR SUPER WHITENESS
అత్యంత ధవళంగా కనిపిస్తాయి కొత్త సూపర్ సర్ఫ్‌తో బాగా మాసిన చీరలు కూడా. ఆ చురుకు దనంగల నురుగు అత్యధికమైన శుభ్రముచేయు శక్తిని కలిగియున్నది. కష్ట సాధ్యమైన మీ ఉతుకుడును సులభ సాధ్యము కావిస్తుంది... అమితంగా మాసిన బట్టలనుగూడ ఎంతో తెల్లనగా చేస్తుంది, (తెలుపు చేసెడి పొడరు ఏదియు చేర్చ నక్కర లేదు.)
ఇంటిలో ఉతకండి. ఉతకండి సూపర్ సర్ఫ్‌తో, తక్కువ ధరగల చిన్న ప్యాకెట్లలో కూడ లభిస్తుంది.
కొత్త సూపర్ సర్ఫ్ అత్యంత అమితతెల్లగా ఉతుకుతుంది

అయిన భావాలు మిశ్రమవటంవల్లనే సాదా మనిషి ఒకోసారి గంభీరమైన వ్యక్తిగా కాని, లేదా హంతకుడుగాని, లేదా పిరికివాడుగాకాని లేదా మానసిక రోగిగాకాని మారిపోతాడట!

ఆమె గురించి ఆలోచించి ఆలోచించి మెదడు మొద్దుబారి పోయింది! చీకటిపడ్డా లైటువేసుకోవా లనిపించ లేదు ఆ క్షణంలో! వ్యధిత హృదయాలకు చీకటిలోనే శాంతి లభిస్తుందట!

* * *

కాలచక్రం రెండేళ్ళు ముందుకు కదిలింది.

వాళ్ళ డాబా మీద నిండుగా అందంగా చక్కటి పందిరి వేసారు. పందిరిలో కుర్చీలు పేర్చారు. నాల్గు మూలలా ట్యూబు లైట్లు వెలుగుతున్నాయి.

ప్రతి ఒక్కరి మొహంలోనూ సంతోషం ముద్రవేసుకుంది.

పట్టుచీరలలో వాళ్ళ పెద్దవాళ్ళు హడావిడిగా తిరుగుతున్నారు. చూడ ముచ్చటైన పరికిణీలలో ఆమె చెల్లెళ్ళు హడావిడంతా తమదే అన్నట్లు తిరుగుతున్నారు!

కాని జరుగుతున్న శుభకార్యం ఆమె తమ్ముడి ఉపనయనం కాదు!

ఆమె పెళ్ళి!

ఏ కిటికీ లోంచైతే నేను ఆమెను పరిశీలించానో, ఆ కిటికీలోంచే ఆమె వివాహవేడుక తిలకించవల్సి వచ్చింది.

నాడు ఆహ్వానింపబడని ప్రేక్షకుడ్ని!

నేడు ఆమెచే ఆహ్వానింపబడిన ప్రేక్షకుణ్ని!

ఆనాడు ఆ వేడుకను నేను నా కండ్లతో కన్నులారా చూసాను. కాని నేను అందుణ్ణి!

నా మానసిక నేత్రం మూసబడింది.

గాజు కళ్ళతో ఆ తంతుని చూస్తున్నాను.

పురోహితుడు ఆమెకు చదివే మంగళకర మంత్రాలు నాకు తుది ఘడియలలోని శైవనామస్మరణలుగా వినిపిస్తున్నాయి!

సంతోషంతో ఆమెకు ప్రయోగింపబడే బాజా భజంత్రీలు నాకు చావు మేళంగా వినిపిస్తోంది!

ఆమె ముఖంలో సంతోషం గంతులేస్తోంది.

నాకు దుఃఖం ముంచుకొస్తోంది.

ఒక్కసారిగా పీకపిసుక్కొని చచ్చిపోదామనిపించింది.

ఆపాలనుకున్న కన్నీరు అడ్డు లేకుండా కట్టలు తెంచుకొని కారుతోంది!

అలగ్జాండర్ పోప్ "కంపెన్ సెట్ మాన్" నా కళ్ళల్లో కదిలాడు.

బ్రహ్మన క్లాస్‌లో చెప్పిన ఆ పాఠం మనసులో మెదుల్తూ నన్ను చిత్రహింస చేస్తోంది.

"దజ్ అన్‌సీన్ అన్‌నోన్,

దజ్ లామెంటెడ్ లెట్ మి డై:

అండ్ స్టీల్ ఫ్రం ది వరల్డ్,

అండ్ నాట్ ఎ స్టోన్ టెల్ వేర్ ఐ లై."

"వద్దు" నేను చచ్చిం తరువాత నన్ను గుర్తుచేసే సమాధి కూడా నా కుండకూడదు. బ్రతికి తృప్తికి దూరమయ్యాను. కనీసం చచ్చైనా అది సాధిస్తాను. స్థిరనిశ్చయంతో నా మెదడు నా చేతులు చుట్టివేసాయి.

• • •

"ఏటి బాబు కలవరిత్తుండా! సీటీ ఇత్తంటే నా సెయ్యి నలిపేస్తారేంటి? అమ్మగారు మీకిచ్చారు." అప్పలమ్మ ఓ చీటీ నా చేతికిచ్చి తన చేతిని లాక్కుంటూ కేరేజీ టేబుల్ మీద పెట్టి వెళ్లిపోయింది.

ఒక్కసారి కళ్లు నులుముకున్నాను. చీటీ చదువుకున్నాను.

"అయ్యో! అలకేశ్వరరావ్‌గారు!

అంత కోపమైతే నేనెంత బాధపడతానో తెల్సా? తెల్సా? అఅఅఅ... మా తమ్ముడు మిమ్మల్ని పిలవటానికి నిన్న మీ ఇంటికొస్తే లెక్చరరుగారు కేరాఫ్ కాలేజీ ప్రొద్దుట్నించీ తీరిక లేదు. రెండు గంటలు నుంచీ ఇటు చూస్తారేమోనని డాబామీదే నిలుచున్నాను. హుం! అయ్యగారు పక్కేసి ఉంటారు! ఏం కలలు కంటున్నారో?

మీకు నా మీద చాలా కోపం వచ్చింది కదూ! అందుకే భోంచేయకుండా ఎనిమిదంకేసారు. భోజనంతో పాటు మీ కిష్టమని బొబ్బట్లు కూడా కేరేజీలో పంపుతున్నాను. తిని శాంతించండి. అన్నట్టు... సగం మిగల్చండోయ్! నేను కూడా క్కాముక్కాద్పుంటాను ఉంటా.

ఇట్లు
తమసొత్తు.

కిటికీ తెలుపులు తెరచాను.

తన దగ్గరున్న అనురాగమంతా రంగరించి తన చూపుల్లో గుమ్మరించి నవ్వులు కురిపిస్తోంది.

"పడినముద్ర చెరిగిపోదురో, షోగ్గాడ, పిల్లమనసు మారిపోదురో"

దూరంగా గాలిలో తేలివస్తున్న పాట నా చెవులకు అతిమధురంగా వినిపించింది.

•••



శ్రీ సామర్ల్యమును సినీ శుక సప్తతి కథలు

"గురువు నెత్తిమీద కాళ్ళు పెట్టి నిద్రపోయే శిష్యుడు గురువు కంటె ముందు లేవడం అసంభవం కదా - అంచాత గురువే ముందుగా లేచి శిష్యుని పాదములకు మ్రొక్కుచుండగా -" ఇంతవరకూ కథ చెప్పగానే ఫక్కుమని నవ్వి చంపక "చిలకరాజా ఎంత చెడ్డా గురువు శిష్యుని పాదములకు మ్రొక్కుడమేమిటి? ఇది నేనన్మమ్మను" అని కథలు చెబుతున్న చిలకరాజుకి సడెన్ బ్రేకు వేసింది. అంతట ఆ సినీశుకం "నేను చెప్పినది నిజమేసుమా - ఎందుకంటే శిష్యుడు లోకంలోని అజ్ఞానానికి చిహ్నంకదా - గురువు జ్ఞానానికి తెలివికీ ప్రతిబింబం అన్నమాట ఒప్పుకుంటావాలేదా - కనుక ఇప్పుడున్న సినీవాణి కచట్సమయంగా చెప్పబడుతున్న సాహిత్య సంగీతాల్లో తదితర లలిత కళలన్నింటిలో జ్ఞానానికి విలువే లేదు. జ్ఞానం అజ్ఞానం ముందు మోకరిల్లవలసిందే - ఇదే ఇప్పటి ధర్మసూత్రం. రాజకీయాల్లో చూడు - ఓటర్లు మెజారిటీ అజ్ఞానులు కదా. అటువంటి ఓటర్ల ముందు జ్ఞానులు తమ ధన కనక వస్తు వాహనాదులతో మోకరిల్లటంలేదా? పత్రికల సంఖ్యను పెంచే పాఠకుల్ని చూడు. వారిలో తెలివైన వారి సంఖ్య చాలా స్వల్పంకదా. మెజారిటీ పాఠకులు ఏది కావాలంటే అది

దేహాన్ని జాతీయంచేసి మనస్సును మాత్రమే

ప్రియుని కర్పించిన మిస్ మంజుల లేక 'జుంజుం' అను

మహా పతివ్రత పవిత్ర ప్రేమ గాథ!

వారికి సప్లయి చేయటంకోసం వారి కంటే జ్ఞానులైన కవి పండిత రచయిత లాదిగాగల చిత్రకారులూ తెల్లారి లేవగానే అజ్ఞానులైన పాఠకుల కాళ్ళపై బడి మ్రొక్కటం లేదా? ఈ లోకంలో జ్ఞానం అనగానేమి? జ్ఞానం అంటే డబ్బు. జ్ఞానం అంటే అధికారం. అది ఎవరిదగ్గర వుంటే వారికి మొక్కవలసిందే. ఇప్పుడు సినిమా వాళ్ళున్నారా- వారు పిక్చర్స్ తీస్తున్నారంటే ఎవరికోసం తీస్తున్నారు? ఎందుకోసం తీస్తున్నారు? కళకోసం తీయడంలేదుగదా! ఆదర్శాలకోసం తీయడంలేదుగదా! దేశాన్ని ప్రజల్ని వుద్ధరించాలని తీయడంలేదుగదా! డబ్బు కోసం తీస్తున్నారు. ఒక వాంప్ బట్టలు విప్పిగంతిందన్నా, ఒక పతివ్రత కష్టాలు పడిందన్నా, ఒక హీరో చెట్టెక్కి దూకాడన్నా, ఒక విలన్ క్రూరాతి క్రూరంగా హేయంగా నీచంగా ప్రతికే పాత్రలో జీవించాడన్నా, ఒక కవిగారు బూతుపాటలు రాశాడన్నా, మంగళ హారతులు రాశాడన్నా, ఇందులోని పరమార్థం డబ్బు! డబ్బు! డబ్బు! డబ్బు మంచినీ మానవత్వాన్ని పండించలేకపోవచ్చు. డబ్బుకి జాలీ దయా లేకపోవచ్చు. డబ్బులో సుఖ శాంతులు లేకపోవచ్చు. డబ్బు ఎక్కువ మంది ప్రజలను మోసగించి తక్కువ మంది ప్రజల సౌభాగ్యాన్ని పరిరక్షింపవచ్చు. కాని డబ్బులో దేవుడున్నాడు. అందుకోసమే పత్రికలూ పుస్తకాల వాళ్ళు కాని, సినిమా వాళ్ళు కానీ, రాజకీయ నాయకులు కానీ రెండు చేతులూ జోడించి అజ్ఞానులైన పాఠకులకూ, ప్రేక్షకులకూ, ఓటర్లకు మొక్కవలసి వస్తోంది. కనుక చంపకా ఇప్పుడీ గురువు తన శిష్యుడి పాదాలను నమస్కరించాడంటే దీని వెనుక యింత పరమార్థం దాక్కొని వుంది., అని సినీశుకం గురువు శిష్యునికి నమస్కరించడంలో కల అభ్యంతరాన్ని త్రోసిపుచ్చింది. అప్పుడు చంపక మందస్మిత వదనారవిందయై "శుకోత్తమా!: మంత్రిప్రియుండగు తాటాకుల వెంకటరెడ్డి తహతహలాడుతూ వున్నాడేమో- పోయివచ్చెద. నన్నాశీర్వదించి పంపు. నా మనస్సు తాటాకుల వెంకటరెడ్డిని తగుల్కొని వున్నది." అని సర్వాభరణ భూషితురాలై తక్కుతూ తారుతూ బయల్దేరబోవ "కసిని ముగ్గురు ప్రొడ్యూసర్లను ఒక డైరెక్టరును ఒక రాజకీయ నాయకుని మంచం క్రింద దాచిన మంజుల కథ వినిపో-

---

సముద్రాల అలల జోరె
స్వాతి ముత్యాలు
కావ్యసౌరు కరిగిపారె
సినీగద్య సత్యాలు

నీకా ధైర్యమూ చాక చక్యమూవుంటే నీవూ అలాగె చేద్దుగాని. మంజుల కున్న తెలివితేటలు ఓ విమాన సుందరీ చంపకా నీకు వున్నాయా" ప్రశ్న వేసింది. అప్పుడు చంపక వెనక్కు తిరిగి "కవిని ముగ్గురు ప్రొడ్యూసర్లను ఒక డైరెక్టరును ఒక రాజకీయ నాయకుని మంచంక్రింద దాచిన మంజుల కథ చెప్పు చిలకరాజా" అని బతిమాలగా సినీశుకం యిలా ప్రారంభించింది.



క, ప్రొ, డై, రాలను మంచంక్రింద దాచిన "మంజుల" కథ

ఒక క్రయిం థ్రిల్లర్ చిత్రంలో దొంగల నాయకుడి గుహలో రాకుమార్తె "జుంజుం"ను విలన్ బలవంతం చేస్తూంటాడు. 'జుంజుం'కి ఒక చెంపన మానభంగం జరగబోతూంటే దొంగల గుహలో అడవి జాతుల వారందరూ మాదిగ డప్పుల లాటి బ్యాక్‌గ్రవుండ్ మ్యూజిక్కు భయంకర నృత్యం చేస్తూంటారు. తప్ప తాగి అటువంటి సమయంలో కథానాయకుడు జగదేక శూరుడు 'జుంజుం'నుపాతకాలపుమంచంమీదకు చేరుస్తూండగా 'ఆగు నీచుడా ! నీపాపం పండింది. భయపడకు జుం-జుం- నా చేతిలో వీడి పని సరి' అని జబ్బచరిచి మంచంమీదకు ఒక్కదూకు దూకి విలన్‌తో స్టంటుచేసి 'జుం-జుం'ను ఎత్తుకుని గుహలోంచి గుర్రంమీదకు దూకి లాంగ్ షాట్‌లోకి వెళ్ళిపోతాడు.

అప్పుడా సీన్లో విలన్‌గా నటించిన నాగరాజుది నిజ జీవితంలో చాలా కోమలమైన హృదయం. అతను విలను వాడెంత మాత్రంకాడు. రాకుమారి బెజవాడలో పియ్యూసీ చదువుతూ ప్రేంకుమార్ అనే అరడుగుల హీరోతో మద్రాసు పారిపోయొచ్చేసింది. ప్రేంకుమార్‌తో కొన్నాళ్ళు ప్రేమ సయ్యాటలు జరిగాక అతను ఆమెను హోటల్లో వదిలేసిపారిపోలేదు. జాగ్రత్తగా పువ్వులో పెట్టినట్లు, వాళ్ళ

ఊళ్ళో చిరుతపులి - మద్రాసులో మార్జాలంగా మనుగడ సాగిస్తున్న 'చౌదరీ, చౌదరీ అండ్ బ్రదర్స్" వారికి 'మనూడుపిల్లే' మల్లెపువ్వులా చూసుకోమని వప్పగించి వెళ్ళిపోయాడు, 150 వేల కట్నంతో సంబంధం వచ్చినట్లు కబురొచ్చినందున. పువ్వును మొట్టమొదట వాసన చూసింది ప్రేంకుమార్ అయితే దానిని కంపెనీ ఆస్తిగా వాడుకున్నది 'చౌదరీ, చౌదరీ అండ్ బ్రదర్స్. ఆయిల్ మర్చంట్స్, టుంకురామచెట్టి వీధి, మద్రాసు. 101'. అక్కడ మిస్ మంజుల పగలు టైపిస్టూ రాత్రి కథానాయకి. ఆ జీవితంనుండి ఆ బెజవాడ అమ్మాయి చాలా పాఠాలు నేర్చుకుంది. లోకం గురించీ లోకంలోని మనుష్యుల మంచిచెడ్డల గురించీ చదివింది. ఎవరికీ చవకయ్యకూడదు. ఎవర్నీ నమ్మకూడదు. ఈ బ్రతుకులో లాభనష్టాలకే ఎక్కువ ప్రాధాన్యంవుంది గనుక మనకునష్టంకలిగించి (మాననష్టాలైనా సరే) యితరులకు లాభం కలిగించే పని మనం చస్తేచేయకూడదు. మనకు లాభం కలిగించే పని ఎన్నడూ మానకూడదు. అలా చేతులు మారి మారి 'మంజుల' ఒక పెద్ద కథానాయకుడి ముఖ్య స్నేహితుడి బావమరదికి టెంపొరరీగా ప్రియురాలై 'సినిమా' అనే స్విమ్మింగ్ పూల్‌లోకి బేదింగ్ కాస్ట్యూమ్‌లో వురకడానికి సిద్ధంగా వుంది.

బెజవాడ నుంచి పారిపోయి వచ్చేసిన ఒక ఏడాది ఏడ్నర్థంలో మిస్ మంజులకు శరీరాభిమానం పూర్తిగా నశించిపోయింది. ప్రేంకుమార్ 150 వేల కట్నంలో వచ్చిన సంబంధం కోసం తన్ను వదుల్చుకొందుకు చౌదరీ చౌదరీ అండ్ బ్రదర్స్‌తో టైపిస్టు గర్ల్‌గా ఉద్యోగం వేయించి మళ్ళీ వస్తానని చెప్పి గుమ్మందాకా తీసుకెళ్ళి తలుపుచాటున ముద్దెట్టుకుని టాక్సీ ఎక్కి వెళ్ళిపోయినపుడు బాత్రూంలో కెళ్ళి ఘొల్లుమని ఏడ్చేసింది. తర్వాత ఎప్పుడూ చిరునవ్వే కాని ఏడ్చిన పాపానపోలేదు. ప్రేంకుమార్ వెడ్డింగ్ కార్డ్ వస్తే ఆ క్రితం రాత్రి ఒక గుజరాతీ సేఠ్‌తో కాలక్షేపంచేసి సంపాదించిన నూటయాభైకి తన పర్సులో వున్న యాభై కలిపి మంచి ఉంగరం కొని పార్సెలుచేసి పంపించింది. తరువాత ప్రేంకుమార్ భార్యతో మద్రాసు వచ్చినప్పుడు భార్యను చుట్టాలింట్లో వదిలేసి మిస్. మంజులతో సరదాగా గడిపేవాడు. ప్రేమకుమార్‌తో నాగరాజుకూడా వచ్చేవాడు. వస్తే నాగ

ప్రబంధ శృంగార భృంగ
డాక్టరు సి. నా. రే.
అలా యిలా పొంగు గంగ
గమనం వహ్వారే

సినీ శతకం చెప్పిన సామెతలు - సూక్తులు

ఎగస్ట్రా వెయ్యడానికి కనివెళ్ళి
ఏడ్నెల్లు కడుపుతో వచ్చిందిట !

...

సినిమా పిచ్చి కుదిరింది
రోకలి తలకు చుట్టమన్నాట్ట -

...

చూస్తే సినిమాల్చూడాలి
వింటే సినిమాసాంగ్స్ వినాలి !

...

కళ్ళు సినిమా కేడిస్తే
వీపు దెబ్బల కేడ్చింది.

...

ఎద్దు మాట్నీకంటే
దున్న ఫస్టు షో కంటుంది.

...

సగం సినిమాచూసి మేనత్త వరసన్నట్లు

...

చూడగా చూడగా సినిమాల్చేదు.

రాజా బయటపేషన్స్ఆడుతూకూర్చునే వాడు. గదిలో మిస్. మంజులా ప్రేంకుమార్‌లు అనిర్వచనీయమైన ఆనందానుభూతిలో తేలియాడేవారు. 'నువ్వు చాలా వండర్‌ఫుల్‌గా వుంటావు మంజులా అనేవాడు! పెళ్ళాన్ని సాధ్యమైనంత వరకూ మర్చిపోవటానికి ప్రయత్నిస్తూ ప్రేంకుమార్- తరువాత మంజులకు సీరియస్‌గా జబ్బుచేస్తే ఆసుపత్రిలో నీ తాలూకు బంధువుల పేరు చెప్పమంటే నాగరాజు పేరూ అడ్రసూ చెప్పేసింది అనుకోకుండా. ఎవరి అడ్రస్ యిస్తే ఎవరు వూరుకుంటారు? నాగరాజు విలన్‌గా స్థిరపడకముందు సినిమాల్లో ఎవో చిన్న చిన్న వేషాలు చాలా వేస్తూ వుండేవాడు. అతను వస్తూనే చిరునవ్వు నవ్వాడు.

"మీరు విలన్ కదా - ప్రతి సినిమాలోనూ కథానాయకి చివరిదాకా విలన్ దగ్గరే ఎక్కువ వుంటుంది కదా- అందుకే మీఅడ్రస్ యిచ్చాను!" అంది మిస్ మంజుల. మంజుల దగ్గర మంచి మనసుంది. అది యింకా అమ్ముడు పోలేదని నాగరాజు గుర్తించాడు. ఆ ఆసుపత్రి నుంచి తిన్నగా విలన్‌తో అతని బసకు వెళ్ళిపోయింది మిస్ మంజుల. అక్కడ నాగరాజు రక్షణలో వుంటూ నాగరాజుకి సహాయం చేయడం కోసం అతనికి తెలియకుండా ఒకపెద్ద కథానాయకుడి ముఖ్య స్నేహితుడి బావమరదికి టెంపొరరీగా ప్రియురాలై నాగరాజుకి మూడు నాలుగు మంచి పిక్చర్లలో విలన్ అసిస్టెంటుగానో విలన్‌గానో కంట్రాక్టులు వచ్చేట్లు చేసింది- లోకంలో ప్రేమ అనేక రకాలుగా వుంటుంది. మిస్ మంజుల నాగరాజును ప్రేమించిందని అంటే నవలా రచయిత్రులు గ్రంథకర్తలూ నవ్వుతారు. నిజమైన ప్రేమ ఆమెకు కలిగినప్పుడు అర్పించటానికి ఆవిడ దగ్గర పనికిరాని శరీరం వుంది. దానిని ఇతరులకు అర్పించి ఆ ఫలితాన్ని గోప్యంగా నాగరాజుకి ధారపోసింది. కాని అనుకోకుండా చిలక కొరికిన జాంపండును రుచి చూసిన ఒక వనజ్యోతీ పిక్చర్స్ ప్రొడ్యూసరు మంజులనే కథానాయికిగా పెట్టి "అగ్గిపిల్లి" అనే చిత్రం తీయాలని సాహసించాడు. అగ్గిపిల్లి చిత్రంలో మంజుల పక్కన నటించడానికి పెద్ద కథానాయకుడు చప్పున ఒప్పుకున్నాడు. ఆయనకు 53 సంవత్సరాలు. దవడలు జారిపోయాయి. కళ్ళు లోతుకు పోయాయి. జుట్టు నెరిసిపోయింది.

ఏసబాప కొసరాజు

పల్లెపదం బిగువు

తెలుగు కవులనుడి మోజు

పాటల వధువు

పొట్ట వచ్చేసింది. కాని షూ టిం గ్ సమయంలో ఇంజక్షన్‌లూ మందులూ అవీ పుచ్చుకుని వాటి ప్రభావం వలనా నీటిలో దూకిన కథానాయకిని రక్షించడం కాని కొండలమీదా, మెట్లమీదా, గోడల మీదా నిలబడి కత్తియుద్ధాలూ అవీ చేయటంకాని నటిస్తున్నాడు. మంజుల మన ముసలి కథానాయకుడికి షూటింగ్ వేళల్లో కథానాయకిగానూ బయట నర్స్ గానూ చెలికత్తెలానూ నమ్రతగా ఎంతో ఆపేక్షతో సేవలు చేసేది. ఆ కథానాయకుని సంతోషపెట్టి అతనిచేత చెప్పించి నాగరాజుకి బిజీ షెడ్యూలు ఏర్పాటు చేసింది. స్త్రీలకు అభిమానం అంటూ ఏర్పడాలి కాని అది కుదిరితే వారు చేయలేని పని అంటూ వుండదు. అమృతాన్ని వర్షంలా కురిపిస్తారు, నాగరాజుకి అనుమానం వేసింది. అది తనకు అదృష్టమని నమ్మలేక పోయాడు. ఎవరిదీ అమృతహస్తమని కూపీలు లాగాడు మిస్. మంజుల అదృశ్య హస్తమని ఆచూకీ తెలి సింది. నాగరాజు తల తిరిగిపోయింది. అతనువెళ్ళి సరాసరి మిస్. మంజులను కౌగలించుకొని ఏడ్చేసాడు. నా కేమీ తెలియదు పొమ్మంది ముందు. నీకు నే నేమీ చేయలేదు నీ అదృష్టం నీది అని బుకాయించింది. నువ్వే నా అదృష్టానివని చేయి పుచ్చుకున్నాడు. దూరంగా తోసేసింది. నిన్ను నేను పెళ్ళాడతా నన్నాడు. బిగ్గరగా నవ్వే సింది. ఇక్కడదాకా కథ చెప్పి సినీ శుకం చంపకను యిలా ప్రశ్నించింది "చంపకా! నీ ప్రియుడు తాటాకుల వెంకటరెడ్డిని చేరాలని తహతహలాడు తున్నావు కదా! ఈ ఒక్క సంగతి చెప్పు - మిస్. మంజుల విలన్ నాగ రాజు పెళ్ళి చేసుకోమంటే ఎందుకు నవ్వింది?" అని.

"నా కు తె లి య దు. నువ్వే చెబుదూ...." అంది చంపక.

"అయితే విను, నాగరాజు ఎంతో ప్రేమతో పెళ్ళి చేసుకుంటానని చెప్ప టానికి కానుకలతో వచ్చి తలుపుతట్టే సరికి మిస్. మంజుల చిత్తుగా తాగేసి వుంది. గదిలో ముగ్గురు ప్రొడ్యూసర్లూ ఒక డైరెక్టరూ ఒక కవీ వున్నారు. ఒక రాజకీయ నాయకుడు మంచంమీద పడుకుని మంజులను చెంగుపట్టుకుని లాగుతున్నాడు. అతడ్ని విదల్చుకుని మంజుల పాడుతూ డ్యాన్స్ చేస్తోంది.

"పో పోరా పొమ్మంటే పోరే" మని పాడుతోంది. పాడుతూ నవ్వుతూ నాగరాజుకేసి చూస్తోంది.

నాగరాజుకి వాళ్ళందర్నీ పీకపిసికి చంపెయ్యాలన్నంత కోపంగావుంది. సినిమాలో విలన్ కాని జీవితంలో చాలా మెతక, నిదానస్థుడు, కాని నాగ రాజుకి చాలామంది ఆడాళ్ళతో కొద్ది కొద్దిగా పరిచయం వుంది. అతను అస్ఖలిత బ్రహ్మచారియేమీకాదు. అలాగే "జుంజుం" రాకుమారి పాత్ర ధరించిన మంజులకూడా. మిస్. మంజుల తన కేమీకాదు. ఆమెపై తన కెలాటి

హక్కూలేదు. ఆమె తనకి నిజమైన ప్రేమ ఎలా వుంటుందో శాంపిల్ చూపించింది. ఈ దేశంలోని లక్షలాది పతివ్రతలూ రచయిత్రులూ కవిగాళ్ళకూ మచ్చుకు కూడా ఎలా వుంటుందో తెలియని ప్రేమను తనపై కురిపించింది. ఇదీ అజ్ఞాత మనోజ్ఞంగా." అని సినీ శుకం తన కధను పూర్తిచేసి చంపకవైపు తిరిగి "చంపకా, చెత్త కుండీలోకి విసరేసిన తులసి మొక్కలాటి స్త్రీ మిస్. మంజుల నరకంలో చంద్రవంకలాటి మనసు గలమగువ. మిస్ మంజుల నాగరాజును ఎందుకు పెళ్ళిచేసుకోలేదో చెప్పగలవా ?" అని అడిగింది. అప్పటికే చంపక చెంపలు చెరువులయేలా ఏడుస్తోంది. ఏడుస్తూనే "అవును మిస్. మంజుల నాగరాజును ప్రేమించింది. అందుకే అతడ్ని పెళ్ళి చేసుకోవడానికి నిరాకరించి తనపై జుగుప్స రగిలించడానికై క, ప్రొ, డై, రాలతో ప్రోగ్రాం పెట్టుకుంది" అని చెప్పటం పూర్తికాగానే తొలికోడి కూసింది. తెల్లవారింది. అయ్యో సినీ శుకంవల్ల ఒక నైటు వేస్టాయెనే అని చింతిస్తూ చంపక అను విమాన సుందరి ధరించిన అభిసారిక దుస్తులనుతీసి పగటి వేషాన్ని ధరించింది. సినీశుకం మర్నాటి స్టోరీ గురించి థింక్‌చేయసాగెను.

(సశేషం)

ఆత్రేయ, సరసరాజు

నాటక రచన

సంభాషణ రంగరాజు

జీవన వచన



సినిమా

అన్న "అమాయకుడు"
తమ్ముడు "బుద్ధిమంతుడు"

మాధవయ్యతో- దేవుడు మాట్లాడతాడని కొందరంటారు. కాదు, మాధవయ్య వట్టి మెత్తనివాడు, 'మరింత మతిమాలినవాడంటారు మరికొందరు. కాదు, మాధవయ్యా గట్టివాడే- ఆ భక్తంతా ఒక నాటకం అంటారు మిగతావాళ్లు. సాక్షాత్తూ, ఆ కృష్ణ పరమాత్ముడే కన్పడి "నేను లేను. వట్టి భ్రమని, నన్ను గూర్చి అదంతా నీవూహించుకొని భావిస్తున్నదే" అనంటే- ఆ మాధవయ్య అంగీకరించడు.

ఆలాంటి మాధవయ్య- ఉదయమే కొలనుకు నీటికెళ్ళాడు

అయ్యా ఒక్కఘడియ ఆగండి చెరువులో చారవగా దిగుతున్న గుమాస్తా రామలింగం పంతులు కోడండ రామయ్య ఆపారు



'బుద్ధిమంతుడు' లో నాగేశ్వరరావు

"ఏం? వర్జ్యం వుందా? కేవు గట్టాలా!" రామలింగం వెటకారంగా అన్నాడు.

"వారి స్నానం అయిపోయింది. వారు బైటకు రాగానే "

"ఒహో! మా అవార్లు కోసమా!" చులకనగా అన్నాడు రామలింగం.

"గుమాస్తాగారూ, మన పూరి పూజారికదా అని అలా చిన్నచూపు చూడటం పొరపాటు. ఆయన దుర దృష్టం కొద్దీ, మన అదృష్టం కొద్దీ - ఊళ్ళో మనలాంటివాళ్ళమధ్య తిరుగుతున్నాడు —"

"ఓహో! లేకపోతే ఆకాశంలో తిరిగేవాడా?

"అంతటివాడే. ఆయనకి దేవుడు పిలిస్తే పలుకుతాడూ అంటే ఆయన ఎంత గొప్పవాడో! ఎంత పుణ్యాత్ముడో!!

"ఆఁ పలుకుతాడు, నువ్వూ, నేనూ పెద్ద ఏని చచ్చినట్లు! పంతులూ నేనొకటి చెప్పనా! దేవుడు కన బడటం, మాట్లాడటం అన్నీ పచ్చి ఒబద్ధాలు. ఆ పూజారి అనాయకుడు గాడు. దేవాంతకుడు, ఎంత గడుసు దనం " రామలింగం అభినయిస్తూ చెప్పాడు.

ఇంతలో రాకేవచ్చారు బిందెభుజాన పెట్టకొని.

"ఏం సామిలూ - దండాలు" రామలింగం వెకిలిగా నండం పెట్టాడు.

"కృష్ణార్పణ" మంటూ మాధవయ్య తలొంచుకు పోతున్నాడు.

"సరేగాని, మన ప్రెసిడెంటుగారి పొడుంకాయ పోయింది. ఈ పూట దేవుడితో మాట్లాడినప్పుడు కనుక్కొని చెప్పరాదూ."


"మంచిది బాబూ అలాగే అడుగుతాను. ఈ లోగా మా నవయత్నంగా మీరు వెతకండి! పూజయ్యాక నేనూ వెతుకుతాను. పాహిమాం శ్రీకృష్ణా పాహిమాం" అంటూ మాధవయ్య వెళ్ళిపోయాడు.

"రామలింగం పెద్ద లేమన్నారో తెలుసా? ఆకాశాన్నిచూసి - వుమ్మేస్తే మన మొహంమీదే పడుతుందన్నారు" పంతులు కోదండ రామయ్య రామలింగాన్ని హెచ్చరించాడు.

"ఇదిగో ఆయన తెలివికి నువ్వు మురిసిపోకు. ఒక్కమాటగుర్తుంచుకో! నీకు, నాకూ, పూజారికీ ఆఖరికి ఆ గుళ్లో దేవుడికూడా ఇంత ముద్ద ప్రసాదించేవాడు శ్రీ మన ప్రెసిడెంటు శేషాద్రిగారు. ప్రత్యక్షదైవం - ఆయనకు మొక్కవయ్యా" అంటూ రామలింగం నీటిలో కెళ్ళేసరికి కాలుజారి పడ్డారు.

ఎడిటింగ్, రీరికార్డింగ్ పూర్తిచేసుకుంటున్న ఈ చిత్రం అక్కినేని నాగేశ్వరరావు పుట్టినరోజు సెప్టెంబరు 20 వ తేదీన విడుదల కానున్నది.

ఇంకా ఈచిత్రంలో నాగభూషణం,



సిపాయి చిన్నయ్య' లో నాగేశ్వరరావు, విజయ

కృష్ణంరాజు, సాక్షిరంగారావు, విజయనిర్మల సంధ్యారాణి, శాంతకుమారి, సూర్యకాంతం, మీనాకుమారి రుక్మిణి బేబీ బ్రహ్మాజి మున్నగువారు నటిస్తున్నారు గుమ్మడి, శోభన్‌బాబు అతిథి నటులు

కథ, మాటలు ముళ్ళపూడి వెంకటరమణ, పాటలు ఆరుద్ర కొసరాజు దాశరథి సినారె సంగీతం, కె వి మహదేవన్ ఛాయ ఎస్ వెంకటరత్నం, కళ జి ఎ సుబ్బారావు కూర్పు సంజీవి, దర్శకులు "బాపు' నిర్మాత ఎన్ ఎస్ మూర్తి

రేఖా అండ్ మురళీ ప్రొడక్షన్స్

"కథానాయకి మొల్ల"

"దొరవో ఎవరివో। నా
కొరకే దిగిన దేవతవో"

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి లిఖించిన యుగళ గీతం కమ్మని తేనియ లొలికిస్తుంది

పాట పూర్తికాగానే మొల్ల తన్మ

యశస్వంతో ఆ దేవుడి ఒడిలో వాలి
పోతుంది.

మొల్ల ప్రభూ!

దేవుడు - ఏం ?!

మొల్ల - యింకా ఎందుకీ జాగు ? నన్ను మీలో ఐక్యం చేసుకో ప్రభూ

దేవుడు - సుకుమారీ! నీవు నాలో ఐక్యం కాబోయేముందు నీవు గోపవరం వెళ్ళాలి నీ తండ్రి ఋణం తీర్చుకోవాలి బాధ్యతను పూర్తిచేసి, నీ జన్మ కారణాన్ని నిర్వర్తించాలి

మొల్ల - ఆ బాధ్యత లేమిటి ప్రభూ!



నాటకాల రాయుడు లో
కాంచన, నాగభూషణం

దేవుడు - నీకే బోధపడుతుంది

మొల్ల - మీ ఆనతి శిరసా వహిస్తాను

పతి ఆజ్ఞను శిరసావహించి - నమస్కరించిన మొల్లను ఆశీర్వదించి మాయమవుతాడా దేవుడు,


దుండగుల అగ్నిజ్వాలకు ఆహూతి అయిపోయినవని పేదవారి గుడిసెలు నిస్సహాయులైన ఆ గూడెం ప్రజలకు అండగా వారి ముందు పరాశక్తిలా నిలబడింది మొల్ల ఆమె నేత్రాగ్ని జ్వాల విలయతాండవం చేసింది. ధైర్యం పుంజుకుని ఆ గూడెం ప్రజలు ఆమె వెనుక కాగడాలు పట్టి నిలబడ్డారు అంతే___

"అన్యాయాలకు బలియైపోయిన
అనాధులారా రారండి"

ఆమె కంఠంతో శృతికలిపారు గూడెం ప్రజలు ఉద్రేకంగా. మొల్ల తిరుగుబాటు విశ్వరూపం దాల్చి దుండగుల ముందుకు సాగింది.

రెండవ షెడ్యూలు ప్రకారంగా ఔట్ డోర్ లో ఈ విషయ సన్నివేశాన్ని శ్రీశ్రీ వ్రాసిన కోరస్ పాటతో వాణిశ్రీ బృందంపై చిత్రీకరించటం జరిగింది.

వీలైనంత త్వరలోనే ఈ చిత్రాన్ని శోభాయమానంగా పూర్తిచేసి, శ్రీ లక్ష్మి ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా అశేష ఆంధ్ర ప్రజలకందివ్వాలనే నిర్మాత బి. పుషోత్తంగారి సంకల్పం



యన్. టి. ఆర్. ఆర్గనైజేషన్ ఆంధ్రా తుఫాను బాధితులకు యిటీవల రు 6 లక్షలు సమర్పించిన సందర్భంలో యన్. టి. రామారావు, ఎం. జి. రామచంద్రన్

అక్షర లక్షలు

శ్రీ ఎన్. టి. రామారావు తమ బృందంతో స్ట్రిట్ రాలీ ద్వారా, వినోద ప్రదర్శనలద్వారా వసూలు చేసిన తుఫాన్ బాధితుల సహాయనిధి 6 లక్షల రూపాయలను మద్రాస్‌లో జూలై 26 వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారికి, మద్రాసు ముఖ్యమంత్రి గౌ॥ శ్రీ కరుణానిధి ద్వారా, మైనారు పరిశ్రమల మంత్రి శ్రీ రాజశేఖర మూర్తిగారి సమక్షంలో సమర్పించారు. స్ట్రీట్ రాలీలద్వారా వచ్చిన చిల్లర బస్తాలను, వేదికపై పోగుగా 'పోసి

ఎన్నికోట్ల హృదయాల ఉదారత తోడుకీ ఉద్యమంలో సహకరించిందో పద్మశ్రీ ఎన్. టి. రామారావు వివరించారు

శ్రీ ఎం. జె. రామచంద్రన్ శ్రీ రామారావు ప్రజాసేవను కొనియాడారు కళాకారులు సామాజిక సేవతో విశిష్ట పాలుగా నిలబడం చాలా అవసరం అన్నారు

శ్రీ కె. జగ్గయ్య ఎం. పి. ఆహ్వానం పలుకుతూ సదస్యులకు శ్రీ రామారావు ఎప్పుడు మనందరి



ఎహో చిన్నయ్య లో

విజయలక్ష్మి

ప్రజాహిత కార్యాలకు తమ ఉద్యమాన్ని ఏ విధంగా నడిపారో వివరించారు తుఫాన్ పీడిత ప్రదేశాల కష్ట నష్ట వివరాలన్నీ కళ్ళకు కట్టినట్లు వివరించారు రాయలసీమ క్షామ సమయాన చైనా దురాక్రమణ సందర్భాన పోలీసు సంక్షేమ నిధి సేకరణకు శ్రీ రామారావు చూపిన పౌరధర్మాన్ని శ్రీ జగ్గయ్య వివరించారు

శ్రీ ఎన్. టి. రామారావు మాట్లాడుతూ తాము తలపెట్టిన యీ కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు తమతో సహకరించిన సాటి కళాకారులను సాంకేతిక వర్గాన్ని నిర్మాతలను పేరు పేరునా వేదికపైకి పిలిచి సభకు పరిచయం చేసి పూలమాలవేసి గౌరవించారు ఆయా కేంద్రాలలో యీ ప్రదర్శనలకు ఏర్పడిన స్థానిక సంఘాల పెద్దలను గూడా సభకు పరిచయం చేసి పుష్పమాలలతో గౌరవించారు వీరిలో దరికి యీ ప్రత్యేక నిధి సేకరణోద్యమం కలకాలం గుర్తుండే రీతిగా మెమెంటమ్స్ యిచ్చారు

ప్రజా హృదయాలలో శ్రీ రామారావు మూర్తిత్వం ఎంత ప్రగాఢంగా చిత్రించబడివుందో యీ ఉద్యమం ద్వారా ప్రతి కేంద్రంలోనూ వీరిని చూడ వచ్చిన ప్రేక్షకుల జైజై నినాదాలవలన తెలియగలిగింది అభిమానులు మరొకరి భుజాలపై కూర్చుని వారి అభిమాన నటుని ఆశీస్సులకోసం వచ్చేవారు ముదుస

లైనాసరే, కర్ర ఆసరాతోనో మరొకరి చేయూతతోనో ఆయనవద్దకు వచ్చి "నా తండ్రి .... వచ్చారా బాబూ మా వూరు" అంటూ ఆయన చూపిన జోలిలో తమ విరాళం వేసేవారు. చంటి బిడ్డలతో ఆ తల్లులు ఆయనదరికి చ్చి తమ బిడ్డలనాశీర్వదించమని, ను తెచ్చినసొమ్ములాయన జోలిలో రు. ఇటువంటి మహాద్భుత ృశ్యాలు వారిపొడుగునా కోకొల్లలు. న్. టి. ఆర్. ఆర్గనైజేషన్ ని్వ రామ కృషిఫలించింది కర్మిష్ఠి, కారణ జన్ముడు ఎన్. టి. ఆర్. కలలపంట ెలుగుజాతికే కన్నుల పండుగలా ోచింది. ధన్యుడు శ్రీ రామారావు, అంతకంటె ధన్యులు ఆయన ఆర్గనైజేషన్ సభ్యులు.

"కర్తవ్యం"

ఎంతోకాలంగా బి. ఎ. సుబ్బారావు వద్ద "అసిస్టెంట్"గా పనిచేసిన యువకుడు . ప్రభాకర్. ఇప్పుడు విద్యోదయా వారి సమస్యాత్మక సాంఘిక చిత్రానికి దర్శకత్వం నెరపబోతున్నాడు.

"రా....! గుస గుస లాడుకో!!"

అనే పాటను దాశరథి వ్రాయగా సత్యం సంగీత దర్శకత్వంలో ఎలాతీశ్వరి పాడుతుంటే ఇటీవలే "భరణీ" కోటేశ్వరరావు రికార్డు చేయడం జరిగింది.



'నిండు హృదయాలు' లో
వాణిశ్రీ, రామారావు.

గుమ్మడి, హరనాథ్, రేలంగి రాజబాబు, రాజశ్రీ, రమాప్రభ. బ్రహ్మం. నిర్మలతో పాటు కొత్తవారైన సరలక్ష్మి, వెంకటేశ్వరరావులు నటిస్తూన్న యీ చిత్ర నిర్మాతలు జయమంగళ కృష్ణమూర్తి. సుంకర పోతురాజుగారలు.

జగపతి ఫిల్మ్స్

ప్రొడక్షన్ - 1

"అక్కా - తంగై" అనే పేరుతో తమిళుల కొల్లగొన్న చిత్రం "అక్కా-చెల్లెలు"గా ఆంధ్రులను దోచుకోవాను న్నది

ప్రతి నెలా మొదటి పది రోజులు షూటింగ్ జరుపుకునే యీ చిత్రం జులైలో ప్రారంభించబడినాల్గు షెడ్యూలు పూర్తి అయ్యాయి. ఇప్పటికి ఆరు పాటలు రికార్డు చేయబడి అందులో రెండు నాగేశ్వరరావు, విజయలలితలపై చిత్రీకరించబడ్డయ్.

ఇతర ముఖ్య పాత్రలలో గుమ్మడి, నాగయ్య, పద్మనాభం, కృష్ణ, జానకి, విజయనిర్మల, రమాప్రభ, శాంతకుమారి కన్పిస్తారు.

మ్యూజిక్: కె. వి. మహదేవన్, సంభాషణలు: ఆచార్య ఆత్రేయ, పాటలు: ఆత్రేయ-ఆరుద్రలు, దర్శకత్వం: సంజీవి.

ఎడారిలో చిత్రం

ప్రముఖ హిందీనటుడు సునీల్ దత్ "రేష్మా" అనే ప్రయోగాత్మక చిత్రాన్ని ఎడారిలో చిత్రీకరించబోతున్నారు ఈ చిత్రంలో సునీల్‌దత్, వహీదా రెహమాన్‌లు ప్రధాన భూమికలను పోషిస్తారు. చిత్రం అంతటినీ రెండు నెలల కాలంలో నిర్విరామంగా రాజస్థాన్ లోని ఒక ఎడారి ప్రాంతంలో షూటింగ్ చేస్తారు. అనేక డాక్యుమెంటరీ చిత్రాలు తీసి అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించిన సుఖదేవ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. సునీల్‌దత్ బృందం ఎడారిలో ఒకచోట మకాం వేస్తుంది. ప్రతిరోజూ 10 మైళ్ళ దూరంనుంచి అక్కడకు నీళ్ళను చేరవేయవలసి వుంటుంది. చిత్ర కథను సుఖదేవ్ వ్రాశారు.

"సాజన్"

మనోజ్ కుమార్, ఆశాపరేఖ్, ఓం ప్రకాష్, మదన్ పూరి మొదలగు నటవర్గంతో నిర్మాత దర్శకుడు మోహన్ సెగల్ నిర్మించిన "సాజన్" ఈస్ట్‌మన్ కలర్ చిత్రం వెంకటరమణా పిక్చర్స్ ద్వారా విజయవాడ శేషమహల్‌లో ప్రదర్శింపబడుతోంది.

మ్యూజిక్ : లక్ష్మీకాంత్ ప్యారేలాల్.

JYOTI SEPT '69 REGD No.

